సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 26 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 177

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహళ. తదియ సా.5.55, మూల ఉ.10.49, వర్జ్యం ఉ.9.07 నుంచి 10.43 వరకు తిరిగి రా.8.12 నుంచి 9.47 వరకు రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం సా.4.38 నుంచి 5.30 వరకు

## ప్రశాంతంగా ముగిసిన
# లోక్‌సభ ఎన్నికలు

● ముగిసిన ఆరో విడత లోక్‌సభ ఎన్నికలు ● ప్రశాంతంగా ముగిసినట్టు వెల్లడించిన ఈసీ ● బెంగాల్‌లో అత్యధిక పోలింగ్ - యూపీలో అంతంత మాత్రం ● 57.7% పోలింగ్ నమోదైందని అధికారిక లెక్కలు ● అధికారిక వెబ్‌సైట్‌లో పోలింగ్ శాతం లెక్కల అప్‌లోడ్ ● ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని డేటా విడుదల చేసామన్న ఈసీ



*లోక్‌సభ ఎన్నికల ఆరో విడత పోలింగ్ ముగిసింది. మొత్తం 6 రాష్ట్రాలతో పాటు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకూ ఈసీ (సాయంత్రం 5 గంటల సమయానికి) అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తంగా 57.7% పోలింగ్ నమోదైంది. అత్యధికంగా వెస్ట్ బెంగాల్‌లో 77.99% పోలింగ్ రికార్డ్ అయింది. యూపీలో 52% పోలింగ్ మాత్రమే నమోదవడం చర్చనీయాంశమైంది. ఇక బిహార్‌లో 52.24% పోలింగ్ నమోదైంది. ఉత్కంఠ రేపిన ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల్లో 53.73% ఓటు శాతం నమోదైనట్టు ఈసీ వెల్లడించింది. ఇక హరియాణాలో 55.93%, జమ్ముకశ్మీర్‌లో 51.35%,ఝార్ఖండ్‌లో 61.41%,ఒడిశాలో 59.60% పోలింగ్ రికార్డైంది. వెస్ట్‌బెంగాల్‌లో అత్యధికంగా పోలింగ్ నమోదైనప్పటికీ బీజేపీ ఎంపీ అభ్యర్థిపై రాళ్ల దాడి జరగడం కాస్త అలజడి సృష్టించింది. ఇవాళ్టితో (మే 25) మొత్తం 543 సీట్లున్న లోక్‌సభలో 486 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి.*

## గుజరాత్‌లో భారీ
# అగ్నిప్రమాదం
## 22 మంది మృతి

● ఎగిసిపడుతున్న మంటలు ● రాజ్ కోట్‌లో ఉన్న ఓ గేమింగ్ జోన్‌లో ఘటన ● మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న ఫైర్ సిబ్బంది ● మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అధికారులు

*గుజరాత్ రాష్ట్రంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 22 మంది మృా ఎతిచెందినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. గుజరాత్ లోని రాజ్ కోట్ లో ఉన్న ఓ గేమింగ్ జోన్ లో శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి.*





## ఓటేసిన రాష్ట్రపతి

● జైశంకర్‌ది తొలి ఓటు ● ఆరో విడతలో ప్రముఖుల ఓటింగ్ ● తొలి గంటల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు

వివరాలు-6లో

## ముందు మీ దేశం సంగతి చూస్కోండి

● భారత దేశ సార్వత్రిక ఎన్నికలపై పోస్టు చేసిన పాక్ ఎంపీ ● తనదైన శైలిలో సమాధానం ఇచ్చిన అరవింద్ కేజ్రీవాల్ ● తీవ్ర అనారోగ్యం కారణంగా తన తల్లి పోలింగ్ బూత్‌కు రాలేకపోయిందని వివరణ ● ఓటు వేయాలంటూ ఢిల్లీ వాసులకు పిలుపు



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఎన్డీయేకి లభించే స్థానాల
## సంఖ్య మెరుగవుతోంది



● నేడు దేశంలో ఆరో దశ పోలింగ్ ● ఓటింగ్ ముగిసిన తర్వాత సోషల్ మీడియాలో స్పందించిన ప్రధాని మోడీ ● ఇండియా కూటమికి ఓటు వేస్తే వ్యర్థమని ప్రజలు గ్రహించారంటూ ట్వీట్

### బీసీల మద్దతు తీన్మార్
## మల్లన్నకే



● నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి ఆయనకే ఉంది ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

## తెలంగాణలో డ్రగ్స్
# మాట వినపడొద్దు

● డ్రగ్స్ నిర్మూలించాల్సిన బాధ్యత అధికారులదే ● కమాండ్ కంట్రోల్ తొలి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు-6లో



## అంతా ఇంతే!




గెలిస్తే రాహుల్, ఓడితే ఖర్గే అంటారేమో సార్

## తెలుగు రాష్ట్రాలలో వర్షాలు


● పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ● తుపాన్‌కు రేమాల్‌గా నామకరణం ● ఆదివారం అర్ధరాత్రి సాగర్ ద్వీపం నుంచి ఖేపుపారా వద్ద తీరం దాటే అవకాశం ● ఎండల తీవ్రతతో ఇబ్బంది పడిన ప్రజలకు వర్షాలతో కాస్త ఉపశమనం

*తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు మహారాష్ట్ర సహా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాజస్థాన్ నుంచి విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకు విస్తరించి ఉన్న ఉపరితల ద్రోణి కారణంగా వర్షాలు కురిసాయి. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.*



2లో


### టీడీపీ కార్యకర్తపై దాడిని
## ఖండించిన బాబు



2లో

● కుప్పం నియోజకవర్గంలో 89-పెద్దూరులో ఘటన ● టీడీపీ కార్యకర్త శేషాద్రిపై వైసీపీ శ్రేణుల దాడి ● ఓటమి ఖాయమని తెలియడంతో విచక్షణ కోల్పోతున్నారన్న చంద్రబాబు ● వైసీపీ మూకల ఆటకట్టిస్తామని హెచ్చరిక

### నేడే ఐపీఎల్
## మెగా ఫైనల్



9లో

● ఐపీఎల్ ట్రోఫీతో ఇద్దరు కెప్టెన్ల పోజులు ● మార్చి 22న ప్రారంభమైన ఐపీఎల్ 17వ సీజన్ ● ఫైనల్‌లో తలపడనున్న సన్ రైజర్స్, కోల్‌కతా నైట్ రైడర్స్



# పీతల మూర్తి ఆరోపణలపై స్పందించిన సీఎస్ జవహార్ రెడ్డి

అమరావతి : ఇటీవల ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి విశాఖ ప్రాంతంలో పర్యటించడం తెలిసిందే. అయితే పర్యటన వివాదాస్పదమైంది. సీఎస్ జవహర్ రెడ్డి విశాఖలో భూ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ జనసేన నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. మరి కొన్నిరోజుల్లో సీఎస్ పదవీ విరమణ చేయనున్నారని, ఆయన విశాఖ, విజయనగరం జిల్లాల్లో రూ.2 వేల కోట్ల విలువైన అసైన్డ్ భూములను చేజిక్కించుకున్నారని పీతల మూర్తి పేర్కొన్నారు. సీఎస్‌గా జవహర్ రెడ్డి వచ్చాకే భూముల మార్పిడి జీవో.596 వచ్చిందని, ఆ జీవోతో సీఎస్ తనయుడు విశాఖ ప్రాంతంలో 800 ఎకరాల భూములు కొట్టేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదన్న భయంతోనే సీఎస్ హడావిడిగా రిజిస్ట్రేషన్ల కోసం విశాఖ వచ్చారని పీతల మూర్తి స్పష్టం చేశారు. కానీ భోగాపురం ఎయిర్ పోర్టుపై సమీక్ష అంటూ కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఆరోపణలపై సీఎస్ జవహర్ రెడ్డి స్పందించారు. అసైన్డ్ భూములు కొట్టేసినట్టు వస్తున్న ఆరోపణలను ఖండించారు. విశాఖ పరిసరాల్లో నేను, నా కుటుంబ సభ్యులు ఎలాంటి అసైన్డ్ భూములు కొనుగోలు చేయలేదు. పీతల మూర్తి యాదవ్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు విశాఖ వెళ్లాను. పనిలో పనిగా భోగాపురం ఎయిర్ పోర్టు పనులను కూడా పరిశీలించాను. అసైన్డ్ భూముల కోసమే విశాఖ వచ్చాననడం అర్థరహితం. నా కుమారుడు గత ఐదేళ్లలో విశాఖకు కానీ, ఉత్తరాంధ్రలో మరే జిల్లాకు కానీ వెళ్లలేదు. తప్పుడు ఆరోపణలు చేసినందుకు జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ మీడియా ముందు క్షమాపణ చెప్పాలి. తన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలి.

# ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ ఎన్నికలు

● ముగిసిన ఆరో విడత లోక్‌సభ ఎన్నికలు ● ప్రశాంతంగా ముగిసినట్టు వెల్లడించిన ఈసీ ● బెంగాల్‌లో అత్యధిక పోలింగ్ - యూపీలో అంతంతమాత్రం ● 57.7% పోలింగ్ నమోదైందని అధికారిక లెక్కలు ● అధికారిక వెబ్‌సైట్‌లో పోలింగ్ శాతం లెక్కల అప్‌లోడ్ ● ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని డేటా విడుదల చేసామన్న ఈసీ




న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఆరో విడత పోలింగ్ ముగిసింది. మొత్తం 6 రాష్ట్రాలతో పాటు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఇప్పటి వరకూ ఈసీ (సాయంత్రం 5 గంటల సమయానికి) అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తంగా 57.7% పోలింగ్ నమోదైంది. అత్యధికంగా వెస్ట్ బెంగాల్‌లో 77.99% పోలింగ్ రికార్డ్ అయింది. యూపీలో 52% పోలింగ్ మాత్రమే నమోదవడం చర్చనీయాంశమైంది. ఇక బిహార్‌లో 52.24% పోలింగ్ నమోదైంది. ఉత్కంఠ రేపిన ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల్లో 53.73% ఓటు శాతం నమోదైనట్టు ఈసీ వెల్లడించింది. ఇక హరియాణాలో 55.93%, జమ్ముకశ్మీర్‌లో 51.35%,ఝార్ఖండ్‌లో 61.41%,ఒడిశాలో 59.60% పోలింగ్ రికార్డైంది. వెస్ట్‌బెంగాల్‌లో అత్యధికంగా పోలింగ్ నమోదైనప్పటికీ బీజేపీ ఎంపీ అభ్యర్థిపై రాళ్ల దాడి జరగడం కాస్త అలజడి సృష్టించింది. ఇవాళ్టితో (మే 25) మొత్తం 543 సీట్లున్న లోక్‌సభలో 486 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి. జూన్ 1వ తేదీన ఏడో విడత పోలింగ్ జరగనుంది. అక్కడితో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసిపోతుంది. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు విడుదలవుతాయి.

పోలింగ్ శాతంపై ఈసీ క్లారిటీ..

అయితే...పోలింగ్ శాతాలు విడుదల చేయడంలో ఈసీపై కొన్ని ఆరోపణలు వచ్చాయి. సుప్రీంకోర్టులో ఈసీపై ఓ పిటిషన్ కూడా దాఖలైంది. దీనిపై ఈసీ గట్టిగానే స్పందించారు. మొత్తం ఇప్పటి వరకూ ఐదు విడతల పోలింగ్‌లో నమోదైన ఓటు శాతాలను విడుదల చేసింది. ఈ విషయంలో ఫార్మాట్‌ని మార్చుతున్నట్టు వెల్లడించింది. ఈసీపై ఆరోపణలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ని సుప్రీంకోర్టు కొట్టేసిన వెంటనే ఎన్నికల సంఘం ఈ వివరాలు తెలిపింది. అధికారిక వెబ్‌సైట్‌లో పోలింగ్ శాతానికి సంబంధించిన లెక్కల్ని అప్‌లోడ్ చేసింది. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో ఎంతెంత ఓటింగ్ నమోదైందో చాలా స్పష్టంగా అందులో పబ్లిష్ చేసింది. ఈ లెక్కల్ని మార్చడం అసాధ్యం అని తేల్చి చెప్పింది.ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అన్ని దశలకు సంబంధించిన వివరాలనూ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని ఈసీ స్పష్టం చేసింది. ఓటరు శాతం విడుదల చేయడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలనీ కొట్టిపారేసింది. అందరికీ అన్ని సమయాల్లో ఈ డేటా అందుబాటులో ఉంటుందని తెలిపింది. అటు మహువా మొయిత్రా, పవన్ ఖేరాతో సహా పలువురు ప్రముఖులు ఓటుశాతం వెల్లడించడంలో మోసం జరుగుతోందని ఆరోపించారు. కావాలనే కొన్ని చోట్ల ఎక్కువ చేసి చూపుతున్నారని మండి పడ్డారు. ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని రాష్ట్రాల్లోని ఓటింగ్ శాతాన్ని వీలైనంత వరకూ అందరికీ అందుబాటులో ఉంచేందుకే ప్రయత్నిస్తున్నారు. అన్ని ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని ఈ డేటా విడుదల చేస్తున్నాం. ఇందులో మార్పులు చేర్పులు చేయడం అసాధ్యం అని ఎన్నికల సంఘం ప్రకటించింది.

# టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడిని ఖండించిన చంద్రబాబు



చిత్తూరు : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం 89–పెద్దూరులో టీడీపీ కార్యకర్త శేషాద్రిపై దాడి జరిగింది. ఈ ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. తమ కార్యకర్త శేషాద్రిపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండిస్తున్నట్టు తెలిపారు. ఓటమి ఖాయమని తెలియడంతో విచక్షణ కోల్పోతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. అందుకే టీడీపీ కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు, రౌడీలు దాడులకు పాల్పడుతున్న సంఘటనలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. అల్లర్లు సృష్టించాలని చూస్తున్న వైసీపీ మూకల ఆటకట్టిస్తాం అని హెచ్చరించారు.

# ఎన్డీయేకి లభించే స్థానాల సంఖ్య మెరుగవుతోంది



దేశంలో నేడు ఆరో దశ పోలింగ్ ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నేడు ఆరో దశ పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. పోలింగ్ సాగే కొద్దీ ఎన్డీయేకి లభించే స్థానాల సంఖ్య అంతకంతకు మెరుగవుతోంది. ఇండియా కూటమి అధికారానికి దరిదాపుల్లోకి కూడా రాదన్న విషయం ప్రజలకు అర్థమైంది. ఆ కూటమికి ఓటు వేస్తే వ్యర్థమని గ్రహించారు అంటూ మోదీ ట్వీట్ చేశారు.

# హాట్ డేట్‌గా జూన్ 9



అమరావతి.... ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మే 13న ముగిసిన అనంతరం.. ప్రజానీకం అంతా జూన్ 4న వెలువడబోయే ఫలితాలవైపు చూస్తుంటే... మరికొంతమంది పార్టీ శ్రేణులూ, నాయకులూ మాత్రం జూన్ 9ని లక్ష్యంగా చేసుకుని రకరకాల ప్లాన్స్ చేస్తున్నారని అంటున్నారు. దీంతో ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో జూన్ 4 ఎంత హాట్ తేదీనో.. జూన్ 9 కూడా అంతే హాట్ డేట్ లా మారిందని అంటున్నారు. అవును... ఏపీలో పోలింగ్ ముగిసిన అనంతరం రెండు రకాల విశ్లేషణలు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా... పోలింగ్ అధిక శాతం నమోదైంది కాబట్టి, అదంతా ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని టీడీపీ నేతలు చెబుతున్నారు. మరోపక్క... అత్యధిక పోలింగ్ శాతం నమోదవ్వడానికి కారణం మహిళలు, వృద్ధులూ అని.. వారంతా జగన్ వైపే ఉన్నారని, జూన్ 4న తెలుస్తాదని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ సమయంలో ఈ ఎన్నికల్లో వైసీపీ గెలవడం కన్ఫాం అని.. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా విశాఖ నుంచి ప్రమాణ స్వీకారం చేస్తారని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తూ.. జూన్ 9ని ముహూర్తంగా చెబుతున్నారు. మరోపక్క... అదే రోజు చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రమాణస్వీకారం ఉంటుందని టీడీపీ నేతలు చెబుతున్నప్పటికీ.. ప్లేస్ కన్ఫాం కాకపోవడంతో... ప్రస్తుతానికి విజయవాడకు వచ్చే ఫ్లైట్లూ, ట్రైన్ టిక్కెట్లూ ఫుల్ అయిపోతున్నాయని అంటున్నారు. ఇక విశాఖపట్నం విషయానికొస్తే వ్యవహారం పీక్స్ కి చేరిందని చెబుతున్నారు. దీంతో.. ఈ ధీమాపై నెట్టింట ఆసక్తికరమైన చర్చ తెరపైకి వస్తోంది. ఇందులో భాగంగా జూన్ 9న పక్క రాష్ట్రాల నుంచి, పలు జిల్లల నుంచి విశాఖకు వెళ్లే ఫ్లైట్ టిక్కెట్స్ అన్నీ ఫుల్ అయిపోయాయని అంటున్నారు. ఇదే సమయంలో ట్రైన్, బస్సు టిక్కెట్లూ నిల్ గా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఇక్కడ వైసీపీ అభిమానులూ, నేతలూ మరో అడుగు ముందుకేసి.. విశాఖలో సాధారణ హోటల్ నుంచి ఐదు నక్షత్రాల హోటల్ వరకూ అన్ని రూమ్స్ బుక్ చేసేసుకుంటున్నారని అంటున్నారు. దీంతో... జూన్ 9 అనేది ఏపీ రాజకీయాల్లో అత్యంత హాట్ టాపిక్ గా మారింది. మరి అంతకంటే ముందు జూన్ 4 న వెలువడే ఫలితాల్లో విజయం ఎవరిని వరించబోతోంది.. సీఎంగా ఎవరు ప్రమాణస్వీకారం చేయబోతున్నారనేది వేచి చూడాలి!

# తెలుగు రాష్ట్రాలలో వర్షాలు



● పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ● తుపాన్‌కు రేమాల్‌గా నామకరణం ● ఆదివారం అర్ధరాత్రి సాగర్ ద్వీపం నుంచి ఖేపుపారా వద్ద తీరం దాటే అవకాశం ● ఎండల తీవ్రతతో ఇబ్బంది పడిన ప్రజలకు వర్షాలతో కాస్త ఉపశమనం

అమరావతి : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు మహారాష్ట్ర సహా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాజస్థాన్ నుంచి విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకు విస్తరించి ఉన్న ఉపరితల ద్రోణి కారణంగా వర్షాలు కురిసాయి. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మధ్య బంగాళఖాతంలో తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆకాశం మేఘావృతమైంది. తీరంలో అలలు ఎగసిపడుతున్నాయి. అల్పపీడనం కాస్తా తుపాన్‌గా మారడంతో అక్కడక్కడ చెదురు ముదురుగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రస్తుతం మధ్య బంగాళఖాతంలో ప్రవేశించింది. ఇది తీవ్ర వాయుగుండంగా మారింది. తుపాన్‌కు రేమాల్‌గా నామకరణం చేసారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల వర్షాలు పడే అవకాశం ఉంది. చెదురు ముదురు వర్షాలే పడతాయని భారీ వర్షాలకు ఆస్కారం లేదని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని చోట్ల 4, నుంచి 5 సెంటీమీటర్ల వర్షం పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆకాశం మేఘావృతమే ఉంది. గత కొన్నిరోజుల నుంచి ఎండల తీవ్రతతో ఇబ్బంది పడిన ప్రజలకు వర్షాలతో కాస్త ఉపశమనం కలుగనుంది. అదేవిధంగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం గంటకు 17 కిలో మీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతున్నదని అమరావతిలో ఉన్న వాతావరణ విభాగం పేర్కొన్నది. ప్రస్తుతం వాయుగుండం పశ్చిమ బెంగాల్ కు ఆగ్నేయ దిశగా 480 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. అయితే, శనివారం రాత్రి అది తుఫానుగా మారి ఆదివారం రోజు అర్ధరాత్రి సమయంలో సాగర్ ద్వీపం నుంచి ఖేపుపారా వద్ద తీరం దాటే అవకాశముందని తెలిపింది.

ఇక కాకినాడ సమీపంలోని ఉప్పాడలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. శనివారం ఉదయం సుబ్బంపేట నుంచి ఎస్పీజీఎల్ వరకు సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. ఈ అలల ఉధృతికి బీచ్ రహదారిపై వెళ్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రహదారిపై వాహనదారులను సైతం ఈ అలలు ముంచెత్తున్నాయి. ఇక సముద్రంలో ఒక్కసారిగా నీటి మట్టం పెరగడం, అలాగే సముద్రం ముందుకు రావడంతో మత్స్యకారులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

అయితే, ప్రస్తుతం తుఫాను ప్రభావం కోస్తాంధ్ర తీరంపై లేదని, అయినా కూడా ఉపరితల ద్రోణి కారణంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయని తెలిపింది. వచ్చే రెండు రోజులపాటు ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తరువాత వాతావరణం పొడిగా మారుతుందని పేర్కొన్నది.

# మందుబాబులకు మళ్లీ బ్యాడ్ న్యూస్



హైదరాబాద్ : అసలే వీకెండ్. పైన సూరీడు సుర్రుమనిపిస్తున్నాడు. ఆదివారం అలా ఇంట్లో కూర్చుని.. చల్లగా చిల్డ్ బీరో, మందో, ఇతర ఆల్కహాల్ నో వేసి.. ప్రశాంతంగా నిద్రపోదామనుకునే మందుబాబులకు మరోసారి రాష్ట్ర ప్రభుత్వం చేదు వార్త చెప్పింది. రాష్ట్రంలో రెండజుల పాటు మద్యం దుకాణాలు, బార్లు అన్నీ బంద్ అవ్వనున్నాయి. అయితే.. కొన్ని జిల్లాల్లో మాత్రం మద్యం దుకాణాలను మూసివేస్తున్నారు. కారణం ఏంటంటే.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక. రాష్ట్రంలోని వరంగల్–నల్గొండ–ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక మే 27వ తేదీన జరగనుంది. ఈ మేరకు ఇప్పటికే సర్వం సిద్ధం చేసింది ఈసీ. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రచారానికి తెర పడనుంది. సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకూ మద్యం దుకాణాలు, బార్లు బంద్ అవుతాయని పేర్కొందని సర్కార్. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో మద్యం షాపులు, బార్లు, వైన్ షాప్స్ బందవుతాయని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలై.. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

# సిక్కోలు దాసన్న సంగతేంటో?

శ్రీకాకుళం... జగన్ కి అత్యంత ఇష్టుడు అయిన సిక్కోలు వైసీపీ జిల్లా ప్రెసిడెంట్ మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ కి ఈసారి రాజకీయ జాతకం కలసి వచ్చిందా లేదా అన్నది అనుచరులను టెన్షన్ పెడుతోంది. నరసన్న పేటలో 2004 నుంచి రాజకీయ ప్రస్థానం మొదలెట్టి ఇప్పటికి నాలుగు సార్లు గెలిచి ఒకసారి ఓడిన ధర్మనా క్రిష్ణ దాస్ అలియాస్ దాసన్నకు ఈ ఎన్నికలు ముచ్చెమటలు పోయించాయని అంటున్నారు. పోలింగ్ అనంతర సరళి చూస్తే ఆయన ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి భగ్గు రమణమూర్తి గట్టి పోటీ ఇచ్చారు అని అర్థం అవుతోందిట. ఆయన 2014లో ఒకసారి క్రిష్ణ దాస్ మీద గెలిచారు. తిరిగి 2019లో ఓటమి పాలు అయ్యారు. ఈసారి గెలిచి తీరాలని పట్టుదల మీద ఉన్నారు. ఆయనకు కింజరాపు కుటుంబం నుంచి పూర్తి మద్దతు దక్కించింది. ఈసారి లోపాయికారీ వ్యవహారాలు ఏమీ లేకుడా సైకిల్ ని గెలిపించుకోవాలని గట్టిగానే కింజరాపు కుటుంబం బిగించింది అని అంటున్నారు. దాంతో పాటు వైసీపీలో వర్గ పోరు కూడా తోడు అయి దాసన్న ఇబ్బందిలో పడ్డారు అని అంటున్నారు. ఆయన వ్యతిరేక వర్గం టీడీపీలో చేరడంతో బలం అక్కడ పెరిగింది. ఇక ధర్మాన కుటుంబానికే ఎవుడూ టికెట్ ఇవ్వడం పట్ల వైసీపీలో ఉన్న వ్యతిరేకతను కూడా టీడీపీ సొమ్ము చేసుకుందని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారీ పోలింగ్ అయితే సాగింది. ఈ పోలింగ్ అంతా తమకు అనుకూలం అని రెండు పార్టీలు చెబుతున్నా వైసీపీలో అయితే కొంత చర్చ సాగుతోంది.

# గుజరాత్‌లో భారీ అగ్నిప్రమాదం

● ఎగిసిపడుతున్న మంటలు ● రాజ్ కోట్‌లో ఉన్న ఓ గేమింగ్ జోన్‌లో ఘటన ● మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న ఫైర్ సిబ్బంది ● మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అధికారులు



లక్నో: గుజరాత్ రాష్ట్రంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 22 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. గుజరాత్ లోని రాజ్ కోట్ లో ఉన్న ఓ గేమింగ్ జోన్ లో శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. టీఆర్పీ గేమింగ్ జోన్ లో ఈ మంటలు చెలరేగగా.. మంటల్లో చిక్కుకుని ఇద్దరు చిన్నారులు, ఒక మహిళ సహా మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తుంది. అలాగే గేమింగ్ జోన్ లో మరికొంత మంది ప్రజలు చిక్కుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా చెలరేగిన మంటల వల్ల అక్కడి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రతీ కార్యకర్తా...నా కుటుంబమే



● కార్యకర్తల కోసం రూ.10 కోట్లు ● కార్యకర్తల సంక్షేమం.. నారాయణ లక్ష్యం ● కార్యకర్తల కష్టం...త్యాగం వెలకట్టలేనిది ● టీడీపీ బలం కార్యకర్తలే...ప్రతీ కార్యకర్త...వారి కుటుంబం బాగుండాలి ● ఏటా తన కుటుంబ సంపాదనలో కార్యకర్తల సంక్షేమానికి రూ. 10 కోట్లు డిపాజిట్ ● తొలి సారిగా నెల్లూరు జిల్లాలో శ్రీకారం చుట్టనున్న డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అన్న సిద్ధాంతంతో తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం..బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్నీ వేళలా అండగా నిలుస్తోంది కార్యకర్తలే. దేశ రాజకీయ చరిత్రలో అనేక ప్రాంతాయ పార్టీలు ఏర్పడినా అతి తక్కువ సమయంలోనే కాలగర్భంలో కలిసిపోయాయి. కానీ తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 వసంతాలు దాటినా ఇప్పటికీ చెక్కు చెదరకుండా అధికారం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అనుక్షణం తెలుగు ప్రజలకు సేవలందించగలుగుతుందంటే దానికి కారణం కార్యకర్తలే. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకొని...ఆస్తుల్ని, అప్పుల్ని సైతం పోగొట్టుకొని పార్టీ కోసం కార్యకర్తలు పడుతున్న కష్టం, చేస్తోన్న త్యాగం వెలకట్టలేనిది. కార్యకర్తల కష్టం, శ్రమతోనే నేటికీ పసువు జెండా రెపరెపలాడుతోంది. పార్టీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలు టీడీపీ సొంతం. అలాంటి కార్యకర్తల క్షేమం, సంక్షేమం తెలుగుదేశం పార్టీ బాధ్యత. కన్నతల్లి తన బిడ్డల్ని ఏ విధంగా ఆదరిస్తుందో..తెలుగుదేశం పార్టీ కూడా కార్యకర్తలపై అదే ప్రేమను చూపిస్తోంది.

**టీడీపీకి కార్యకర్తలే వునాధులు**

పార్టీకి కార్యకర్తలు వునాధులు వంటి వారు..ఏ స్వార్థం లేకుండా పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసే త్యాగ ధనులు కార్యకర్తలు. నిజమే పార్టీ జెండాను మోస్తూ..పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకుపోయేది కూడా కార్యకర్తలే. టీడీపీ మొదటి నుంచి పటిష్టమైన కేడర్ ఉంది. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచనలతో కార్యకర్తలకు భీమా పథకాన్ని తీసుకు వచ్చారు. భీమాలో చేరిన ప్రతీ క్రియాశీలక సభ్యు డు మృతి చెందితే... 2 లక్షలు రూపాయలు, శాశ్వత వైకల్యానికి రూ. 2 లక్షలు, పాక్షికంగా వికలాంగులకు 1 లక్ష, ప్రమాదవశాత్తు గాయాలు ఏర్పడితే రూ. 50వేలు వంతున వ్యక్తిగత భీమారక్షణ కార్యకర్తకు లభిస్తుంది. ఇదే కాకుండా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉంటే వారికి ఆర్థిక సాయం చేయడం, వారి పిల్లల చదువులకు దోహద పడడం, ఆడ బిడ్డల వివాహాలే కాకుండా వారి జీవనోపాధికి తోడుగా సహజ మరణాల సందర్భంలో టీడీపీ అండగా నిలుస్తోంది. ఇలా కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో సుమారు 5 లక్షల మందికి పైగానే కార్యకర్తలు భీమా అందిస్తున్నారు.

**కార్యకర్తలకు అండగా నారాయణ కుటుంబం**

నెల్లూరు సిటీ నుంచి టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పోటీ చేశారు. ఈనెల 13వతేదీన పోలింగ్ ముగియడంతో పార్టీ నేతలు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై చర్చించారు. తనతోపాటు రాత్రంబవళ్లు శ్రమించి పార్టీ కేడర్ను ఆదుకోవాలి నిజమే ఎలా... ఆలోచన నుంచి వుట్టిందే టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, షరణీలతో ఆయన మాట్లాడారు. ఏటా తన కుటుంబ సంపాదనలో పది కోట్ల రూపాయలను కార్యకర్తల సంక్షేమనిధికి డిపాజిట్ చేయాలని నిర్ణయం తీసుకు ఉన్నారు. ఈ పది కోట్ల రూపాయలు పూర్తిగా కార్యకర్తల సంక్షేమానికే ఖర్చు చేస్తారు. ముందుగా కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందిస్తారు. కార్యకర్తల కుటుంబాల్లో ఏదైన ఆర్థిక ఇబ్బంది ఏర్పడితే... ఆ మేరకు సంక్షేమ నిధి నుంచి వారికి సాయం చేస్తారు. ఇదే కాకుండా కార్యకర్తల పిల్లల చదు వులు, పెళ్లిలకు ఆర్థిక సాయం అందించాలని ఆలోచన చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంట నడిచిన వారు, ఈ ఎన్నికల్లో శ్రమించిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఇలా ప్రతీ ఏటా కార్యకర్తల సంక్షేమానికి రూ. 10 కోట్లను డాక్టర్ పొంగూరు నారాయణ ఖర్చు పెట్టనున్నారు.

**నారాయణ నిర్ణయం...పార్టీ కేడర్లో సంబరం**

ఒక ఆలోచన ఎందరో కార్యకర్తలకు భరోసాను ఇస్తోంది. గతంలో జరిగిన పార్టీ సమావే శాల్లో... కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదన్న మాటలు వినిపించేవి. తమను ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆవేదన కార్యకర్తల నుంచి వ్యక్తమయ్యేది. జిల్లాలో తొలి సారిగా డాక్టర్ పొంగూరు నారాయణ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధిని తీసుకువస్తున్నారు. దీనిని పటిష్టంగా అమలు చేసి మంచి ఫలితాలు వస్తే పార్టీ పరంగా మరి కొన్ని నియోజకవర్గాల్లో కూడా ఇదే విధానాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఎన్నాళ్లకు ఎన్నాళ్లు పార్టీ కార్యకర్తలకు ఒక భరోసా దొరుకుతుందన్న సంబరం పార్టీ కేడర్లో కనిపిస్తోంది. వునాధులు వంటి కార్యకర్తలను ఆదుకునేందుకు మరి కొంత మంది నేతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# సరైన అవగాహన, సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు




విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికారులు, సిబ్బంది సరైన అవగాహన, సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని.. కౌంటింగ్ ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్వో పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్వో స్వప్నిల్ దినకర్ వుండ్కర్ తదితరులతో కలిసి కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, రో ఇన్చార్జు, సీలింగ్ ఇన్చార్జు, ఫారం–20 ఇన్చార్జు తదితరులు హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలో నమోదైన ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రతి దశనూ క్షుణ్ణంగా వివరించారు. ప్రాక్టికల్ విధానంలో ప్రతి అంశాన్నీ తెలియజెప్పారు. వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నోవా, నిమ్రా కళాశాలల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. అధికారులు, సిబ్బంది ఉదయం 6 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని సూచించారు. సరైన ప్రణాళికతో సన్నద్ధత, సమన్వయంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రో ఇన్చార్జ పాత్ర కీలకమన్నారు. డేటాను సరైన విధంగా పట్టిక రూపంలో పొందుపరచడంలోనూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడికి ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్వో కె.మాధవి, నందిగామ ఆర్వో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, ఎన్నికల సిబ్బంది నోడల్ అధికారి ఎం.రజనీ కుమారి, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ఎన్వీ శివప్రసాద్యాదవ్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీపై ఆసక్తికర ప్రకాష్ రాజ్ ట్వీట్..




న్యూఢిల్లీ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తరచూ విమర్శలు గుప్పించే విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్.. మరోసారి ట్విటర్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. తాజాగా ప్రధాని మోదీకి సంబంధించిన ఓ హోటల్ బిల్లు ఏకంగా రూ.80 లక్షలకు పైగా ఉన్నా.. దాన్ని చెల్లించకపోవడంతో ప్రకాష్ రాజ్ ట్వీట్ చేశారు. సదరు హోటల్ కోర్టుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తోందని వచ్చిన ఓ న్యూస్ పేపర్ వార్తను పోస్ట్ చేసిన ప్రకాష్ రాజ్.. దీనిపై ప్రధాని మోదీకి ప్రశ్నల వర్షం కురిపించారు.
గతేడాది ఓ కార్యక్రమం సందర్భంగా కర్ణాటకలోని మైసూర్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు.
2023 ఏప్రిల్ 9 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు జరిగిన నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ నిర్వహించిన 50 ఏళ్ల ప్రాజెక్ట్ టైగర్ ఈవెంట్ను ప్రారంభించేందుకు మోదీ వెళ్లారు. ఈ క్రమంలోనే స్థానికంగా ఉన్న రాడిసన్ బ్లూ ప్లాజా ఫైవ్ స్టార్ హోటల్లో బస చేశారు. ఆ హోటల్ బిల్లు ఏకంగా రూ.80.6 లక్షలు అయింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ హోటల్ బిల్లు.. అధికారులు చెల్లించలేదు. ఈ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కేంద్రం పేర్కొంది. ఈ ఈవెంట్ కోసం ముందుగా అనుకున్న ఖర్చు రూ.3 కోట్లు కాగా.. పూర్తయ్యే సరికి అది రెట్టింపు అయింది.
ఆ ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. అయితే కేవలం రూ.3 కోట్లు మాత్రమే నిధులు విడుదల కాగా.. మరో రూ.3.3 కోట్ల నిధులు పెండింగ్లో ఉన్నాయి.
దీంతో హోటల్ బిల్లు కూడా చెల్లించలేదు.
ఈ నేపథ్యంలోనే డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బసవరాజుకు.. రాడిసన్ బ్లూ హోటల్ యాజమాన్యం ఎన్నిసార్లు లేఖలు రాసినా.. ఫలితం మాత్రం కనిపించలేదు. ఇక ఇది జరిగి ఏడాది దాటిపోగా.. సదరు హోటల్ యాజమాన్యం చర్యలకు ఉపక్రమించింది.

# బొబ్బిలి యుద్ధం తప్పదా?

- హిస్టరీ రిపీట్స్? ● బొబ్బిలి ఎన్నికల్లో గెలిచేది ఎవరు? ● 2019 నాటి ఫలితం కోసం వైసిపీ ఆరాటం
- రాజులకే జనం అవకాశం ఇస్తారంటున్న దేశం ● ఈ సీటుపై ఇరుపార్టీల నేతలూ ఆశలు పెట్టుకున్న తీరు
- తెలుగుదేశం పార్టీకే కాస్త ఎడ్జ్ ఉందనేది రాజకీయ నిపుణుల అంచనా





బొబ్బిలి ... బొబ్బిలి నియోజకవర్గం.. రాష్ట్రంలో ప్రాముఖ్యత కలిగిన నియోజకవర్గాల్లో ఇది కూడా ఒకటి. బొబ్బిలి రాజులు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండడం ప్రాధాన్యత సంతరించుకోడానికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. ఉమ్మడి విజయనగరంజిల్లాలో విజయనగరం నియోజకవర్గంపై ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. అక్కడ ఎవరు గెలుస్తారనే పొలిటికల్ అటెన్షన్ సహజం. పార్టీలు ఏవైనా.. రాజవంశీయుల విజయంపైనా అందరి దృష్టి ఉంటుందంటే అతిశయోక్తి కాదు. వారి విజయావకాశాలపై ఎప్పుడూ చర్చ సాగుతూనే ఉంటుంది. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా శంబంగి చినఅప్పలనాయుడు, టీడీపీ నుంచి బొబ్బిలి యువరాజు బేబీనాయన పోటీ చేశారు. ఉమ్మడి జిల్లాలో మొదటి గ్యారంటీ సీటు ఇదే అన్నది టీడీపీ లెక్క. ఇవుడే కాదు 2019 లోనూ ఈ సీటు తమదే అని భావించిన చంద్రబాబు లెక్క తప్పింది. మొదటిసారిగా రాజవంశీయులు పరాజయాన్ని చవిచూశారు. ఈసారి మాత్రం.. ఆ సీన్ రిపీట్ కాదనేది తెలుగుతమ్ముళ్ల వాదన. దానికి కారణం లేకపోలేదు. ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు కారణమైతే.. వ్యక్తిగతంగా బేబీనాయన కొన్నేళ్లుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు. దీంతో ఈ సీట్ గ్యారంటీ అనే ధీమాలో టీడీపీ అధిష్టానం ఉంది. మరోవైపువైసీపీ కూడా గెలువుపై ఫుల్ కాన్ఫిడెన్స్తో ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే శంబంగికి.. సొంత సామాజికవర్గమే ప్రధాన బలం. బొబ్బిలి నియోజకవర్గం అనగానే తొలుత వెలమ సామాజిక వర్గమే గుర్తుకొస్తుంది శంబంగి కూడా అదే సామాజిక వర్గానికి చెందడం, సీనియర్ పొలిటీషియన్ కావడం, సౌమ్యుడు, అవినీతిమరక లేనివాడనే పేరుంది.
ఆయనకు వ్యక్తిగత ఇమేజ్ ఉండటం సహా వైసీపీ హయాంలో సంక్షేమ పథకాలే విజయానికి దోహదపడతాయనే ఆశలో ఫ్యాన్ పార్టీ ఉంది. వైసీపీ అధినేత జగన్ కూడా బొబ్బిలిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో విజయనగరం తరువాత బొబ్బిలిలోనే సిద్ధం సభ నిర్వహించారు. అంతేకాదు.. సీఎం జగన్ కూడా ఇక్కడ కుల ప్రస్తావన తీసుకొచ్చారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శంబంగిని.. మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు ఇంటికి రావాలన్నా.. వాలంటీర్లు ఇంటికే పింఛన్లు తెచ్చి ఇవ్వాలన్నా.. శంబంగికే ఓటేయాలని ప్రజలను కోరారు. దీంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం మరింత ఊరకలేసిందనే చెప్పొచ్చు.
ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. టీడీపీకి కాస్త ఎడ్జ్ ఉండవచ్చునేది రాజకీయవర్గాల అంచనా. పార్టీలకు అతీతంగా ఉండే న్యూట్రల్ ఓటర్లు ఎక్కువగా బేబీనాయనను కోరుకుంటున్నట్లు పొలిటికల్ సర్కిల్స్లో టాక్. నిత్యం ప్రజల్లో ఉండడం, సేవాకార్యక్రమాలు చేయటం సహా ఫ్యామిలీ బ్యాక్గ్రౌప్ కూడా ఆయనకు కలసి వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. కూటమిలోని ఇతర పార్టీల ఓట్లు కూడా ఆయనకు కలిసి వస్తాయనే అంచనా కూడా ఉంది. దీంతో వైసీపీ ఓటమిని ముందే అంగీకరించిందని టాక్ నడుస్తోంది. దీనికి మరొక కారణం కూడా ఉంది.పోలింగ్ రోజున టీడీపీ కార్యకర్తను వైసీపీ నాయకులు కొట్టడం.. అదీ శంబంగి సొంత గ్రామంలో జరగటం.. వైసీపీకి నష్టం చేకూర్చిందనే వాదనలు ఉన్నాయి. మరో వైపు..రిగ్గింగ్ చేసేందుకు ప్రయత్నించిన వైసీపీ నాయకులను అడ్డుకున్న టీడీపీ ఏజెంట్ పైనా దాడులు జరిగాయి. ఇందులో స్వయంగా శంబంగి కుటుంబీకులే దగ్గరుండి చేయించారన్న ఆరోపణ ఉంది. ఓటమిని తట్టుకోలేకే ఇలాంటి గొడవలకు దిగారంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారట. వార్ వన్సైడ్ అని ఇరు పార్టీల నేతలూ చెబుతున్నా ఫలితం వచ్చే వరకూ ఎవర్నీ తక్కువ అంచనా వేయకూడదనేది రాజకీయ నిపుణుల మాట. జనం ఎవరికి పట్టం కట్టారో చూడాలంటే జూన్ 4 వరకూ ఆగాల్సిందే.

# ఏపీలో హింసాత్మక ఘటనల నేపథ్యంలో...

- ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారుల నియామకం
- ఏపీలో పోలింగ్ రోజున, ఆ తర్వాత అల్లర్లు
- పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో ఘటనలు జూన్ 4న ఓట్ల లెక్కింపు ● అదనపు ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను నియమిస్తూ డీజీపీ ఉత్తర్వులు



అమరావతి.... ఏపీలో పోలింగ్ రోజున, ఆ తర్వాత పలు హింసాత్మక ఘటనలు జరిగిన సంగతి తెలిసిందే. తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాలు అల్లర్లతో అట్టుడికాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారులను నియమించింది. అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను నియమిస్తూ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 56 మందిని ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇవాళ సాయంత్రం లోగా ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాలని వారిని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించాలని డీజీపీ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, సమస్యాత్మక ప్రాంతాల్లో ఒకటిగా ఉన్న పల్నాడు జిల్లాకు 8 మంది పోలీసు అధికారులను కేటాయించారు. వారిలో ఆరుగురు అదనపు ఎస్పీలు, ఇద్దరు డీఎస్పీలు ఉన్నారు.

# శ్రీమతి నాని గారు నన్ను నానా మాటలు అన్నారు...

- నేను ఏం చేయాలి? ● ఇటీవల తిరుపతిలో పులివర్తి నానిపై దాడి ● చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- తనపై అనవసరంగా నిందలు వేస్తున్నారన్న చెవిరెడ్డి ● వాడు, వీడు, రాస్కెల్, వెధవ అని నాని భార్య తిడుతోందని ఆవేదన



తిరునతి... ఇటీవల తిరుపతిలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇవాళ మీడియాతో మాట్లాడారు. పులివర్తి నాని తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే తప్ప, ఆయన తనకు శత్రువు కాదని స్పష్టం చేశారు. తనపై అనవసరంగా నిందలు వేస్తున్నారని చెవిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో తాను ఒకరిపై చేయిచేసుకున్నట్టు కానీ, కనీసం చిన్న మాట తిట్టినట్టు కానీ చూపించగలరా అని వ్యాఖ్యానించారు. ఇంతకంటే హుందాగా ఎలా ఉండాలో చెప్పండి అంటూ ఆక్రోశించారు. నేనేమైనా అమెరికా నుంచి రాత్రికి రాత్రి దిగినవాడ్నా... నాకు ఉద్యమాలు తెలియవనుకుంటున్నారా? నేను కింది స్థాయి నుంచి వచ్చినవాడ్ని... నాపై 88 కేసులు పెట్టారు. నేను అక్రమ దందాలు చేశానని అనేక ఆరోపణలు చేశారు. ఇప్పుడు నేను అడుగుతున్నా... చంద్రబాబు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేశారు... నేను అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటే ఆయన చూస్తూ ఊరుకునేవారా?
మా పార్టీ కోసం, ప్రజల కోసం పోరాటాలు చేశానే తప్ప, టీడీపీ వాళ్లపైనా, వాళ్ల కుటుంబ సభ్యులపైనా ఏనాడూ దాడులు చేయలేదు. మావాళ్లకు న్యాయం జరగాలని పోరాడి అనేకసార్లు జైలుకు వెళ్లానే తప్ప, అక్రమ చర్యలు చేసుంటే చంద్రబాబు నన్ను వదిలిపెట్టేవారా? నన్ను బతకనిచ్చేవారా? నేను ఎలాంటి వాడ్నో భగవంతుడికి తెలుసు. ప్రతి రోజూ వాళ్లు (పులివర్తి నాని) ప్రెస్ మీట్లు పెట్టి నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎవరో ఒకరు తిడితే ఫర్వాలేదు... ఒకరోజు భార్య తిడితే, మరొకరోజు భర్త తిడతాడు, ఇంకొక రోజు కొడుకు తిడతాడు. చేయగలిగినంత మంచి చేయాలనుకుంటానే తప్ప, ఎవరినీ కించపరచాలనుకోవడం నా నైజం కాదు. నాని భార్య నన్ను వాడు, రాస్కెల్, వెధవ, బుద్ధుందా అని మాట్లాడుతుంటే నేను ఏమనాలి? నేను ఎందుకు భరించాలి? ఎప్పుడైనా నేను మిమ్మల్ని ఒక్క మాట అన్నానా? మీ జోలికి వచ్చామా, మీపై కేసులు పెట్టామా? నాని గారు దుర్మార్గంగా తిడతారు... శ్రీమతి నాని గారు కూడా అంతే. నా జీవితంలో ఎప్పుడూ ఆడమనిషిపై వ్యాఖ్యలు చేయలేదు. చదువుకునే రోజుల్లో కూడా మహిళలపై అనుచితంగా మాట్లాడలేదు... కానీ నన్ను ఇవాళ వీళ్లు దారుణంగా మాట్లాడుతున్నారు... నేను ఏం చేయాలి? అంటూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు.

## పిన్నెల్లికి సలాం కొట్టిన పోలీసులే..

# బాదటానికి రెడీ..

- పోలింగ్ సరళి చూశాక ఓడిపోతున్నట్లు వైకాపా నేతలకు అర్థమైంది ● తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



అమరావతి: పోలింగ్ సరళి చూశాక ఓడిపోతున్నట్లు వైకాపా నేతలకు అర్థమైపోయిందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. అందుకే వెబ్కాస్టింగ్ బటన్ చంద్రబాబు చేతిలో ఉందని సాక్షిలో తప్పుడు ప్రచారం మొదలుపెట్టారని విమర్శించారు. ఇప్పటికే వైకాపా నేతలు చాలా మంది అజ్ఞాతంలోకి వెళ్లారని ఆరోపించారు. పోలింగ్ బూత్లో పిన్నెల్లి చేసిన విధ్వంసం గురించి ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిందన్నారు. తెదేపాకు మెజారిటీ వస్తోందని గ్రహించే ఏజెంట్లపై దాడి చేశారని విమర్శించారు. ఆ సమయంలో పట్టుకోవాల్సిన పోలీసులు.. దగ్గరుండి ఎమ్మెల్యేను కారెక్కించి పంపించారని తెలిపారు.
సజ్జలకు ఈ విషయంపై మాట్లాడే ధైర్యం లేకపోయినా.. ఇంకా 144 స్థానాల్లో గెలుస్తామని ఎలా అంటున్నారని ప్రశ్నించారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లుగా కూర్చుకునేందుకు కూడా వైకాపా నేతలు సిద్ధంగా లేరని చెప్పారు. ఏ పోలీసులైతే మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సలాం కొట్టారో ఆ పోలీసులే పిన్నెల్లిని బాదటానికి సిద్ధంగా ఉన్నారు. అన్నదమ్ములిద్దరూ పరార్ కాగానే మాచర్ల ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. బొత్స ఏం చెబుతాడో ప్రజలకు అర్థం కాదు.. ఓడి పోతామన్న వాస్తవం ఆయన గ్రహించడం లేదు అని వర్ల పేర్కొన్నారు.

# ఏపీలో డ్వాక్రా మహిళలకు బంపరాఫర్

- 2024-25లో భారీగా రుణాల పంపిణీ ● కొత్తగా చేరినవారికి కూడా రుణాలు
- గత ఆర్థిక సంవత్సరానికి మించి ఈసారి రుణాలు ● వైఎస్సార్ ఆసరా కింద ఇటీవలే అకౌంట్లలో జమ



అమరావతి.. ఆంధ్రప్రదేశ్లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5.27 లక్షల పొదుపు సంఘాలకు రూ.32,190 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అంతేకాదు ఇటీవల కాలంలో కొత్తగా పొదుపు సంఘాల (డ్వాక్రా గ్రూపుల్లో)లో చేరిన లక్ష మంది మహిళలకు కూడా రుణాలు ఇవ్వనున్నారు. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరం విషయానికి వస్తే.. మొత్తం 5.39 లక్షల సంఘాలకు రూ.20,437 కోట్ల రుణాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా.. రూ.42,533 కోట్ల రుణాలు అందించారు. అంతేకాదు ప్రభుత్వం డ్వాక్రా మహిళల కోసం సున్నా వడ్డీకి రుణాలను కూడా అందజేస్తున్న సంగతి తెలిసిందే.
మరోవైపు ఏపీ ప్రభుత్వం ఇటీవల వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా మహిళలకు రూ.1843 కోట్లు జమ చేసిన సంగతి తెలిసిందే. వైఎస్సార్ ఆసరా పథకం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతి కోసం ఉపయోగపడుతోంది. వాణిజ్య, సహకార బ్యాంకులలో రుణం తీసుకుని 2019 ఏప్రిల్ 11 నాటికి అప్పు నిల్వ ఉన్న మహిళాస్వయం సహాయక సంఘాలు ఈ పథకానికి అర్హులు. రుణాల అప్పు మొత్తాన్ని నాలుగు విడతలుగా నేరుగా స్వయం సహాయక సంఘాలు పొదుపు ఖాతాలకు జమ చేస్తోంది ప్రభుత్వం.
ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా కింద 2020 సెప్టెంబర్ 11న మొదటి విడతలో రూ.6,318.76 కోట్లను 77,87,295మంది లబ్ధిదారులకు అందజేసింది. అలాగే 2021 అక్టోబర్ 7న రెండో విడతలో 78,75,539 లబ్ధిదారులకు రూ.6,439.52 కోట్లు అందించారు. 2023 మార్చి 25న మూడో విడత కింద.. 78,94,169 మందికి రూ.6,417.69 కోట్లు అందజేశారు. నాలుగో విడతలో 78,94,169మందికి రూ.6,394.83 కోట్లు అందజేశారు. వైఎస్సార్ ఆసరా ద్వారా మొత్తం నాలుగు విడతల్లో ఈ నిధుల్ని లబ్ధిదారులకు అందజేసినట్లు ప్రభుత్వం తెలిపింది.
డ్వాక్రా మహిళలకు జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం ప్రముఖ అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలతో ఒప్పందాలు చేసుకుంది. అమూల్తో పాటుగా ఐటీసీ, ప్రొక్టర్ అండ్ గ్యాంబల్, అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, హిందూస్తాన్ లివర్ వంటి సంస్థలతో పాటుగా పాటు బ్యాంకులతో ఒప్పందాలు చేసుకున్నారు. అంతేకాదు పలువురు డ్వాక్రా మహిళలు కిరాణా షాపులు ఏర్పాటు చేసుకున్నారు.. మరికొందరు ఆవులు, గేదెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం వంటి వ్యాపారాలు కూడా చేస్తున్నారు. అమూల్తో ఒప్పందం చేసుకుని పాల ద్వారా కూడా ఆదాయాన్ని పొందుతున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో పట్టణాలతో పాటుగా గ్రామాల్లో కూడా వ్యాపారులు చేస్తున్నారు.. డ్వాక్రా మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడుతున్నారు.. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.

## ఏపీలో మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం



కొత్తగూడెం : పోలీసు బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు ఏజెన్సీ ప్రాంతంలో దాచిన భారీ డంపును సరిహద్దు ఆంధ్రప్రదేశ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం విలేకరులకు వెల్లడించారు. ఏపీ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలో పోలీస్ బలగాలు మావోయిస్టుల కోసం కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో జీకే వీధి మండలం సీలేరు పోలీస్స్టేషన్ పరిధిలో గల పనసాలబండ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టుల డంపును పోలీసులు గుర్తించారు.
కూంబింగ్ నిర్వహించే పోలీస్ బలగాలను టార్గెట్ చేస్తూ మావోయిస్టులు మందుపాతర పాతిపెట్టేందుకు వ్యూహం రచించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఆ ప్రాంతం నుంచి 6 స్టీల్ క్యారేజ్ ల్యాండ్ మైన్స్, రెండు డైరెక్షనల్ మైన్స్, పేలుడు పదార్థం(కేఈఎల్ కంపెనీ), 150 మీటర్ల విద్యుత్ వైరు, 5 కేజీల మేకులు, ఇనుప నట్లు, మావోయిస్టు పార్టీకి చెందిన సాహితీ రచన పుస్తకాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఉరికించిన టీడీపీ యువత



- వైసీపీ చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి ● మాచర్ల, తిరుపతి, తాడిపత్రి ఘటనలకు తోడుగా గన్నవరం ● కేసరపల్లి గ్రామంలో దేశం సీనియర్ నేత పొట్లూరి బసవరావు ఇంటిపై వంశీ దాడి ● స్థానిక యువత, గ్రామస్థులు వంశీని పరిగెత్తించిన వీడియోలు వైరల్

గన్నవరం : ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల రోజు, ఆ మరుసటి రోజు వైసీపీ చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే మాచర్ల, తిరుపతి, తాడిపత్రి ఘటనలు వీడియోలతో సహ బయటకు రాగా తాజాగా గన్నవరం వైసీపీ అభ్యర్థి వంశీ దాడులకు సంబంధించిన ఘటన ఆలస్యంగా బయటపడింది. కేసరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్లూరి బసవరావు ఇంటిపై వంశీ దాడి చేయగా.. స్థానిక యువత, గ్రామస్థులు ఆయన్ను పరిగెత్తించిన విషయం వైరల్గా మారింది.
గన్నవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ అరాచకాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఎన్నికల సమయంలో తమకు వ్యతిరేకంగా పని చేసే వారిని లక్ష్యంగా చేసుకుని ఆయన దాడులకు దిగుతున్నారు. నియోజకవర్గంలో తనకు ఎదురువచ్చే వారిపై రౌడీయిజం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తమ పార్టీ కాని వారిని నియోజకవర్గం నుంచి తరిమికొట్టాలనే ఉద్దేశంతో కూటమి కార్యకర్తలు, నేతలపై వైసీపీ మూకలను ఉసిగొల్పుతూ... తానూ ప్రత్యక్షంగా దాడుల్లో పాల్గొంటున్నారు. అలాంటి ఘటనే ఒకటి తాజాగా బయటపడింది.గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్లూరి బసవరావు ఎన్నికల సమయంలో కూటమి తరవున చురుకుగా వ్యవహరించారు. ఇది నచ్చని వంశీ మోహన్ తన అనుచరులు, వైసీపీ మూకలతో కలిసి బసవరావు ఇంటిపై దాడికి దిగారు. అయితే వంశీ మోహన్ ఆగడాలను స్థానిక టీడీపీ యువత అడ్డుకున్నారు. నీ రౌడీయిజం ఇక్కడ కాదంటూ ఆయన్ను తరిమికొట్టారు. ఒక్కసారిగా గ్రామస్థులు, టీడీపీ యువకులు ఎదురుతిరగడంతో బెదిరిపోయిన వంశీ చేసేదేమీ లేక బసవరావు ఇంటి వెనక నుంచి పారిపోయారు.మాచర్ల, తిరుపతి, తాడిపత్రిలోనూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోగా దాడిపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఎన్నికల రోజు, అనంతరం జరిగిన దాడులపై సీఈసీ సిట్ ఏర్పాటు చేయగా... విచారణ చేసిన సిట్ తమ రిపోర్టును డీజీపీకి అందజేసింది.
దాడులకు బాధ్యులను చేస్తూ ఆయా జిల్లాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులను బదిలీ, సస్పెండ్ చేసిన విషయమూ విధితమే.
అయితే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జూన్ 6వరకు అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పలువురు పెదవి విరుస్తున్నారు. వైకాపా నాయకులను ఎవరూ ఏమీ చేయలేరనే ధీమాతోనే వంశీ మోహన్ సైతం దాడులకు తెగబడుతున్నారని పలువురు టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

## తిరుమల శ్రీవారికి జూన్ నెలలో విశేష ఉత్సవాలు

తిరుపతి... తిరుమల వారి దర్శనానికి వెళ్లే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య గమనిక వెల్లడించింది. తిరుమలలో జూన్ నెలలో నిర్వహించనున్న విశేష ఉత్సవాలకు సంబంధించిన వివరాలను టీటీడీ విడుదల చేసింది. జూన్ నెలలో జేష్ఠ్యాభిషేకం, హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు వివరాలను టీటీడీ ప్రకటించింది. జూన్ ఒకటి నుంచి 5 వరకు తిరుమలలో ఆకాశగంగా, అంజనాద్రి, బాల ఆంజనేస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జూన్ 2న మహి జయంతి జరుపనున్నట్లు పేర్కొంది. జూన్ 19 నుంచి 21 వరకు శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం వేడుకలు జరుగుతాయని చెప్పింది. 20న నాథమునుల వర్ష తిరు నక్షత్రం, 22న పౌర్ణమి గరుడసేవ నిర్వహించనున్నట్లు వివరించింది.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
RAVIKAMATHAM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 26.08.2024 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd.
D.NO: 106/4, Ground Floor,
Main Road, Near Vinayaka Temple,
Ravikamatham (M), Ravikamatham,
Visakhapatnam District, Pin- 531025.
Andhra Pradesh State.
Phone No - 97044 17494
Email: mgrav4700@muthootgroup.com
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# పాత అప్పులు తీర్చటానికి కొత్త అప్పులు

- అధికారంలోకి వచ్చిన నాటికి ప్రభుత్వ అప్పు రు. 7 లక్షల కోట్లు ● తెలంగాణా ప్రభుత్వం ఆలోచిస్తున్నదిదే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులు ప్రస్తుతం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా తయారయింది. తప్పని పరిస్థితుల్లో పాత అపలు తీర్చడానికి కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.సీయార్ హయాంలో అందినకాడికి ఎక్కడెక్కడో అప్పులు చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అందుకనే తెలంగాణా రాష్ట్రం ఏర్పడేనాటికి ఆర్థికంగా బలోపేతంగా ఉన్న రాష్ట్రం పదవిలో నుండి కేసీయార్ దిగిపోయేనాటికి అప్పులకుప్పగా మారిపోయింది. దేశంలోనే తెలంగాణా అత్యంత ధనిక రాష్ట్రమని కేసీయారే స్వయంగా ఎన్నోసార్లు చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటిది పోయిన ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రం ప్రకారం రు. 7 లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉంది. అత్యంత ధనికరాష్ట్రానికి రు. 7 లక్షల కోట్లు అప్పులు ఎందుకున్నట్లు? ఎందుకంటే కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులతో పాటు సంక్షేమపథకాల అమలుపేరుతో ఎక్కడెక్కడో అప్పులు చేసింది. డబ్బులు అవసరమై అధిక వడ్డీలకు అంగీకరించి అవకాశమున్న జాతీయ, ప్రైవేటు బ్యాంకులు, నాబార్డ్, ఆర్థికసంస్థల దగ్గర అప్పులు చేసింది. దాంతో అసలు, వడ్డీలంతా కలిసి లక్షల కోట్ల రూపాయలు అప్పు పెరిగిపోయింది. ఇవుడా అప్పులు తీరేమార్గం ఏమిటి ? లక్షల కోట్ల రూపాయల అప్పును తగ్గించటంతో పాటు కొత్త అప్పులు చేయాలి. ఎందుకంటే కాంగ్రెస్ గవర్నమెంటు ఇచ్చిన హామీల అమలుకు ఖజానాలో డబ్బులు లేవు. అందుకనే అప్పులుచేయక తప్పదు. అందుకనే అప్పులిచ్చే బ్యాంకులు, ఆర్థికసంస్థలు ఏమున్నాయనే విషయమై రేవంత్ ప్రభుత్వం వెతుకులాట మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే అనేకమందితో ప్రభుత్వం తరవున చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి కోడ్ ఎత్తేసిన తర్వాత టాప్ ప్రాయరిటీలో బ్యాంకులు, ఆర్థికసంస్థలతో భేటీలు అయ్యేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది.
అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన అప్పులు, వడ్డీలే కలిపి సుమారు రు. 90 వేల కోట్లు, మిషన్ భగీరథ కోసం చేసిన అప్పు, వడ్డీ కలిపి సుమారు 25 వేల కోట్ల రూపాయలుందట. ఇదే పద్ధతిలో సంక్షేమపథకాలకు, ఇతరత్రా అభివృద్ధి పథకాల పేరుతో చాలాచోట్ల ప్రభుత్వం అప్పులు చేసింది. జాతీయబ్యాంకులు, నాబార్డ్ తో పాటు అనేక ఆర్థికసంస్థల దగ్గర అప్పులుచేసింది. ఆ అప్పులకు 7, 8 శాతం వడ్డీ కడుతోంది. అప్పులకోసం అధికవడ్డీలకు కేసీయార్ ప్రభుత్వం లక్షల కోట్లరూపాయలు అప్పులుచేసింది. ఈ విషయాలన్నింటినీ రేవంత్ ప్రభుత్వం రివ్యూచేసింది. అందుకనే తక్కువ వడ్డీకి అప్పులిచ్చే బ్యాంకులు, ఆర్థికసంస్థలతో చర్చలు ప్రారంభించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేటప్పటికి చాలా బ్యాంకులు, ఆర్థికసంస్థలు ప్రభుత్వానికి అప్పులు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పాయి. ఎక్కడైతే తక్కువ వడ్డీకి అప్పులు దొరుకుతుందో అక్కడే వీలైనంత అప్పుచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిసైడ్ అయ్యింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ఏమిటంటే 3,4 శాతం వడ్డీకి అప్పులిచ్చేట్లుగా జాతీయ, ప్రైవేటు బ్యాంకులతో పాటు ఆర్థికసంస్థలతో ప్రభుత్వం చర్చలు జరువుతోంది. మ్యాగ్జిమమ్ 3 శాతం వడ్డీకే అప్పు తీసుకుని అధికవడ్డీకి తెచ్చిన అప్పుల భారాన్ని తగ్గించుకోవాలని రేవంత్ ప్రభుత్వం ఆలోచన. దీనివల్ల ఏమవుతుందంటే ప్రభుత్వంపై వేలకోట్ల ఆర్థికభారం తగ్గుతుంది. గతంలో కేసీయార్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఏడాదికి సుమారు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీలే కడుతున్నది ప్రభుత్వం. వడ్డీ భారాన్ని తగ్గిచుకోవాలన్నది ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నది. అందుకనే తక్కువ వడ్డీకి అప్పులు తీసుకుని పాత అప్పులు వీలైనంత తీర్చేయాలని డిసైడ్ అయ్యింది. ఇదే విషయాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణా ఫెడరల్ తో మాట్లాడుతు అధికవడ్డీకి అప్పులు చేయటం వల్లే ప్రభుత్వంపై ఆర్థికభారం బాగా ఎక్కువైపోయిందన్నారు. ఇవుడా భారాన్ని తగ్గించుకోవటమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత జాతీయ, ప్రైవేటు బ్యాంకులతో పాటు ఇతర ఆర్థికసంస్థలతో చర్చలు మొదలవుతాయన్నారు. తక్కువ వడ్డీకి ఎవరైతే అప్పులిస్తారో వాళ్ళదగ్గర అప్పు తీసుకుని, ఆర్థిక క్రమశిక్షణ పాటించటం ద్వారా పాత అప్పులభారాన్ని తగ్గించుకుంటామని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
నిట్ నెం.02/Div.13 (Old-7B)/GHMC/2024-25, తేదీ: 25-05-2024
పని పేరు: వర్షాకాల పనుల సంఖ్య (12). అంచనా వ్యయం : 194.90 లక్షలు. పనుల కొరకు క్రమ సంఖ్య 1 నుండి 12 వరకు బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 27-05-2024 మ॥ 12.30 గం॥ల నుండి బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 30-05-2024 మ॥ 12.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 13, (Old-7B) (KZ), GHMC, ఖైరతాబాద్, హైదరాబాద్ - 9154960552. తదుపరి వివరములను www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 13 (Old-7B), GHMC
DIPR.RO.No.56-PP/CL/Advt/1/2024-25 , Dt : 25-05-2024

## పవర్ గ్రిడ్ మొత్తం ఆదాయం 46,913 కోట్లు

న్యూఢిల్లీ .. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్ గ్రిడ్), విద్యుత్ మంత్రిత్వ శాఖ, ఆధ్వర్యంలోని మహారత్న కంపెనీ, 24 ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికానికి మరియు ఏడాది ముగిసే కాలానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.

24 ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికానికి కోసం, స్వతంత్ర ప్రాతిపదికన కంపెనీ పాట్ ఛ 4,128 కోట్లు మరియు మొత్తం ఆదాయం ఛ 12,254 కోట్లుగా నివేదించింది. ఏకీకృాఎత ప్రాతిపదికన, కంపెనీ పాట్ 4,166 కోట్లు మరియు మొత్తం ఆదాయం 12,305 కోట్లుగా నివేదించింది.

24 ఆర్థిక ఏడాది కోసం, స్వతంత్ర ప్రాతిపదికన, కంపెనీ పాట్ మరియు మొత్తం ఆదాయం (నిలిపివేయబడిన కార్యకలాపాలతో సహా) వరుసగా ఛ 15,475 కోట్లు మరియు 46,215 కోట్లు. ఏకీకృాఎత ప్రాతిపదికన, కంపెనీ పాట్ని పోస్ట్ చేసింది మరియు మొత్తం ఆదాయం 15,573 కోట్లు మరియు 46,913 కోట్లు.కంపెనీ 27.50% తుది డివిడెండ్ను ప్రతిపాదించింది ఇది బోనస్ ఇష్యూతో సర్దుబాటు చేయబడిన మునుపటి సంవత్సరం మొత్తం డివిడెండ్ కంటే 1.69% ఎక్కువ.24 ఆర్థిక ఏడాది చివరిలో, కంపెనీ దాని అనుబంధ సంస్థలతో కలిసి 19,720 ఎంవిఐ పరివర్తన సామర్థ్యం, 06 ఉప-స్టేషన్లు మరియు 4,036 ట్రాన్స్మిషన్ లైన్లను జోడించింది.

పవర్ గ్రిడ్ దాని 05 టిబిసిబి అనుబంధ సంస్థలను విజయవంతంగా ప్రారంభించింది,




## విశాఖ గిరిజనులతో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం




విశాఖపట్నంలోని గిరిజన కళాకారులకు ఆర్థిక అవకాశాలు కల్పిస్తూనే , సాంస్కృాఎతిక పరిరక్షణ మరియు సమాజ అభివృాఎద్ధి ద్వారా సాధికారత కల్పించేందుకు అమెజాన్ ఇండియా ఇప్పుడు విశాఖ ఆటవి గిరిజనులతో చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యం తో ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు ప్రామాణికమైన చేతితో తయారు చేసిన ఉత్పత్తులను అందించడానికి గిరిజనుల మహోన్నత వారసత్వం మరియు నైపుణ్యాన్ని ప్రభావితం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం సామాజిక బాధ్యత మరియు పర్యావరణ అనుకూలత పట్ల అమెజాన్ ఇండియా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది, తాము సేవలందిస్తున్న కమ్యూనిటీలలో సానుకూల ప్రభావాలను సృాఎష్టించాలనే లక్ష్యంతో సమలేఖనం చేస్తుంది. భాగస్వామ్యం యొక్క ప్రాథమిక లక్ష్యం అమెజాన్ లో జాబితా చేయడం ద్వారా గిరిజనులు తయారు చేసే అటవీ ఉత్పత్తులను అందరికీ చేరువ చేయటం, గిరిజనుల ఆదాయాన్ని పెంచడం మరియు ఉపాధి అవకాశాలను సృాఎష్టించడం. అమెజాన్ కారిగర్ ప్రోగ్రామ్ గిరిజన సమాజానికి విలువ జోడింపు, ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్లో సమగ్ర శిక్షణను అందిస్తుంది, వారి ఉత్పత్తులను ఆన్లైన్లో విక్రయించడానికి తగిన సాధికారత ఇస్తుంది. ఈ కార్యక్రమం కింద, విశాఖపట్నం అటవీ ప్రాంతంలోని గిరిజనులు నివసించే ప్రాంతంలో ఈ-కామర్స్ హబ్ ఏర్పాటు చేస్తుంది . ప్రైమరీ మరియు సెకండరీ ప్యాకేజింగ్, స్టోరేజ్, డిస్పాచ్ మరియు ఆర్డర్ ప్రాసెసింగ్తో సహా వివిధ కార్యకలాపాలకు ఈ హబ్ కీలకమైన కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా, అమెజాన్ ఇండియాలో సెల్లర్ అక్విజిషన్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ శ్రీ గౌరవ్ భట్నాగర్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం భారతదేశ హస్తకళల యొక్క మహోన్నత నైపుణ్యం వేడుక జరుపుకోవడానికి, గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక సాధికారతకు మద్దతునివ్వాలనే మా నిరంతర ప్రయత్నాలను సూచిస్తుంది. సాంప్రదాయ విజ్ఞానం, నైపుణ్యాలు మరియు సాంస్కృాఎతిక వారసత్వం కలిగిన విశాఖపట్నం అటవీ గిరిజనులతో చేతులు కలపడం మరియు మా కారిగర్ ప్రోగ్రామ్ యొక్క పరిధిని విస్తరించడం ద్వారా, మేము అమెజాన్ మార్కెట్ను ప్రామాణికమైన హస్తకళా ఉత్పత్తులతో సుసంపన్నం చేస్తున్నాము. అర్థవంతమైన అవకాశాలను సృాఎష్టించడానికి మరియు మన దేశం యొక్క ఆత్మను నిర్వచించే అమూల్యమైన సంప్రదాయాలను సంరక్షించడానికి కృాఎషి చేస్తున్నాము అని అన్నారు.

## స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు అలర్ట్..

### సెబీ కొత్త రూల్స్.. రియల్ టైమ్ షేర్ డేటాపై కీలక నిర్ణయం!

హైదరాబాద్ … ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్న వారికి బిగ్ అలర్ట్. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఈ మేరకు మే 24వ తేదీ శుక్రవారం రోజున కీలక ప్రకటన చేసింది. ఆన్లైన్ ప్లాట్ ఫామ్స్, థర్డ్ పార్టీలకు రియల్ టైమ్ షేర్ ధరల సమాచారాన్ని వ్యాప్తి చేయడాన్ని నియంత్రించేందుకు, సమాచార దుర్వినియోగాన్ని నిరోధించేందుకు ఈ కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఆన్లైన్ గేమింగ్ ప్లాట్ ఫామ్స్, యాప్స్, వెబ్సైట్లు, మొదలైన రియల్ టైం షేర్ వాల్యూ ఆధారంగా వర్చువల్ ట్రేడింగ్ చేయడం ఎలాగో నేర్పించే ఫాంటసీ గేమ్ తయారీ సంస్థలకు అందిస్తున్నట్లు దృాఎష్టికి వచ్చింది. అంతేకాదు కొన్ని లిస్టెడ్ కంపెనీలు సైతం సంబంధిత వర్చువల్ స్టాక్ పోర్ట్ ఫోలియో పని తీరు ఆధారంగా రివార్డు లేదంటే డబ్బుల్ని చెల్లిస్తున్నట్లు సమాచారం.

ఇలాంటి పరిస్థితులపై ఇన్వెస్టర్ల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలు సెబీ దృాఎష్టికి చేరిన క్రమంలో వాటికి సమస్యకు పరిష్కారం చూపించేందుకు సెబీ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. సెబీ కొత్త నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా రియల్ టైమ్ ట్రేడింగ్ వాల్యూ ఏంటనేది మధ్యవర్తులకు చేరవేయడానికి లేదు. కచ్చితంగా సెబీ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక వేళ పంపించాల్సి వచ్చినప్పుడు రాత పూర్వకంగా ఒప్పందాలపై సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఈ బాధ్యతల్ని మార్కెట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్లు లు పరిశీలించాల్సి ఉంటుందని సెబీ తన మార్గదర్శకాల్లో తెలిపింది. సర్క్యూలర్ విడుదలైన ముప్పై రోజుల తర్వాత కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు అవగాహన కల్పించడం, అవగాహన కల్పించేందుకు మార్కెట్ ధరల డేటాను పంచుకునేటప్పుడు ఆర్థిక ప్రోత్సాహకాలు అవసరం లేదని సెబీ పేర్కొంది.

మరోవైపు.. స్టాక్ మార్కెట్లు క్రితం ట్రేడింగ్ సెషన్లో రికార్డు గరిష్టాలను చేరాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్ ప్రకటించడం, ఎన్నికల ఓటింగ్ పై సానుకూల ధోరణులు కనిపిస్తుండడంతో మళ్లీ స్థిరమైన ప్రభుత్వమే ఏర్పడుతుందన్న భరోసా మదుపరులలో నెలకొనడం మార్కెట్లు రాణించేందుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీలు సరికొత్త జీవన కాల గరిష్ఠాలను తాకాయి. ఇన్వెస్టర్లపై కాసుల వర్షం కురిపించాయి. ఇదే ట్రేండ్ వచ్చే వారం సైతం కొనసాగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, తుది విడత పోలింగ్, ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రభావం చూపొచ్చనే వాదనలూ ఉన్నాయి.

### కేవలం రూ.3,400 కోట్లకే అమ్మించారు..

## ఎయిర్సెల్ ఫౌండర్ ఆవేదన

రాజకీయ నాయకుల ఒత్తిడి, జోక్యంతో తన కంపెనీని కోల్పోయానని, తక్కువ మొత్తానికి అమ్మేసుకున్నానని ఎయిర్సెల్ వ్యవస్థాపకుడు చిన్నకన్నన్ శివశంకరన్ పేర్కొన్నారు. దశాబ్దం క్రితంతో పోలిస్తే నేటి భారతదేశం చాలా భిన్నంగా ఉందని చెప్పారు.

అప్పట్లో వ్యాపారాలు తీవ్రమైన ఒత్తిళ్లను ఎదుర్కొన్నాయని ఒక పాడ్కాస్ట్ షోలో మాట్లాడుతూ చెప్పారు. ఆ సమయంలో ఎవరైనా విజయవంతమైతే అదొక సమస్యగా ఉండేదన్నారు. రాజకీయ నాయకులు జోక్యం చేసుకున్నారు.. నేను నా కంపెనీని కోల్పోయాను అని చెప్పుకొచ్చారు. తాను కేవలం రూ.3,400 కోట్లకే కంపెనీని అమ్ముకోవాల్సి వచ్చిందని, అదే ఏటీఅండ్టీకి అమ్మి ఉంటే తనకు 8 బిలియన్ డాలర్లు ఆదాయం వచ్చేదని చెప్పారు. ఇప్పట్లా అప్పుడు లేదు. ఒక పారిశ్రామికవేత్త తన కంపెనీని ఒక నిర్దిష్ట వ్యక్తికే విక్రయించాలని ఒత్తిడిని ఎదుర్కోవలసి వచ్చిందని గుర్తు చేసుకున్నారు.

2010లో జరిగిన వేలంలో 3జీ స్పెక్ట్రమ్ వేలంలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, కేరళ, కోల్కతా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా, పంజాబ్, తమిళనాడు, యూపీ ఈస్ట్, పశ్చిమబెంగాల్ వంటి 13 సర్కిళ్లలో స్పెక్ట్రమ్ కోసం ఎయిర్సెల్ రూ. 6,500 కోట్లు చెల్లించింది. 2012 నవంబర్ నాటికి ఈ సంస్థ సుమారు 5 మిలియన్ల 3 వినియోగదారులను కలిగి ఉంది. 3జీలో కీలక పాత్ర పోషించిన ఎయిర్ సెల్ 3జీ టారిఫ్ ను అప్పట్లో భారీగా తగ్గించింది. 2011లో భారతీ ఎయిర్టెల్తో కలిసి యాపిల్ ఐఫోన్ 4 లాంచ్ భాగస్వామి అయింది.

ఆర్థిక సమస్యల కారణంగా ఎయిర్ సెల్ 2018 ఫిబ్రవరిలో మార్కెట్ నుంచి నిష్క్రమించింది. 2006లో మాక్సిస్ బెర్హాద్ 74 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఎయిర్ సెల్ ను స్వాధీనం చేసుకుంది. 2011లో తన వాటాను మ్యాక్సిస్ బెర్హాద్ కు విక్రయించాలని తనపై ఒత్తిడి తెచ్చారని చిన్నకన్నన్ శివశంకరన్ ఆరోపించారు.

### యుఎస్లో బిటెక్ కోసం టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీ

## విద్యార్థులకు భారీ స్కాలర్షిప్



హైదరాబాద్: హైదరాబాద్లోని ఇంటర్మీడియట్ కళాశాల అయిన టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీ విద్యార్థులు యునైటెడ్ స్టేట్స్లోని కొన్ని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలలో బిటెక్ను అభ్యసించడానికి 1,000,000 డాలర్ల స్కాలర్షిప్ల రూపంలో సమిష్టిగా పొందడం ద్వారా ఒక అద్భుతమైన మైలురాయిని సాధించారు. యుఎస్ ఇంజినీరింగ్ పాఠశాలలు అందించే అసాధారణమైన విద్యా ప్రమాణాలు ఉన్నప్పటికీ, ఈ ప్రతిష్ఠాత్మక సంస్థలకు వెళ్లే మార్గం చాలా మంది భారతీయ విద్యార్థుల కోసం తరచుగా ఒక ఎత్తుపైకి వచ్చే యుద్ధంగా భావించబడుతుంది, విదేశాల్లో బిటెక్ అనేది ఖరీదైన ప్రయత్నం అనే ఊహతో నిరోధించబడింది. టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీ వారి విద్యార్థులు 120,000 డాలర్ల కంటే ఎక్కువ స్కాలర్షిప్లను పొందడంతో ఈ ముందస్తు భావనను తిరస్కరించింది. ముఖ్యంగా, విద్యార్థులు ఈ స్కాలర్షిప్లను పొందిన కొన్ని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలలో కాలిఫోర్నియా స్టేట్ యూనివర్సిటీ, అరిజోనా విశ్వవిద్యాలయం, మయామి విశ్వవిద్యాలయం, శాన్ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీ ఉన్నాయి.

టెక్సాస్ రివ్యూ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ వ్యవస్థాపకుడు రాజేష్ దాసరి మాట్లాడుతూ భారతీయ విద్యార్థులు 12వ తరగతి తర్వాత విదేశాల్లో బి.టెక్ను అభ్యసించేలా తన దశాబ్దపు పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. ఆ విధంగా, టెక్సాస్ ఇంటర్నేషనల్ అకాడమీ 2022లో ఇంటర్మీడియట్ విద్యను అధ్యయనంతో కలిపి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్లను అందిస్తోంది. విద్యార్థుల విశేషమైన విజయాలను ప్రశంసిస్తూ, ప్రతిష్ఠాత్మకమైన స్కాలర్షిప్ల సమృద్ధి, ఇంటర్మీడియట్ విద్య తర్వాత భారతీయ విద్యార్థులకు విదేశీ విద్యను మరింత అందుబాటులోకి తెచ్చిందని అభిప్రాయపడ్డారు.

విదేశాల్లో చదవడం యొక్క నిజమైన సారాంశం ఉద్యోగావకాశాలను పెంచడం మాత్రమే కాకుండా ప్రపంచ నెట్వర్క్ను నిర్మించడం. అదే సమయంలో విదేశాలలో చదువుకోవడానికి నిజమైన అడ్డంకి ఆర్థిక అంశం కాదు, కానీ స్కాలర్షిప్లపై అవగాహన లేకపోవడం. అయితే, అవగాహన ఒంటరిగా పనిని పూర్తి చేయలేము కానీ నైపుణ్యంతో కూడిన క్రమబద్ధమైన విధానం చేస్తుంది అని దాసరి నొక్కి చెప్పారు.

## హోండా షైన్ 100 తొలి వార్షికోత్సవం



దేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హోండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ), షైన్ 100 యొక్క తొలి వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకుంది. విడుదల చేసిన మొదటి సంవత్సరంలోనే, షైన్ 100 ప్రజల హృదయాలను కొల్లగొట్టింది. భారతదేశంలోని ఎంట్రీ-లెవల్ మోటర్సైకిల్ విభాగంలో ప్రాధాన్యతా ఎంపికగా స్థిరపడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, హెచ్ఎంఎస్ఐ దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో షైన్ 100 యొక్క మెగా డెలివరీ ఈవెంట్లను నిర్వహించింది.

ఇప్పటి వరకు 3 లక్షల యూనిట్లకు పైగా షైన్ 100 విక్రయించబడింది, ఆర్థిక సంవత్సరం 2024లో హెచ్ఎంఎస్ఐ 100-110 సిసి విభాగంలో అద్భుతమైన వృాఎద్ధిని సాధించింది. ఈ ప్రవేశ దశ కమ్యూటర్ మోటార్సైకిల్ దాని సమకాలీన డిజైన్, నమ్మదగిన పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, డబ్బుకు తగ్గ ఆకర్షణీయమైన విలువ ట్యాగ్ పరంగా విపరీతమైన ప్రజాదరణను పొందింది, ఇది మొదటిసారి బైక్ కొనుగోలు చేసేవారిలో తొలి ఎంపికగా మారింది. అంతేకాకుండా, 6,000 టచ్పాయింట్లతో కూడిన హెచ్ఎంఎస్ఐ యొక్క విస్తృతమైన విక్రయాలు సేవా నెట్వర్క్ భారతదేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారులను అందిస్తుంది.

ఈ సందర్భంగా హోండా మోటార్సైకిల్ స్కూటర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, ప్రెసిడెంట్ సీఈఓ, శ్రీ సుత్సుము ఓటాని మాట్లాడుతూ, సరసమైన, నమ్మదగిన ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్న వేళ మా కస్టమర్ల నుండి వచ్చిన అద్భుతమైన స్పందనతో హోండా షైన్ 100 తన మొదటి సంవత్సరాన్ని పూర్తి చేసుకుందని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ మోటర్సైకిల్ మా కస్టమర్లకు అసాధారణమైన విలువను, మనశ్శాంతితో కూడిన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో హోండా యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అంచనాలను మించిన ఉత్పత్తులను అందించడంపై మేము దృష్టి సారిస్తాము, భారతీయ మార్కెట్లో మా ఉనికిని బలోపేతం చేస్తామని అన్నారు.

## దుబాయ్లో వేసవి సెలవులను ఆస్వాదించండి




కుటుంబ వినోదం, సాహసాలు చేయటానికి అత్యుత్తమ సీజన్ వేసవి కాలం. ఈ వేసవిని ఆస్వాదించటానికి దుబాయ్ను మించిన ఉత్తమమైన ప్రదేశం మరొకటి లేదు. థ్రిల్లింగ్, కుటుంబ-స్నేహ పూర్వక కార్యకలాపాలతో పాటుగా ఇండోర్ స్నో అడ్వెంచర్ల నుండి హృదయాన్ని కదిలించే వాటర్పార్క్ థ్రిల్స్ వరకు, ఉత్సాహం, సంస్కృతి కలినరీ ఆనందాలతో నిండిన మరపురాని ప్రయాణాన్ని దుబాయ్ అందిస్తుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

**స్కీ దుబాయ్**

సందడిగా ఉండే ఎమిరేట్స్ మాల్లో ఉన్న స్కీ దుబాయ్లోకి అడుగు పెట్టండి. వినూత్నమైన ఇండోర్ స్కీ రిసార్ట్ను కనుగొనండి. మండు వేసవిలో శీతాకాలపు అద్భుతాలలో లీనమవండి . పెంగ్విన్లను కలవడం నుండి ట్విన్ ట్రాక్ బాబ్స్లెడ్ రైడింగ్ వరకు అనేక కార్యకలాపాలను స్కీ దుబాయ్ అందిస్తుంది.

**ఆక్వా వెంచర్ దుబాయ్**

అట్లాంటిస్, ది పామ్ పక్కనే ఉన్న ఆక్వా వెంచర్, అన్ని వయసుల వాటర్పార్క్ ప్రేమికులను ఆకర్షిస్తూ సాహసానికి ప్రతీకగా నిలుస్తుంది. థ్రిల్స్, జలచరాల వినోదాన్ని కోరుకునే కుటుంబాలు తప్పక సందర్శించవలసిన ప్రదేశం .

స్కై డైవ్

సాహసాలను కోరుకునే వారికోసం ప్రత్యేకించబడినదిగా స్కైడైవ్ దుబాయ్ కనిపించినప్పటికీ కుటుంబాలు కలిసి ఆనందించగల ఒక ఉల్లాసకరమైన సాహసం ఇది.

గ్లిచ్

డీరా యొక్క అల్ ఘురైర్ సెంటర్లో ఈ గ్లిచ్ ఉంది. న్యూటన్ సూత్రాలకు వ్యతిరేకంగా గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా ఉండటం నుంచి కజు యొక్క నింజా వారియర్-స్టైల్ కోర్సులో చురుకుదనాన్ని పరీక్షించడం వరకు, అన్ని వయసుల వారికి ఆసక్తిని కలిగిస్తుంది.

దుబాయ్ మిరాకిల్ గార్డెన్

మంత్రముగ్ధులను చేసే దుబాయ్ మిరాకిల్ గార్డెన్ ప్రపంచంలోకి అడుగు పెట్టండి, ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. తాజా పుష్పాలతో కప్పబడిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్-బకింగ్ ఎయిర్బస్ ఏ380 సూపర్ జంబో ఎయిర్క్రాఫ్ట్ చూసి పిల్లలు, పెద్దలు ఆశ్చర్యపోతారు.

**ఏఆర్టిఈ మ్యూజియం**

దుబాయ్ మాల్ నడిబొడ్డున ఉన్న ఏఆర్టిఈ మ్యూజియం ఈ కుటుంబ-స్నేహపూర్వక గమ్యస్థానం. ప్రఖ్యాత కొరియన్ డిజిటల్ డిజైన్ కంపెనీ, డిస్ట్రిక్ట్ రూపొందించిన కళాత్మక అనుభూతిని అందిస్తుంది.

రియల్ మాడ్రిడ్ వరల్డ్

దుబాయ్ పార్క్స్, రిసార్ట్స్లోని దుబాయ్ యొక్క ప్రీమియర్ ఫుట్బాల్ నేపథ్య అమ్యూజ్మెంట్ పార్కు అయిన రియల్ మాడ్రిడ్ వరల్డ్లో అత్యున్నత కుటుంబ సాహసాన్ని అనుభవించండి.

## జెన్ జెడ్ను ఆవిష్కరించిన స్విస్ బ్యూటీ క్రేజ్




హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ మేకప్ బ్రాండ్లలో ఒకటైన స్విస్ బ్యూటీ తన జెన్ జెడ్ మేకప్ కలెక్షన్ - క్రేజ్ని విడుదల చేసింది. ఇది బహుళ-టాస్కర్ జెన్-నెక్స్ట పావుల్స్ మరియు వారి ప్రయాణంలో మేకప్ అవసరాల కోసం బహుముఖ సౌందర్య ఉత్పత్తుల శ్రేణిని కలిగి ఉంటుంది. దాని అధునాతన ప్యాకేజింగ్ మరియు ఫార్ములాలు, జెన్ జెడ్ స్లాంగ్లు మరియు మల్టీఫంక్షనల్ ఉత్పత్తులను ప్రేరేపించే ఉత్పత్తి పేర్లు, క్రేజీ యువత అభిరుచి మరియు స్వీయ-వ్యక్తీకరణను జరుపుకుంటుంది. ఇది ముఖం, పెదవులు మరియు కళ్లకు రంగులు మరియు వినూత్నమైన మేకప్ ఫార్ములేషన్ల యొక్క బోల్డ్ ప్యాలెట్ను అందిస్తుంది. బహుళ-డైమెన్షనల్ బ్యూటీ ఎసెన్షియల్స్ నుండి వైబ్రెంట్ మరియు ఎక్స్ప్రెసివ్ కాస్మెటిక్స్ వరకు, ప్రయాణంలో జీవితాన్ని గడుపుతూ మరియు వారి లుక్లతో ప్రకటన చేయాలనుకునే వారికి స్విస్ బ్యూటీ యొక్క క్రేజ్ అంతిమ సహచరుడు. క్రేజీ సేకరణ అన్ని వర్గాలలో ఆకర్షణీయమైన మేకప్ ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శిస్తుంది. ఐషాడో మరియు బ్లష్ ప్యాలెట్ వంటి కంటి అలంకరణ నుండి మాస్కరా వరకు మరియు లిప్ కేటగిరీలో లిప్ బామ్లను 12-గంటల పాటు ఉండే లిప్ క్రేయాన్ల వరకు మరియు ప్రైమర్ మరియు ఫిక్సర్లతో సహా ఫేస్ కేటగిరీలో అన్వేషించడానికి విభిన్న పరిధి ఉంది.

సాహిల్ నాయర్, సిఈఓ, స్విస్ బ్యూటీ, మాట్లాడుతూ మా క్రేజ్ మేకప్ శ్రేణి వారు కళాశాలలో అడుగుపెట్టినా, గ్రాడ్యుయేషన్ చేసినా లేదా వర్క్ఫోర్స్లోకి ప్రవేశించినా, ప్రపంచంలో తమదైన ముద్ర వేస్తున్న శక్తివంతమైన మరియు డైనమిక్ జెన్ జెడ్ ని అందిస్తోంది. 11 సంవత్సరాల పాటు భారతీయ అందాల పరిశ్రమలో ఉన్న యువతులను ప్రయోగాలు చేయడానికి, అన్వేషించడానికి మరియు వ్యక్తీకరించడానికి ఈ సేకరణ జెన్ యొక్క స్వేచ్ఛా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది అందం అనేది భారతీయ మార్కెట్ యొక్క పల్సుకు అనుగుణంగా ఉంది మరియు ఇప్పుడు క్రేజీ తో కలర్ కాస్మెటిక్స్ కోసం జెన్ జెడ్ అపరిష్కృాఎతమైన అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

### సిబిఎస్ఇలో 90% కంటే ఎక్కువ

## స్కోర్ చేసిన లీడ్ విద్యార్థులు



సంగారెడ్డి : స్కూల్ ఎడ్టెక్ లీడ్తకు చెందిన 10వ తరగతి విద్యార్థుల 2024 సంవత్సరపు బ్యాచ్, సిబిఎస్ఇ బోర్డు పరీక్ష ఫలితాల్లో అపూర్వ ఫలితాలను సాధించింది. గతేడాది 90 మంది విద్యార్థులు 90% కంటే ఎక్కువ మార్కులు సాధించగా, ఈ ఏడాది 161 మంది లీడ్ విద్యార్థులు 90% కంటే ఎక్కువ మార్కులు సాధించారు. లీడ్ పాఠశాలలకు వివరణాత్మక పాఠ్య ప్రణాళికలు, ఉపాధ్యాయులకు అవసరమైన వనరులు, అభ్యాస పరీక్షలు, విద్యార్థులకు మాక్ పరీక్షలను నిర్వహించటం ద్వారా బోర్డు పరీక్షలకు సిద్ధం చేస్తుంది. సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్కు చెందిన గైని అక్షయ, రాచపూడి శ్రీ చార్వి మోహన నివేదిత, లాడే సర్వేష్ కుమార్, మందా సాత్విక్, రెడ్డిగారి శ్రీజ వరుసగా 98%, 97%, 96%, 95%, 95% సాధించడం గమనార్హం. అనేక మంది లీడ్ విద్యార్థులు గణితం, సాంఘిక శాస్త్రం మరియు సంగీతం వంటి సబ్జెక్టులలో 100 మార్కులు సాధించారు.

లీడ్ గ్రూప్ యొక్క సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా మాట్లాడుతూ సిబిఎస్ఇ 10వ తరగతి బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు 2024 లీడ్ కోహోర్టుకు నా హృదయపూర్వక అభినందనలు! వారి అద్భుతమైన అకడమిక్ విజయం సరైన పాఠశాల విద్యతో, ప్రతి విద్యార్థి తామున్న ప్రాంతం లేదా నేపథ్యంతో సంబంధం లేకుండా రాణించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారనే మా నమ్మకాన్ని నొక్కి చెబుతుంది. లీడ్ గ్రూప్ వద్ద , మేము మా విద్యార్థుల విజయాల పట్ల అపారమైన సంతోషాన్ని పొందుతున్నాము, ఒక సమయంలో ఒక పాఠశాలలో సంపూర్ణ విద్యా పరివర్తనకు కట్టుబడి ఉంటాము.. అని అన్నారు.

## సీఐఐ గ్రీన్ సిమెంటెక్ 2024 సదస్సు



హైదరాబాద్ : సీఐఐ గ్రీన్ సిమెంటెక్ 2024 సదస్సు 20వ ఎడిషన్ హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో ఘనంగా జరుగుతోంది. సిమెంటు రంగంలో సుస్థిరత దిశగా ఇది ఒక గణనీయమైన ప్రయత్నం. దీనికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (సీఎంఏ) భాగస్వామ్యంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) వార్షిక సిమెంటు రంగ సదస్సును మే 23, 24 తేదీలలో నిర్వహిస్తోంది. హరిత భవిష్యత్తు దిశగా సిమెంటు రంగం ప్రయాణాన్ని తీర్చిదిద్దేందుకు సీఐఐ గ్రీన్ సిమెంటెక్ ఏర్పడినప్పటి నుంచి చర్చలు ప్రారంభించడం, ఆవిష్కరణలు, చర్యలు, భాగస్వామ్యం తదితర అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది. గ్రీన్ సిమెంటెక్ 2024 ఛైర్మన్, జేకే సిమెంట్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీ మాధవకృాఎష్ణ సింఘానియా ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెట్ జీరో లక్ష్యానికి కట్టుబడి ఉండటం ద్వారా పరిశ్రమలు వాతావరణ మార్పుపై అంతర్జాతీయ పోరాటానికి సహకరించడమే కాక, అనేక ప్రయోజనాలను పొంది తమ ఆర్థిక పనితీరు, ఆపరేషనల్ సామర్థ్యం, దీర్ఘకాల సుస్థిరత పొందగలరు అని చెప్పారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద సిమెంటు ఉత్పత్తిదారుగా భారతదేశం నిలిచింది. ఈ రంగంలో 2026 వరకు కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ (సీఏజీఆర్) 7% సాధించేందుకు అవకాశాలున్నాయి. మౌలిక సదుపాయాల రంగంలో పెరుగుతున్న డిమాండ్లు, ప్రభుత్వ చొరవలు, రియల్ ఎస్టేట్ మార్పుల వల్ల ఈ అవకాశం ఉంది. ఇంధనాన్ని ఎక్కువగా వాడుకోవడం, దానివల్ల కలిగే పర్యావరణ ప్రభావాలను దృాఎష్టిలో పెట్టుకుని సీఐఐ గ్రీన్ సిమెంటెక్ 2024 సదస్సు సృాఎజనాత్మక లక్ష్యాలు, చర్యల ద్వారా కార్బన్ ఫుట్ప్రింట్ తగ్గించేందుకు కొత్త మార్గాలను అన్వేషించిందన్నారు.

## ది పార్టీ-రెడీ వాచ్ కలెక్షన్ను ప్రారంభించిన ఫాస్ట్రాక్ ఫ్లిక్



దేశవు ఐకానిక్ వాచ్ మరియు యాక్సెసరీస్ బ్రాండ్, ఫాస్ట్రాక్, శక్తి మరియు దృాఎక్పథంతో దూసుకుపోయే ప్రచార చిత్రంతో 'ఫాస్ట్రాక్ ఫ్లిక్' అనే కొత్త సేకరణను ఆవిష్కరించింది. ఈ సేకరణలో 17 గడియారాలు ఉన్నాయి, ఇవి విభిన్నమైన కంటిని ఆకర్షించే అంశాలను ఫ్యూజ్ చేస్తాయి, ప్రతి రూపానికి స్టైల్ మరియు ఫ్లెయిర్ను జోడించాయి. ప్రచార చిత్రం గడియారాల ఆకారాలు మరియు కోణాల నుండి ప్రేరణ పొందిన డైనమిక్ విజువల్స్తో అధివాస్తవిక ప్రపంచంలో సెట్ చేయబడింది. వీడియో విజువల్ ఫీస్ట్, ఇది లైఫ్ సైజ్ ప్రాప్స్, డైనమిక్ కెమెరా మూవ్మెంట్లు మరియు బ్రాండ్ యొక్క సీరియస్లీ ప్లేఫుల్ వైఖరిని ప్రతిబింబించే లైవ్లీ కొరియోగ్రఫీని కలిగి ఉంటుంది. గంభీరమైన స్టైల్ స్టేట్మెంట్ చేస్తున్నప్పుడు కథానాయకులు బోల్డ్ ఆకృాఎతులతో మరియు ఒకరినొకరు సరికొత్తగా సంభాషించడాన్ని ఇది కలిగి ఉంది.

ఫాస్ట్రాక్ ఫ్లిక్ వాచీలు పూర్తిగా తల తిప్పేవి! పురుషుల వాచీలు ప్రత్యేకమైన కేస్ ఆకారాలు, దయల్స్పై ఎడ్జీ గ్రూవ్లు మరియు వినూత్నమైన సబ్ డయల్ లేఅవుట్ను కలిగి ఉంటాయి, ఇవి వారికి మరింత అసాధారణమైన రూపాన్ని అందిస్తాయి. మహిళల సిరీస్ అనేది డయల్ మరియు బ్రాస్లెట్ రెండింటిలోనూ పొదిగిన అలంకారాలతో గ్లామర్తో కూడిన కథ, తక్షణమే స్పాట్లైట్ను ఆకర్షిస్తుంది. సొగసైన మెష్ స్ట్రాప్ మరియు వైబ్రెంట్ కలర్ కాంబినేషన్తో, కలెక్షన్ ఏదైనా దుస్తులకు సరిగ్గా సరిపోయేలా ఉంది.

ఫాస్ట్రాక్ ఫ్లిక్ అనేది ఈ సీజన్లో మీ ఫ్యాషన్ కోటింట్ను ప్రదర్శించడానికి అంతిమ ఫ్యాషన్ అనుబంధం. మీరు బ్రంచ్లు కొట్టినా, డ్యాన్స్ ఫ్లోర్ను పాలించినా, డేట్లకు వెళ్లినా లేదా రోజువారీ జీవితాన్ని చంపినా, ఈ గడియారాలు మీ రూపాన్ని తెలియజేస్తాయి. ధరలు రూ. 2795 నుండి ప్రారంభమై రూ. 6195కి చేరుకోవడంతో, ప్రతి బడ్జెట్ మరియు స్టైల్ ప్రాధాన్యతల కోసం సేకరణలో కొంత ఉంటుంది.

## స్నాప్డ్రాగన్ 8 ఎస్ జెన్ 3 ప్రాసెసర్తో పోకో ఎఫ్6 5జి



జెన్జెడ్ ట్రెండ్సెట్టర్ల కోసం మధ్య-శ్రేణి విభాగంలో ఫ్లాగ్షిప్ స్మార్ట్ఫోన్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి కట్టుబడి, పోకో న్యూ ఢిల్లీలో జరిగిన హై వోల్టేజ్ ఈవెంట్లో భారతదేశంలో పోకో ఎఫ్6 5 జి ని ప్రారంభించడంతో దాని ఎఫ్ సిరీస్ను అప్గ్రేడ్ చేసింది. పోకో ఎఫ్6 5 జి భారతదేశంలో అత్యంత ఎదురుచూస్తున్న స్నాప్డ్రాగన్ఎ 8ఎస్ జెన్ 3 ప్రాసెసర్ని సూచిస్తుంది మరియు జెన్ జెడ్ గేమర్లు, ఫోటోగ్రఫీ ప్రియులు మరియు టెక్ ప్రేమికులను ప్రత్యేకంగా ఆహ్లాదపరిచేలా రూపొందించబడింది.

పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్, లాంచ్ గురించి మాట్లాడుతూ పోకో ఎఫ్6 5 జిని పరిచయం చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది కేవలం స్మార్ట్ఫోన్ కంటే చాలా ఎక్కువ. ఇది గేమ్-ఛేంజర్, పాకెట్-సైజ్ విప్లవం, స్నాప్డ్రాగాన్ 8 ఎస్ జెన్ 3 ప్రాసెసర్తో పోకో ఎఫ్6 5 జితో, మేము మిడ్-రేంజ్ స్మార్ట్ఫోన్ సెగ్మెంట్ యొక్క నియమాలను తిరిగి వ్రాయడానికి బయలుదేరుతున్నాము, ధైర్యంగా, నిర్భయమైన మరియు మన హృాఎదయంలో ఉన్న యువకులకు తాజా ఐడిసి నివేదిక ద్వారా ధృాఎవీకరించబడిన భారతదేశంలోని అగ్రశ్రేణి ఆండ్రాయిడ్ బ్రాండ్లలో 6వ స్థానం మా అద్భుతమైన వృాఎద్ధి కథనాన్ని ప్రతిబింబిస్తుంది, అయితే మేము పోకో ఎఫ్6 5 జి లాంచ్ సరిహద్దులను అధిగమించే మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మరియు మేము అంచనాలను అధిగమించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
26 మే 2024


# యూఎస్‌లో జడ్జిగా ఏపీ మహిళ..

### తెలుగులో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతల స్వీకరణ

వాషింగ్టన్ : భారత దేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వీధుల్లో ఎగురవేసి తెలుగువారు చరిత్ర సృష్టిస్తున్నారు. తాజాగా భారత సంతతికి చెందిన జయ బాడిగ అమెరికాలోని కాలిఫోర్నియా శాకమెంటో కోర్టులో జడ్జిగా నియమితులయ్యారు. అయితే ఆమె ప్రమాణ స్వీకారం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.
కాలిఫోర్నియా కోర్టులో న్యాయమూర్తిగా జయ నియమితులయ్యారు. అయితే ఇలాంటి అత్యున్నత పదవి అలంకరించిన తొలి తెలుగు మహిళగా జయ చరిత్ర సృష్టించారు. అయితే ఆమె ప్రమాణ స్వీకారం కూడా ఓ సంచలనంగా మారింది. భారతీయ మూలాలు ఉన్న ఆమె సంస్కృతంలో శ్లోకాలు పఠిస్తూ..జడ్జిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ సంఘటన అక్కడ ఉన్న పలువురుని ఆశ్చర్యపోయేలా చేసింది. అంతే కాకుండా ఆమె సభను ఉద్దేశించి మాతృభాషలో మాట్లాడారు. ఎక్కడికి వెళ్లినా మన మూలాలు మరిచిపోవద్దనే విషయాన్ని ఆమె చాటి చెప్పారు.జయ బాడిగ సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా 80 మిలియన్లకు పైగా మాట్లాడే భాష అయిన తెలుగులో మీ అందరికీ హృదయపూర్వక స్వాగతం అని తెలిపారు. ఆమె ప్రసంగం పూర్తయిన తర్వాత అక్కడ ఉన్న వారంతా ఆమెను ప్రశంసించారు.ఏపీలోని విజయవాడలో పుట్టిన జయ బాడిగ హైదరాబాద్ లో పెరిగారు. ఆ తర్వాత కుటుంబంతో కలిసి అమెరికా వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. అక్కడే ఆమె న్యాయవిద్యను అభ్యసించారు. అయితే ఆమె గత రెండేళ్లుగా కమిషనర్ గా సేవలంచిన కోర్టులోనే జడ్జిగా నియమితురాలయ్యారు.





ఆరో విడత ఎన్నికల్లో ఓటు వేసిన ప్రముఖులు

# ఓటేసిన రాష్ట్రపతి..

● జైశంకర్‌ది తొలి ఓటు.. ● ఆరో విడతలో ప్రముఖుల ఓటింగ్ ● తొలి గంటల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు

డిల్లీ: సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ శనివారం ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్సభ స్థానాల జరిగింది. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చాలని పిలువునిచ్చారు.దేశ రాజధాని దిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్ఖడ్, ఆయన సతీమణి సుదేశ్ క్యూలైన్లో నిల్చుని ఓటు వేశారు.కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి వురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు.కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ కుమార్తె మిరయా, కుమారుడు రేహాన్ వాద్రా క్యూలైన్లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు.
కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ తొలి గంటల్లో ఓటేశారు.
తూర్పు దిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, భాజపా లోక్సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, దిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు.

# ముందు మీ దేశం సంగతి చూస్కోండి

● భారత దేశ సార్వత్రిక ఎన్నికలపై పోస్టు చేసిన పాక్ ఎంపీ ● తనదైన శైలిలో సమాధానం ఇచ్చిన అరవింద్ కేజ్రీవాల్

డిల్లీ: భారతదేశ సార్వత్రిక ఎన్నికలు, దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చిన పాకిస్థాన్ ఎంపీకి దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. మా వ్యవహారాల్లో తల దూర్చకుండా.. మీ దేశం సంగతి మీరు చూసుకోండి అంటూ ఘాటుగా బదులిచ్చారు. మీ మద్దతు ఏం అక్కర్లేదంటూ హితవు పలికారు.
సార్వత్రిక ఎన్నికల ఆరోవిడతలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, తన కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సంబంధిత చిత్రాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పోస్టును పాకిస్థాన్ మాజీ మంత్రి, ఎంపీ చౌధరి ఫహద్ హుస్సేన్ రీపోస్ట్ చేస్తూ.. ద్వేషం, అతివాద భావజాలంపై శాంతి, సామరస్యం విజయం సాధించాలని కామెంట్ పెట్టారు. దానికి ఇండియా ఎలక్షన్స్ అనే హ్యాష్ ట్యాగ్ జత చేశారు.
దీనిపై అరవింద్ కేజ్రీవాల్ వెంటనే స్పందించారు. చౌధరి సాహిబ్.. మా దేశ సమస్యలను నేను, నా దేశ ప్రజలు పరిష్కరించుకోగలం. ఈ విషయంలో మీ సలహాలేం మాకు అక్కర్లేదు. అసలే మీ దేశం పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. ముందు దాని సంగతి చూడండి. భారత్లో ఎన్నికలు అనేవి మా అంతర్గత వ్యవహారం. ప్రపంచం పైకి ఉగ్రవాదాన్ని ఎగదోసే మీలాంటి వారి జోక్యాన్ని మా దేశం ఏమాత్రం సహించదు అంటూ అరవింద్ కేజ్రీవాల్ పోస్ట్ చేశారు.
లోక్సభ ఎన్నికల ఆరో విడతలో భాగంగా దిల్లీలోని మొత్తం 7 స్థానాలకు శనివారం పోలింగ్ జరుగుతోంది. పొత్తులో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 4, కాంగ్రెస్ 3 సీట్లలో అభ్యర్థులను బరిలో దింపాయి. దిల్లీ సహా ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్సభ స్థానాలకు నేడు ఓటింగ్ జరుగుతోంది. తొలి గంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం



హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్–నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం ముగిసింది. ఈ నెల 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఉన్న 34 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ జరగనున్నది. ఫలితాలు జూన్ 5న విడుదల కానున్నాయి. అయితే, పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఈ ఉప ఎన్నిక జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పోటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి ఉన్నారు. వీరితోపాటు పలువురు ప్రముఖులు కూడా పోటీ చేస్తున్నారు.

# తెలంగాణలో డ్రగ్స్ మాట వినపడొద్దు

● డ్రగ్స్ నిర్మూలించాల్సిన బాధ్యత అధికారులదే ● కమాండ్ కంట్రోల్ తొలి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రాన్ని చేయాలని భావించి ప్రత్యేక చర్యలు చేపట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. బంజారాహిల్స్లోని కమాండ్ కంట్రోల్కు రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. కమాండ్ కంట్రోల్లో ఉండే అధికారులు విధులు, ఇతర అంశాలపై సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. నార్కోటిక్స్ బ్యూరో పనితీరుపై ఆరా తీసిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో డ్రగ్స్ అనే పదం వినిపించకూడదు అని ఆదేశించారు. డ్రగ్స్ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే యువతపై డ్రగ్స్, మత్తు పదార్థాలు తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. నార్కోటిక్స్ బ్యూరోకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించింది. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ఆదేశించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షిస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు అరికట్టడంతో పాటు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించి చర్యలు తీసుకోవడంపై చర్చించారు. ఇటీవల బెంగళూరు శివారులో జరిగిన రేవ్ పార్టీ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. టాలీవుడ్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నేతలు ఆ పార్టీలో డ్రగ్స్ వినియోగించారని బెంగళూరు పోలీసులు ప్రకటించడంతో ఈ సమీక్షపై ఉత్కంఠ నెలకొంది.



# ఈవీఎంలకు భాజపా ట్యాగ్..

### స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం




కోల్కతా: సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ వేళ ఈవీఎంలకు భాజపా ట్యాగ్ లు పశ్చిమ బెంగాల్ లో కలకలం సృష్టించాయి. బాంకురా జిల్లాలోని కొన్ని ఓటింగ్ యంత్రాలపై భాజపా అని రాసి ఉందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. దీనికి కేంద్ర ఎన్నికల సంఘం స్పందిస్తూ ట్యాగ్లపై స్పష్టతనిచ్చింది.
ఈవీఎంలను ట్యాంపర్ చేసి భాజపా ఓట్ల రిగ్గింగ్కు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పలుమార్లు చెప్పారు. ఈ రోజు అది బయటపడింది. బాంకురా జిల్లాలోని రఘునాథ్పూర్లో 5 ఈవీఎంలకు భాజపా ట్యాగ్లు కన్పించాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలి అని తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్లో ఆరోపించింది. ఈ పోస్టుకు ట్యాగ్ల ఫొటోలను జత చేసింది.
దీనికి బెంగాల్ ఎన్నికల సంఘం స్పందించింది. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం ()లను పెట్టినప్పుడు కామన్ అడ్రస్ ట్యాగ్లను ఇస్తుంటాం. వాటిపై అభ్యర్థులు, వారి ఏజెంట్ల సంతకాలు తీసుకుంటాం. మీరు (టీఎంసీ) పేర్కొన్న కేంద్రాల్లో ఈవీఎం, వీవీప్యాట్లను పెట్టిన సమయంలో కేవలం భాజపా అభ్యర్థికి చెందిన ఏజెంట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. అందుకే ఆయన సంతకం తీసుకున్నాం. ఆ తర్వాత పోలింగ్ జరుగుతున్న సమయంలో మిగతా ఏజెంట్ల సంతకాలు కూడా వాటిపై పెట్టించాం. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంల ఏర్పాటు సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తాం. ఈ ప్రక్రియంతా వీడియోగ్రాఫ్ చేస్తాం. సీసీటీవీల్లోనూ రికార్డ్ అవుతుంది అని ఈసీ స్పష్టం చేసింది.

# తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి



● లోక్‌సభ ఎన్నికల తర్వాత కొత్త పీసీసీ చీఫ్! ● కసరత్తులు ప్రారంభించిన హైకమాండ్
● ఆశలు పెట్టుకున్న సీనియర్లు ● అసంతృప్తులు బయటకు రాకుండా ఆచితూచి నిర్ణయం తీసుకోనున్న అధిష్టానం
● సీఎం రేవంత్‌తో కలుపుగోలుగా ఉండేవాళ్లకే ఛాన్స్?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కాంగ్రెస్కు సంబంధించిన నిర్ణయాల కోసం హైకమాండ్ ఎంతగా మల్లగుల్లాలు పడుతోంది గత కొన్ని నెలలుగా చూస్తున్నాం. ఈ క్రమంలో లోక్సభ ఎన్నికల తర్వాత.. కాంగ్రెస్ హైకమాండ్కు కొత్త తలనొప్పి తప్పదనిపిస్తోంది. తెలంగాణ పీసీసీ చీఫ్గా ఎవరిని ఎంపిక చేయబోతోంది. గాంధీభవన్కు కొత్త బాస్ ఎవరు కానున్నారు?.. సీనియర్ల అభ్యంతరాలు–గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టి ఆ నియామకాన్ని కాంగ్రెస్ ఎలా పూర్తి చేయబోతోంది? పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రిగా జోడు పదవులు నిర్వహిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి స్థానంలో.. పార్టీకి కొత్త చీఫ్గా ఎవరు రాబోతున్నారు?. అసలు ఆ రేసులో ఉన్న నాయకులు ఎవరు? ఈసారి అగ్ర వర్ణాలకు ఇస్తారా? బీసీలకు ప్రాధాన్యమిస్తారా? లేక ఎస్సీ వర్గంలో సీనియర్ నేతకు ఛాన్స్ ఇస్తారా? అసలు కాంగ్రెస్ హైకమాండ్ మదిలో ఏముంది? పార్టీ నాయకత్వం దృష్టిని ఆకర్షించినవారు ఎవరు? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ చీఫ్గా ఉన్న రేవంతడ్డి పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో వెంటనే పీసీసీ అధ్యక్షుడిని మారిస్తే ఇబ్బంది అవుతుందని భావించిన హైకమాండ్ ఎన్నికల తర్వాతే కొత్త పీసీసీ చీఫ్ వస్తారని తెలిపింది. ఇక ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు ముగిసాయి గనుక.. ఫలితాలు రాగానే కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొత్త నేత వస్తారంటున్నారు. రేవంతడ్డి కూడా పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుని పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టాలనుకుంటున్నారు. ఇక హైకమాండ్ కూడా గాంధీభవన్కు కొత్త బాస్గా ఎవరిని నియమించాలనే విషయంపై కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.
పీసీసీ చీఫ్ ఎవరిని నియమిస్తే బాగుంటుందనే చర్చ కాంగ్రెస్ క్యాడర్లో విస్తృతంగా జరుగుతోంది. తర్వాత పీసీసీ చీఫ్ గా ఎవరు వస్తారనే విషయాన్ని సీఎం రేవంత్ దగ్గర ప్రస్తావిస్తే ఆ విషయం తన పరిధిలో లేని అంశమని, హై కమాండ్ ఎవరిని నియమించినా తనకు సమ్మతమేనని రేవంత్ రెడ్డి చెప్తున్నారట. పార్టీని ప్రతిపక్షం నుంచి అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి స్థాయిలో పనిచేయగలిగే వ్యక్తి ఎవరున్నారనే అంశంపై పార్టీ అధిష్ఠానం ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుంది? ఎవరైతే నేతలందరినీ కలుపుకొని వెళ్ళగలరు అనే దానిపై హై కమాండ్ సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పీసీసీ చీఫ్ పదవిపై చాలా మంది సీనియర్ నేతలు ఆశలు పెట్టుకున్నట్లు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి తనకు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని చాలారోజుల నుండి అడుగుతున్నారు. ఇప్పుడు కూడా తాను పీసీసీ చీఫ్ రేసులో ఉన్నట్లు చెబుతున్నారు. ఇక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సైతం తనకు పీసీసీ చీఫ్ పదవి కావాలని హై కమాండ్ కి రిక్వెస్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి పీసీసీ చీఫ్ పదవి రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వరనే వాదన బలంగా వినిపిస్తోంది. దీంతో బీసీ, ఎస్సీ సామాజిక వర్గాల నేతలు పీసీసీ చీఫ్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీసీసీ చీఫ్ తనకి ఇవ్వాలని చాలా రోజుల నుండి అడుగుతున్నారట. కర్ణాటకలో డీకే శివకుమార్ డిప్యూటీ సీఎంతో పాటు పీసీసీ చీఫ్ గా ఉన్నారని తెలంగాణలో సైతం అలాంటి నిర్ణయాన్నే తీసుకోవాలని భట్టి పట్టుపడుతున్నట్లు సమాచారం. మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం పీసీసీ చీఫ్ రేసులో ఉన్నారు. తాను విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని తనకి అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే బాగుంటుందని కాంగ్రెస్ పెద్దల దగ్గర చెబుతున్నట్లు సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సైతం పీసీసీ రేసులో తాను ఉన్నట్లు ప్రకటించారు. మరో బీసీ నేత మధుయాష్కీ గౌడ్ కూడా పీసీసీ చీఫ్ రేసులో ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏఐసీసీ సెక్రటరీ సంపత్కుమార్ సైతం పీసీసీ పదవి తనకి వస్తుందనే ధీమాలో ఉన్నారు. మొన్న నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆశించారు. మాదిగలకు కాంగ్రెస్ సరైన గౌరవం ఇవ్వడం లేదనే చర్చ నేపథ్యంలో పార్టీ అధ్యక్ష పదవి మాదిగ సామాజికవర్గానికి చెందిన సంపత్ కి ఇస్తే బాగుంటుందనే వాదన నడుస్తోంది. ఇక మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్ లాంటి వాళ్ళ పేర్లు కూడా పీసీసీ చీఫ్ పదవి కోసం పరిశీలనలో ఉన్నట్లు వినిపిస్తోంది. అయితే ప్రధానంగా జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, సంపత్ కుమార్ ల మధ్యే ప్రధాన పోటీ ఉన్నట్లు సమాచారం. అధికార పార్టీ అధ్యక్ష పదవి కోసం పదికి పైగా మంది నేతలు సీరియస్ గా ప్రయత్నిస్తున్నారు.రెడ్డి సామాజికవర్గం నుంచి సీఎం ఉండడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల నేతలనుంచి ఒకరికి పీసీసీ పదవి దక్కనుందని గాంధీభవన్లో జోరుగా చర్చ జరుగుతోంది.


# పోలైన ఓట్ల సంఖ్యను మార్చడం అసాధ్యం

● కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ ● మొదటి ఐదు దశలకు సంబంధించి నమోదైన ఓట్ల వివరాలను విడుదల చేసిన ఈసీ ● నియోజకవర్గాలవారీగా మొత్తం పోలైన ఓట్లు, పోలైన ఓట్ల గణాంకాలు వెబ్ సైట్‌లో వెల్లడి ● ఎన్నికల ప్రక్రియకు హాని కలిగించేలా క్రమపద్ధతిలో తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తున్నారని ఆందోళన

న్యూఢిల్లీ ... సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ శనివారం సాయంత్రం ముగిసింది. మొదటి ఐదు దశలకు సంబంధించి నమోదైన ఓట్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నియోజకవర్గాలవారీగా మొత్తం పోలైన ఓట్లు, పోలైన ఓట్ల గణాంకాలను తన వెబ్ సైట్లో వెల్లడించింది. పోలైన ఓట్ల సంఖ్యలో మార్పులు చేయడం అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియకు హాని కలిగించేలా ఒక క్రమపద్ధతిలో కొందరు తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది.
ఓటింగ్ పూర్తయిన 48 గంటల్లోగా ప్రతీ పోలింగ్ కేంద్రం వారీగా ఓటింగ్ శాతాలను ఈసీ వెబ్ సైట్లో ఉంచాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఇప్పటికే ఐదు దశలు ముగిసి... రెండు దశలు మిగిలి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈసీకి ఆదేశాలు జారీ చేయలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈసీ గణాంకాలను వెబ్ సైట్లో ఉంచింది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకున్నవారి కచ్చితమైన సంఖ్యను వెల్లడించేందుకు ఓటర్ టర్నౌట్ డేటా ఫార్మాట్ను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించింది. మొత్తం ఓటర్ల సంఖ్య, నమోదైన పోలింగ్ శాతం ఆధారంగా ఎంతమంది ఓటు వేశారో తెలుసుకోవచ్చునని తెలిపింది. ఈ రెండు వివరాలు ఇప్పటికే ప్రజల వద్ద అందుబాటులో ఉన్నట్లు వెల్లడించింది.

# తెలంగాణలో 'బ్రో' ట్యాక్స్ టెర్రర్...

● ఐటి ఎగుమతులు తగ్గుతున్నాయి ● పెట్టుబడులు వెనక్కిపోతున్నాయి
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణాలో బ్రో ట్యాక్స్ వల్ల వ్యవస్థలు కుదేలవుతున్నాయి. ఐటి ఎగుమతులు తగ్గుతున్నాయి, పెట్టుబడులు వెనక్కిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రేవంత్ సర్కార్ వచ్చాక అన్నీ మోసాలే జరుగుతున్నాయన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఒక్క పోస్ట్ కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు.
రాష్ట్రంలో బ్రో ట్యాక్స్ నడుస్తోందన్న ఆయన.. బి ట్యాక్స్ అంటే – బట్టి విక్రమార్క ట్యాక్స్, ఆర్ ట్యాక్స్ అంటే – రేవంత్ ట్యాక్సో రాహుల్ గాంధీ ట్యాక్సో, యు ట్యాక్స్ అంటే – ఉత్తమ్ ట్యాక్స్ అంటూ మిల్లర్ల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. బ్రో ట్యాక్స్ వల్ల వ్యవస్థలు కుదేల్ అవుతున్నాయి. పెట్టుబడులు వెనక్కు పోతున్నాయి. కేన్స్ టెక్నాలజీని పట్టుకొచ్చి వారం రోజుల్లో వారికి ల్యాండ్ ఇచ్చినం. 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. కాంగ్రెస్ వచ్చాక వెనక్కి వెళ్లిపోయింది. నల్గొండ, వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి పట్టణాలకు కూడా మేము ఐటీని తీసుకెళ్ళాం. వరంగల్ లో ఐటి మూతపడుతున్నది. ఐటీ ఎగుమతులు తగ్గినయి అని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి దశాబ్ది నిండుతున్న సందర్భంగా ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో ఆలోచించాలి. అంతేగానీ ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంది ట్యాక్స్ ల పేరుతో వసూల్ చెయ్యడానికి కాదంటూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.
**రేపే రాజీనామా చేస్తా... :** 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే. కొత్త జోనల్ వ్యవస్థను తెచ్చి స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకున్నామని కేటీఆర్ అన్నారు. 2014–23 వరకు మేమున్నాం.. మాకంటే ముందు పదేండ్లు కాంగ్రెస్ ఉంది. ఆ పదేండ్లలో 24,086 పోస్టులనే ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేశారు. ఇందులో 10,084 ఉద్యోగాలే తెలంగాణకు దక్కాయి. 2,32,308 ఉద్యోగాలకు కేసీఆర్ అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చారు. ఇందులో 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. 1,60,083 భర్తీ చేశారు. మిగిలినవి అండర్ ప్రాసెస్లో ఉన్నాయి. 32 వేల ఉద్యోగాలు ఇచ్చాం అని కాంగ్రెస్ చెబుతోంది. వాళ్లకు దమ్మంటే నోటిఫికేషన్ ఇచ్చిన తేదీలను చెప్పాలె. ఈ 32 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చింది, పరీక్షలు పెట్టింది మేమే.. కేవలం రిజల్ట్ ఇచ్చి, ఉద్యోగాలు తామే భర్తీ చేసినట్టుగా కాంగ్రెస్ చెప్పుకుంటోందని మండిపడ్డారు. పోలీస్ ఉద్యోగాల రిజల్ట్ కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని యువతకు సరిగా చెప్పుకోలేకపోయాం. ప్రైవేటు రంగంలో 24 వేల పరిశ్రమలకు పర్మిషన్ ఇచ్చాం. 24 లక్షల ఉద్యోగాలు ప్రైవేటులో వచ్చాయి. ఇంతకంటే ఎక్కువ నియామకాలు చేపట్టిన ప్రభుత్వం ఏదైనా ఉంటే బీజేపీ, కాంగ్రెస్ వాళ్లు చూపించాలి. చూపిస్తే నేను రేపే రాజీనామా చేస్తాను అంటూ కేటీఆర్ బీజేపీ, కాంగ్రెస్‌లకు సవాల్ చేశారు.

# నేడే ఐపీఎల్ ఫైనల్..



● మెరీనా బీచ్‌లో ట్రోఫీతో ఫోజులు.. ● చెన్నైచెపాక్ వేదికగా చివరి అంకం ● కోల్ కతా నైట్‌రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య ఫైనల్ మ్యాచ్ ● మెరినా బీచ్‌లో ట్రోఫీతో ఫోటోలు దిగిన అయ్యర్, కమిన్స్



చెన్నై: ఐపీఎల్ 2024 చివరి అంకానికి చేరుకుంది. సీజన్లో ఇంకొక్క మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. చెన్నైచెపాక్ వేదికగా కోల్ కతా నైట్రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే రెండు జట్ల కెప్టెన్లు శ్రేయాస్ అయ్యర్, ప్యాట్ కమిన్స్ ఐపీఎల్ ట్రోఫీతో తెగ ఫోజులిచ్చారు. ఇందులో భాగంగా శనివారం చెన్నై మెరినా బీచ్లో అయ్యర్, కమిన్స్ ట్రోఫీతో దిగిన ఫోటోను ఐపీఎల్ తన అఫీషియల్ సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. దీంతో ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట తెగ సందడి చేస్తోంది.



రెండో టైటిల్ కోసం సన్రైజర్స్ ఎదురుచూస్తుండగా మూడో టైటిల్ను ఖాతాలో వేసుకోవాలని కోల్కతా ఆరాటపడుతుంది. ఈ టోర్నీలో ఈ రెండు జట్లు ఇప్పటికి రెండు సార్లు తలపడ్డాయి. ఈ రెండు మ్యాచుల్లో కోల్కతా విజయం సాధించిందిపాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఈ జట్లు గుజరాత్లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫైయర్–1 మ్యాచ్లో తలపడ్డాయి. ఆ మ్యాచ్లో కోల్కతా.. హైదరాబాద్ను చిత్తు చేసింది. దీంతో క్వాలిఫైయర్ 2 ఆడిన సన్రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్ను ఓడించి ఫైనల్ చేరుకుంది. ఆదివారం(మే 26)న చెన్నై ఎం ఏ చిదంబరం స్టేడియం(చెపాక్) వేదికగా ఐపీఎల్ 2024 ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

## కేటీఆర్‌వి జీఓ 46 పైన పచ్చి అబద్ధాలు

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ విద్యార్థులకు సమస్యలు సృష్టించిందే మాజీ మంత్రి కేటీఆర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆరోపించారు. తాను విద్యార్థుల నుంచి వచ్చానని. విద్యార్థుల సమస్యలన్నీ తనకు తెలుసునని తెలిపారు. పదేళ్ల కాలంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టే అనేక నిర్ణయాలను కేటీఆర్ తీసుకున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్లో బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థులపై వ్యంగ్యంగా, హేళనగా కేటీఆర్ మాట్లాడలేదా అని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ నిర్ణయాల వల్ల విద్యార్థులు పిట్టల్లా రాలిపోతే కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చిందని ఉద్ఘాటించారు. విద్యార్థుల మధ్య కొట్లాట పెట్టి కేటీఆర్ తమాషా చూశారని ధ్వజమెత్తారు. జీఓ 46 పైన కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు.

జీఓ 46, 317పై ప్రభుత్వం నిపుణులతో చర్చించి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ అయిపోగానే జీవో 46, జీవో 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేశామని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగియగానే జాబ్ క్యాలెండర్ తప్పకుండా ప్రకటిస్తామని బల్మూర్ వెంకట్ హామీ ఇచ్చారు.

## తీన్మార్ మల్లన్నపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన మల్లు రవి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తీన్మార్ మల్లన్నపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నేత మల్లు రవి ఖండించారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్నారు. ప్రచారంలో భాగంగా కేటీఆర్ విమర్శలు గుప్పిస్తూ, ఆయనపై కేసులు ఉన్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలకు మల్లు రవి శనివారం కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్లన్న అర్హుడని ఈసీ తెలిపిందన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. తీన్మార్ మల్లన్నపై చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలపై ఈసీ కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలకు సోనియా గాంధీ వస్తున్నారని మల్లు రవి తెలిపారు.

**మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్లు**

# 100 శాతం తెలంగాణ విద్యార్థులకే దక్కాలి




తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ వైద్యారోగ్య శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు డిమాండ్ చేశారు. జూన్ మూడో వారంలో అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు అని హరీశ్రావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. ఇందులో 15 శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు అని హరీశ్రావు వెల్లడించారు. ఎంబీబీఎస్/పీజీ అడ్మిషన్ల ప్రక్రియ సమీపిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమైన విషయాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటం దురదృష్టకరం. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. ప్రభుత్వ తీరుతో తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లకు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15 శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసిందని హరీశ్రావు తెలిపారు.

దీనికోసం ఏపీ రీఆర్గనైజేషన్ ఆక్ట్, ఆర్టికల్ 371డ్రా నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్/డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్కు సవరణ చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు 520 మెడికల్ సీట్లు అదనంగా లభించాయి. అయితే ప్రస్తుతం జూన్ 2తో విభజన చట్టానికి కాలం చెల్లుతుండటంతో పాత మెడికల్ కాలేజీలోని 100 శాతం కన్వీనర్ కోటా సీట్లను కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్రావు. తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేర్చించింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది. ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే, స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి. కన్వీనర్ కోటాలోని 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని డాక్టర్ కావాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలు మెరుగుపరచాలని హరీశ్రావు డిమాండ్ చేశారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం

- ఎన్నికకు అధికారుల ఏర్పాట్లు పూర్తి
- ఈ పోరులో మొత్తం 52 మంది అభ్యర్థులు
- బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి
- రేపు 27న పోలింగ్.. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు




తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ఖమ్మం వరంగల్ నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం నేటితో ముగిసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 27న ఉప ఎన్నికకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో పట్టభద్రుల ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ పోరులో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: పట్టభద్రులు తమ విలువైన ఓటుని వినియోగించుకోవాలి. మంచి అభ్యర్థిని ఎన్నుకొని చైత న్యాన్ని నిరూపించాలని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చివరి రోజున శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి ఓట్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలపై కొట్లాడే విద్యావంతుడు రాకేష్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. ఉద్యోగాలు ఇచ్చామన్న కాంగ్రెస్ మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చూపించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలిచ్చామని నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నా రని మండిపడ్డారు. 90 శాతం దొడ్డు వడ్లు పండుతుంటే సన్న వడ్లకే బోనస్ అంటున్నారని విమర్శించారు. సన్న వడ్లుకు బయట బోనస్ కంటే ఎక్కువ ధర పలుకుతుంటే ప్రభుత్వానికి ఎలా అమ్ముతారని ప్రశ్నిం చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మాయమాటలు నమ్మారు గాని ఇప్పుడు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదన్నారు.

# జాబ్ క్యాలెండర్ పెద్ద మోసం

- 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక మోసాలు జరుగుతున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏడాదిలో ఇస్తామన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్-1 కింద 503 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే.. దాన్ని రద్దు చేసి కొత్తగా 60 పోస్టులు కలిపి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు. దాన్ని కొత్త నోటిఫికేషన్ అంటున్నారు. 50 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తమన్నాడు. తాము 5,089 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే దాన్ని కూడా రద్దు చేశారు. అయితే 50 వేల ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తదని అనుకుంటే.. 5,089 పోస్టులకు అదనంగా మరో 5913 కలిపి 11 వేల ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చిందేమీ లేదు. ఇవ్వకపోగా 2 లక్షల ఉద్యోగాల మాట తుంగలో తొక్కారు. జాబ్ క్యాలెండర్ అతిగతి లేదు. 4 వేల నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క పచ్చి అబద్ధం చెప్పారు అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు రూపాయి కూడా ఫీజు తీసుకోనని రేవంత్ అన్నాడు. టెట్ ఫీజును 400 నుంచి 2 వేలు చేశాడు. ఇది వాస్తవం. ఇంకో దారుణం ఏంటంటే.. మేం కష్టపడి పరిశ్రమలు తెస్తే..వాటిని రేవంత్ పాతరేస్తున్నాడు. ఫార్మా సిటీ పేరిట 12 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ పెట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 లక్షల ఉద్యోగాల సృష్టికి రంగంమంతా సిద్ధం చేస్తే దానిని కూడా రేవంత్ రద్దు చేశారు. ఫార్మా సిటీని పక్కనపెట్టి.. రియల్ ఎస్టేట్ చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# జూపల్లివి హత్యా రాజకీయాలు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు హత్యా రాజకీయాలు చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజే జూపల్లి అనుచరులు, బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. గంట్రావుపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు, ఆర్మీ జవాన్ మల్లేష్ యాదమ్న కాంగ్రెస్ నేతలు హత్య చేశారు. పానగల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మీద డీజిల్ పోసి దాడి చేశారు. జొన్నలబొగుడ అనే గ్రామంలో సర్పంచ్ రవి నాయక్ ఇంటిపై దాడి చేశారు. సాతాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గుజ్జుల పరమేశ్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేశారు. పరమేశ్ సోదరుడికి కానిస్టేబుల్ ఉద్యోగం వస్తే ఆ ఉద్యోగం పోవాలని ఎఫ్ఐఆర్లో అతని పేరు నమోదు చేయించారు. చిన్న కార్పముల అనే గ్రామంలో దళిత యువకులపై కాంగ్రెస్ వాళ్లు దాడి చేశారు. జగదీష్ రెడ్డి అనే బీఆర్ఎస్ కార్యకర్త తన భార్యతో పొలంలో ఉండగా కాంగ్రెస్ కార్యకర్తలు, జూపల్లి అనుచరులు దాడి చేశారని ఆర్ఎస్పీ గుర్తు చేశారు. కుడికిళ్ల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త మూర్తిని ఘోరంగా కొట్టారు.. దీని మీద ఇంతవరకు పోలీస్ యాక్షన్ లేదు. కుడికిళ్ల గ్రామంలో లక్ష్మణ్ రావు అనే వ్యక్తి మీద దొంగ కేసులు పెట్టి 15 రోజులు జైల్లో పెట్టారు. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నేత రామచంద్ర యాదవ్ పొలంలోకి కాంగ్రెస్ వాళ్లు వెళ్లి కొట్టి తిరిగి రామచంద్ర యాదవ్పైనే తప్పుడు కేసులు పెట్టారు. బుల్డోజర్ సంస్కృతి తెలంగాణకు తెచ్చిన గొప్ప మంత్రి జూపల్లి కృష్ణారావు.. కొల్లాపూర్ పట్టణంలో ఆయనకు ఓటు వేయలేదని ఒక పాస్టర్ ఇల్లును కూలగొట్టిన నీచమైన సంస్కృతి జూపల్లి కృష్ణారావుది. సింగోటంలో బీఆర్ఎస్ నేత భరత్ను ఎస్ఐ నాలుగు రోజులు జైల్లో పెట్టి ఘోరంగా కొట్టాడు. చింతలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులపై 9 కేసులు పెట్టారు. పోలీసులు జూపల్లి చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## త్వరలో మంత్రి వర్గ విస్తరణ

- పంచాయతీ ఎన్నికలకు ముందే నామినేటెడ్ పదవుల భర్తీ
- అధిష్టానం నుంచి అనుమతి తీసుకున్న రేవంత్
- క్యాబినెట్‌లో12 మంది..మరో 6గురికి ఛాన్స్
- ఆశావహుల్లో పెరిగిపోతున్న ఆందోళన
- జూన్ 4తరువాత ముహూర్తం ఫిక్స్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. చాలా రోజులుగా ఆశావాహులు నిరీక్షిస్తున్న మంత్రివర్గ విస్తరణ పైన అడుగులు పడుతున్నాయి. జూలై, ఆగస్టులోనే పంచాయితీ ఎన్నికల నిర్వహణ దిశగా కసరత్తు జరుగుతోంది. దీంతో, తన మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెల్లడి తరువాత తన మంత్రివర్గ విస్తరణకు వీలుగా రేవంత్ హైకమాండ్ అనుమతి తీసుకున్నట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణ .పంచాయితీ ఎన్నికలకు ముందే మంత్రివర్గ విస్తరణ ..నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. జూన్ ద్వితీయార్థంలో మంత్రివర్గ విస్తరణ ఉండే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్ లో సీఎంతో సహా 12 మంది ఉన్నారు. మరో ఆరుగురికి ఛాన్స్ ఉంది.ప్రస్తత కేబినెట్ లోహైదరాబాద్ నుంచి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేలు ఎవరు లేరు. బీఆర్ఎస్ నుంచి ఎవరైనా వస్తే వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. లోక్సభ ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా పదవులు ఉంటాయని గతంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు చెప్పుకొచ్చారు. కొత్తగా ఛాన్స్ ఆశిస్తున్న వారిలో రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహనడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఈ రేసులో ఉన్నారు. నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలకు ఈ సారి మంత్రివర్గంలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. ఆదిలాబాద్ నుంచి గడ్డం వినోద్, వివేక్ సోదరుల మధ్యే మంత్రి పదవికి పోటీ నెలకొంది. ఇద్దరూ ఢిల్లీలో అగ్రనేతలను కలిసినట్లు తెలుస్తోంది. తనకు అవకాశం ఇస్తారని వివేక్ ధీమాతో ఉన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు కూడా ప్రయత్నిస్తున్నారు. కీలకమైన హోం శాఖ ఎవరికైనా అప్పగిస్తారా లేక ముఖ్యమంత్రి రేవంతడ్డి వద్దనే ఉంచుకుంటారా అనే చర్చ కూడా సాగుతోంది. క్యాబినెట్ లోకి యువ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు ఛాన్స్ ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు ఢిల్లీ పెద్దల నుండి హామీ దక్కినట్లు సమాచారం. యువకులకు మంత్రివర్గంలో పీట వేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కేసి వేణుగోపాల్ నుండి మైనంపల్లి రోహిత్ కు ఫోన్ వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. మంత్రి వర్గంలో చోటు లభిస్తే అతిపిన్న వయస్కుడిగా రోహిత్ రికార్డ్ సృష్టించనున్నారు. ఈ క్రమంలోనే వందకుపైగా ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా, ముఖ్యమంత్రి రేవంతడ్డి కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.

## తెలంగాణ పీసీసీ పీఠంపై సీతక్క

- ఆదివాసి మహిళకు తొలిసారి ఇచ్చే యోచన
- ఏఐసీసీకి సీతక్క పేరు సిఫారసు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః లోక్ సభ ఎన్నికల తర్వాత తెలంగాణ పీసీసీ అధ్యక్షులుగా కొత్త వారిని నియమిస్తారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పీసీసీ పీఠం తనకే ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా పట్టుబడుతున్నాడు. తన భార్యకు ఖమ్మం ఎంపీ సీటు ఇవ్వని నేపథ్యంలో పీసీసీ అయినా ఇవ్వాలని ఆయన కోరుతున్నాడు. అధిష్టానం పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ఆయన ఒడిశా, యూపీ రాయ్ బరేలిలో ప్రచారం చేసిన భట్టి పట్టుబట్టి పంజాబ్ లోని ఫరీద్ కోట్ లోక్ సభ స్థానం పరిశీలకుడిగా అక్కడ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాడు. అయితే భట్టికి పోటీగా సీఎం రేవంత్ వర్గం మహేష్ కుమార్ గౌడ్ పేరును తెరమీదకు తెచ్చింది. ముఖ్యమంత్రి స్థానంలో ఓసీ, ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ లుగా ఎస్సీలు ఉన్నందున పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తే సముచితంగా ఉంటుందన్న వాదన తీసుకువచ్చారు.

అయితే బీసీ సామాజిక వర్గం నుండి మధు యాష్కీ గౌడ్ ఈ పదవిని ఆశిస్తున్నాడు. ఇక వీరితో పాటు అలంపూర్ ఎమ్మెల్యేగా ఓడిపోయి నాగర్ కర్నూలు ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కూడా పీసీసీ పీఠం మీద కన్నేశాడు. అటు శాసనసభ టికెట్, ఇటు శాసనమండలి పదవి, తాజాగా లోక్ సభ టికెట్ దక్కని అద్దంకి దయాకర్ కూడా పీసీసీ పీఠాన్ని ఆశిస్తుండగా, సంగారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన జగ్గారెడ్డి కూడా ఈ పదవి కోసం తహతహలాడుతున్నాడు.

అయితే తన వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు పోటీగా అదే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పోటీగా వస్తున్న నేపథ్యంలో ప్లాన్ బీ కింద మంత్రి సీతక్క పేరును రేవంత్ వర్గం తెరమీదకు తెచ్చింది. ఆదివాసి మహిళకు తొలిసారి ఇచ్చినట్లు అవుతుందని ఈ మేరకు ఏఐసీసీకి సీతక్క పేరును సిఫారసు చేయనున్నట్లు తెలుస్తుంది. ఎట్టి పరిస్థితులలో పాలన పగ్గాలు, పార్టీ పగ్గాలు తమ చేతులలోనే ఉండాలన్న ఉద్దేశంతో రేవంత్ వర్గం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తుంది. మరి ఎవరి ఎత్తులు ఫలిస్తాయో వేచిచూడాలి.

# రేవంత్‌కు నిలదీత తప్పదా..?

- జూన్ 4తో ముగియనున్న ఎన్నికల కోడ్
- పథకాల అమలుపై ఇప్పటికే ప్రతిపక్షాల రాద్ధాంతం
- ఇకపై జవాబు చెప్పాల్సిందే



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః మన దేశంలో కేంద్రంలో అయినా, ఏ రాష్ట్రంలో అయినా కొత్తగా ప్రభుత్వాలు ఏర్పడిన ఆరు నెలల కాలాన్ని హనీ మూన్ కాలంగా పిలుస్తారు. ఇలానే వ్యవహరించాలనే నిబంధన ఏమీ లేకున్నా.. ఇదొక అన్ రికార్డెడ్ సంప్రదాయంగా వస్తోంది. గత ప్రభుత్వాలు చేసిన పొరపాట్లు, తప్పులను సరిదిద్దడం, తమదైన పాలనా విధానాలను అనుసరించేందుకు కొంత సమయం ఇవ్వడం దీని వెనుక ఉన్న ఉద్దేశం. ఆరు నెలల పీరియడ్ లో ప్రతిపక్షాలు, వ్యతిరేక మీడియా కూడా కొత్త ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శించే పనిచేయవు. ఏదైనా సీరియస్ అంశం అయితే తప్ప చాలావరకు సౌమ్యంగానే వ్యవహరిస్తాయి. ఆ తర్వాత నుంచి నిలదీతలు మొదలుపెడతాయి. జూన్ 7తో హనీమూన్ ముగుస్తోంది.. తెలంగాణలో దాదాపు పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తెరదించుతూ గత ఏడాది డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. సీఎంగా రేవంత్ రెడ్డికి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ జూన్ 7వ తేదీతో రేవంత్ సర్కారుకు ఆరు నెలల హనీమూన్ పిరియడ్ ముగియనుంది. కాగా, తొలి వంద రోజుల పాలన అనంతరం తెలంగాణలో లోక్ సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ కోడ్ జూన్ 4 వరకు కొనసాగనుంది. మరోవైపు ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. రేవంత్ సర్కారు హనీమూన్ కాలం ముగియడంతోనే విపక్షం నుంచి నిలదీత మొదలైంది. మొన్నటివరకు రైతు రుణమాఫీపై ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి సవాళ్లు విసిరింది. దీంతో ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తానని సీఎం పదేపదే ప్రమాణం చేస్తున్నారు.

ఇక తాజాగా వడ్లకు రూ.500 బోనస్ వ్యవహారం తెరపైకి వచ్చింది. సన్న బియ్యానికే రూ.500 బోనస్ ఇస్తామనే తరహాలో ప్రభుత్వం నుంచి సంకేతాలు రావడంతో బీఆర్ఎస్ నిరసనలకు దిగింది. దీంతో రేవంత్ ప్రభుత్వం తగిన వివరణ ఇచ్చింది. దొడ్డు బియ్యానికీ మద్దతు ధర ఇస్తామని స్పష్టం చేసింది. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన డయాగ్నస్టిక్ హబ్ లు చాలా జిల్లాల్లో పనిచేయడం లేదు. దీనిపై ఆరోగ్య శాఖ మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. నియామకాలపైనా.. రేవంత్ ప్రభుత్వం తాము 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు గట్టిగా చెప్పుకొంటోంది. అయితే, ఇవన్నీ తమ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన నియమాకాలు అని బీఆర్ఎస్ చెబుతోంది. అసలు కాంగ్రెస్ సర్కారు నోటిఫికేషన్లు ఇచ్చిందే లేదని.. మరి నియామకాలు ఎలా చేపడుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశిస్తున్నారు. మొత్తానికి రేవంత్ సర్కారు హనీమూన్ పీరియడ్ ముగింపునకు వస్తున్నకొద్దీ విపక్ష గళం గట్టిగా వినిపిస్తోంది

## బీసీల మద్దతు తీన్మార్ మల్లన్నకే


- నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి ఆయనకే ఉంది
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్ట బద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీసీల సంపూర్ణ మద్దతు మల్లన్న కు ఉంటుంది అని ప్రకటించారు. శనివారం విద్యానగర్ లో బీసీ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, గొరిగె మల్లేష్ యాదవ్, రాజ్కుమార్ తదితర నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒక బీసీ నాయకుడు,బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడు మల్లన్న కాబట్టి ఇలాంటి నాయకులను గెలిపించుకుంటే విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుంది.అన్ని అన్ని రాజకీయ పార్టీలను ప్రశ్నించే ధైర్యం ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్న కాబట్టి విద్యావంతులు మేధావులు అందరూ ఆలోచించి మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## జగ్గన్న ఆరాటం.. పదవుల కోసమేనా?

- అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఒంటెత్తు పోకడలు
- తొలినాళ్లలో రేవంత్‌ను ధిక్కరించిన స్వరం
- ఇప్పుడు ఆకాశానికి ఎత్తి పొగుడుతున్న జగ్గన్న
- పార్టీలో చర్చనీయాంశంగా మారిన వైనం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రాజకీయాల్లో ఉన్న నాయకులు ఎవరినీ ఊరికేనే పొగడరు. మరీ ముఖ్యంగా ఎన్నికలకు ముందు.. తర్వాత కూడా.. మార్పు కనిపిస్తే.. సదరు నేతల్లో ఏదో ఆశ ఉండనే ఉంటుంది. ఇప్పుడు ఇదే మాట.. తెలంగాణ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గురించి రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డికి తొలినాళ్లలో కాంగ్రెస్ పగ్గాలు ఇవ్వడాన్ని వ్యతిరేకించిన వారిలో జగ్గారెడ్డి ఉన్నారు. ఆయన అప్పట్లో సంచలన వ్యాఖ్యలు కూడా చేశారు. తర్వాత అధిష్టానం తలంటడంతో సర్దుకు పోయారు. ఇక, ఎన్నికల సమయంలోనూ ఆయన ఒంటెత్తు పోకడలు పోయారు. తన నియోజకవర్గంలో తనే ప్రచారం చేసుకుంటానని ప్రకటించారు. దీంతో జగ్గారెడ్డి బలమైన ప్రచారంలో వెనుకబడి.. ఓడిపోయారు. ఇక, అప్పటి నుంచి ఆయనకు పార్టీలోనూ నెమ్మదిగా ప్రాధా న్యం తగ్గడం ప్రారంభమైంది. దీనిని గమనించిన జగ్గన్న వెంటనే సీఎం రేవంత్ను ఆకాశానికి ఎత్తేయడం ప్రారంభించారు. రేవంత్ సరైన నాయకుడని.. కేసీఆర్ను నిలువరించారని ఇలా.. పదే పదే చెబుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ సంగారెడ్డిలో బాగానే ప్రచారం చేసి.. ఆ వీడియోలు.. ఫొటోలు ప్రధాన మీడియాలో వచ్చేలా చూసుకున్నారు. మొత్తానికి రేవంత్ కళ్లలో పడేందుకు బాగానే కష్టపడ్డారని టాక్. ఇక, ఇప్పుడు మరోసారి రేవంత్ను ఆకాశానికి ఎత్తేశారు. మరో ఐదేళ్లు రేవంత్కు ఎలాంటి ఢోకా లేదని.. వ్యాఖ్యానించారు. వాస్తవానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్న జగ్గారెడ్డి.. ఇలా వ్యాఖ్యానించడం.. అందరినీ ఆశ్చర్యానికి గురి చేసినా.. ఆయన చాలా వ్యూహాత్మకంగానే ఈ వ్యాఖ్యలు చేశారని అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం అధికారిక పదవి అంటూ ఏమీ లేని నేపథ్యంలో వాటి కోసమే.. జగ్గారెడ్డి ప్రయత్నిస్తున్నారని.. ఈ క్రమంలోనే రేవంత్ను ఆకాశానికి ఎత్తేస్తున్నారని చెబుతున్నారు. "ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రిని ఏమీ చేయలేరు. బీజేపీ నేతలు ప్రభుత్వాలను పడగొట్టడంలో ప్రొఫెసర్లు" అని అనడం వెనుక.. పక్కాగా ఆయన కాకా పడుతున్నారని చెబుతున్నారు.

సూర్య
features@suryaa.com




# కలర్స్


LIFE IS A RAINBOW



## హైదరాబాద్‌కు మరో మణిహారం

### హైటెక్ సిటీ తరహాలో ఏఐ సిటీ స్కిల్ యూనివర్సిటీ

### జూలైలో శంకుస్థాపన • ప్రపంచ ఏఐ రాజధానిగా హైదరాబాద్




కృత్రిమ మేధస్సు పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి హైదరాబాద్‌లో ఓఆర్ఆర్‌తో పాటు 200 ఎకరాల్లో ఏఐ సిటీ విస్తరించనుంది. రాష్ట్రంలోనే తొలి స్కిల్ యూనివర్శిటీని కూడా ఇదే స్థలంలో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా ఉంది. పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసే ఏఐ సిటీ కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) అధికారులు మహేశ్వరం, శేరి లింగంపల్లి, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం మండలాల్లో 200 ఎకరాల భూమిని గుర్తించారు. హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్‌తో పాటు ఏఐ సిటీ కోసం భూమి కేటాయింపు కోసం వేచి ఉంది. తెలంగాణా ఐఐసి అధికారులు భూమిని గుర్తించినప్పటికీ, జూన్లో జరిగే తదుపరి మంత్రివర్గ సమావేశంలో కేటాయింపు ఆమోదం పొందే అవకాశం ఉంది. రాష్ట్రంలోనే తొలి స్కిల్ యూనివర్శిటీని కూడా ఇదే ప్రదేశంలో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా ఉంది. యూనివర్సిటీ 100 ఎకరాల్లో విస్తరించనుంది.



హైదరాబాద్ నగరం ఏఐ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా బోతున్నది హైటెక్ సిటీ తరహాలో ఏఐ సిటీ పేరిట మరో మణిహారం ఏర్పడనుంది. హైదరాబాద్ టెకీలకు తెలంగాణ ఐటీ శాఖ శుభవార్త వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీలో నేడు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సరికొత్త పుంతలు తొక్కుతోంది. దీంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారి జులై నెలలో హైదరాబాద్ నగరంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహించనున్నారు. – ఏఐ సదస్సు నిర్వహించడమే కాకుండా మన హైటెక్ సిటీ తరహాలో మరో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సిటీ ని మన హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ నిర్ణయించింది. – ఏఐ సిటీని మొదట ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలో నిర్మించాలని యోగి సర్కారు ఆలోచన చేసింది. ఆ తర్వాత రేవంత్ సర్కారు తెలంగాణలోని 200 ఎకరాల్లో హైటెక్ సిటీ తరహాలో ఏఐ సిటీని నిర్మించాలని నిర్ణయించింది. – ఏఐ సిటీనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే తొలి స్కిల్ యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ తొలి స్కిల్ యూనివర్శిటీని కూడా ఏఐసిటీకి సమీపంలోనే 100 ఎకరాల్లో ఏర్పాటుకు ఐటీ శాఖ ప్రణాళిక రూపొందిస్తోంది.

**ఏఐ సిటీ కోసం భూమి ప్రతిపాదనలు :** ఏఐ సిటీ ఏర్పాటు కోసం హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం, సెరిలింగంపల్లి, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి 200 ఎకరాల భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. ఏఐసిటీతో పాటు హైదరాబాద్లోనే 100 ఎకరాల్లో తొలి స్కిల్ యూనివర్శిటీ కూడా ఏర్పాటుకు ప్రతిపాదనలను తుది ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. కోడ్ ముగియగానే భూ కేటాయింపులు జూన్నెలలో ఎన్నికల కోడ్ ముగియగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులకు భూమిని కేటాయించాలని యోచిస్తోంది. జూన్నెలలో జరిగే తదుపరి మంత్రివర్గ సమావేశంలో



భూకేటాయింపులకు ఆమోదం లభించే అవకాశం ఉంది. భూమి కేటాయించగానే ఏఐ సిటీకి, స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని అధికారిక వర్గాలు తెలిపాయి.

**ఏఐ రాజధానిగా హైదరాబాద్: ఐటీశాఖ మంత్రి డి శ్రీధర్ బాబు :**

ఏఐ సిటీ,స్కిల్ యూనివర్శిటీల కోసం భూమిని కేటాయించి, జూన్ నెలలో ప్రాజెక్టు పనులు చేపడతామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐ సిటీ స్థాపనతో హైదరాబాద్ నగరం భారతదేశపు ఏఐ రాజధానిగా అవతరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ ఫెసిలిటీ మేనేజర్ కౌన్సిల్ నిర్వహించిన సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. ఏఐ సిటీ రాకతో హైదరాబాద్ నగరం రూపురేఖలే మారతాయని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన డి సురేందర్ రెడ్డి చెప్పారు. ఏఐసిటీ రాకతో యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని సీనియర్ టెకీ డి నరేష్ వివరించారు.

**స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుకు సన్నాహాలు :**

ఏఐ సిటీతోపాటు స్కిల్ విశ్వవిద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి డి శ్రీధర్ బాబు చెప్పారు. ఉన్నత విద్య, కార్మిక, ఐటీ, సాంకేతిక విభాగాల అధికారులు నైపుణ్య విశ్వవిద్యాలయాల పనితీరును అధ్యయనం చేసేందుకు వివిధ రాష్ట్రాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య విశ్వవిద్యాలయాల పనితీరుపై అధ్యయనం చేయాలని, తెలంగాణలో నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఈ రాష్ట్రాల నుంచి ఉత్తమ విధానాలను అనుసరించాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

**ఉత్తరప్రదేశ్ ప్రయోగం...లక్నోలో 40 ఎకరాల్లో ఏఐ సిటీ :** దేశంలోనే మొదటిసారి లక్నో నగరంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 40 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటుకు యూపీ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రూపకల్పన చేసింది. దీని అభివృద్ధి , నిర్వహణ కోసం యోగి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఏఐ సిటీలోనే విలాసవంతమైన హౌసింగ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని ఏఐ సిటీ నోడల్ ఏజెన్సీ అయిన యూపీ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయించింది. లక్నోలో భారతదేశపు మొదటి ఏఐ నగరాన్ని నిర్మించే ప్రణాళికలతో యూపీ సర్కారు ఒక అడుగు ముందుకు వేసింది.

**విస్తరించనున్న ఏఐ రంగం :** ఏఐ మార్కెట్ 2024 నుంచి 2030 వరకు 37.3 శాతం వార్షిక వృాఎద్ధి రేటుతో విస్తరిస్తుందని అంచనా టెకీలు అంచనా వేశారు. లక్నో నగరంలో ఏఐ స్టార్టప్ లకు మద్ధతు ఇవ్వాలని నిర్ణయించారు. అత్యాధునిక సాంకేతికత, పరిశోధనా కేంద్రాలు,విద్యాసంస్థలను ఏకీకృాఎతం చేయడం ద్వారా ఏఐ నగరాన్ని వృద్ధి చేయాలని యూపీ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయించింది. ఏఐ నగరాన్ని అభివృద్ధి చేయడానికి, నిర్వహించడానికి రియల్ ఎస్టేట్ డెవలపర్ను యూపీ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ సిటీలో ఇంక్యుబేటర్లు, స్టార్ట్-అప్‌లు, కార్పొరేట్ల కోసం గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్‌తో కూడిన టవర్ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. లక్నోలో ఐఐఎం, త్రిపుల్ ఐటీ, బీబీడీయూ, అమిటీ వంటి ప్రఖ్యాత విద్యాసంస్థలున్న నేపథ్యంలో ఏఐసిటీని కూడా ఇక్కడే అభివృాఎద్ధి చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి రాష్ట్రంలో 1990 వరకు హైదరాబాద్ అంటేనే ఛార్మినార్, గోల్కొండ వంటి చారిత్రాత్మక కట్టడాలు గుర్తుకు వచ్చాయి. ఆ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చంద్రబాబు హయాంలో ఐటీకి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రత్యేక సిటీ రూపాంతరం చెందింది. దాన్ని సైబరాబాద్‌గా పిలవడం మొదలు పెట్టారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని అదే స్థాయిలో అభివృద్ధి చేస్తూ వచ్చారు. ఇలా హైదరాబాద్‌లో మరో సరికొత్త నగరం ఆవిష్కృత మవ్వ బోతోంది.. అదే కృత్రిమ మేథ నగరం. మరిన్ని వివరాలలోకి వెళితే...



**సైబరాబాద్ విస్తరిస్తూనే ఉంది :**

మారుతున్న టెక్నాలజీతోపాటు నగర పరిధి కూడా మారాల్సి వచ్చింది. అందుకే దీన్ని మరింతగా విస్తరించి సరికొత్త నగరాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించినట్టు గవర్నర్ తన ప్రసంగంలో తెలియజేశారు కూడా. ప్రభుత్వం కొత్త సాంకేతికతను ముఖ్యంగా కృత్రిమ మేధా శక్తిని వినియో గించుకోవాలని దృఢ నిశ్చయంతో ఉంది. ప్రపంచ అగ్రగామి సంస్థలు, అలాగే జాతీయ సాంకేతిక కంపెనీలను తమ కృత్రిమ మేధా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆహ్వానించడం ద్వారా దేశంలోనే హైదరాబాద్‌ను, తెలంగాణను కృత్రిమ మేధస్సుకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. మా ప్రభుత్వం కృత్రిమ మేధా సిటీని 50-100 ఎకరాల్లో ఏర్పాటు చేస్తుంది. నేడు మన సమాజంలో డిజిటల్ అనుసరణ శరవేగంగా జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం డిజిటల్ అవకాశాల నుంచి పూర్తిగా ప్రయోజనం పొందడమే కాకుండా కొత్త సాంకేతికతలలో దేశంలోనే అగ్రగామిగా ఎదగవలసిన అవసరం ఉంది. ఇంటర్నెట్‌ను ఒక ప్రాథమిక హక్కుగా ప్రవేశ పెట్టడం అనేది, మా ప్రభుత్వం చేపట్టబోయే ముఖ్యమైన కార్యక్రమాల్లో ఒకటి. కేవలం డిజిటల్ మౌలిక సదుపాయాలను సృసృష్టించడమే కాకుండా సమాజంలోని అనని వర్గాలకు కనీస ధరలకే అందుబాటులోకి తేవడంపై దృష్టి పెట్టబోతున్నాం. ప్రతి కుటుంబం వేగవంతమైన డిజిటల్ అనుసరణ అవకాశాల ద్వారా వచ్చే ప్రయోజనం పొందేందుకు ఒక సార్వజనీన సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది



**ప్రపంచ ఏఐ రాజధానిగా చేస్తాం: శ్రీధర్‌బాబు..**

తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గ్రీన్ యాన్యువల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ పదో సమ్మిట్-2024 నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... ఐటీ పరిశ్రమలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం. హైదరాబాద్‌ను ఏఐ నగరంగా, ప్రపంచ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దుతాం. జులైలో అంతర్జాతీయ ఏఐ సదస్సును నగరంలోనే నిర్వహిస్తాం. అందులో సంబంధిత రంగానికి చెందిన అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారు. హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి స్కిల్ యూనివర్సిటీని సైతం స్థాపిస్తాం. దీనికి మేధావుల నుంచి సూచనలను ఆహ్వానించాం. వర్సిటీకి సంబంధించిన విధివిధానాలు రూపొందిస్తాం. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో సమూల మార్పులు చేసేందుకే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సీఎం రేవంతడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారు అని వివరించారు.



**జూలైలో శంకుస్థాపన :**

జులైలో జరగనున్న గోలాబ్ ఏఐ సమ్మిట్‌కు ముందు హైదరాబాద్‌లో ఓఆర్ఆర్‌తో పాటు ప్రతిపాదిత ఏఐ సిటీ అండ్ స్కిల్ యూనివర్శిటీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని కూడా భావిస్తున్నారు. గతంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కూడా లక్నోలో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది లక్నోలో కేవలం 40 ఎకరాల స్థలంలో నిర్మిస్తుండగా హైదరాబాద్‌లో ప్రతిపాదిత ఏఐ సిటీ ఓఆర్ఆర్ వెంట 200 ఎకరాల స్థలంలో ఉండబోతోంది . లక్నోలోని ఏఔ సిటీ 2030లో పూర్తవుతుందని భావిస్తున్నారు, అయితే ఓఆర్ఆర్ సమీపంలో ఏఐ సిటీని 2028లో పూర్తి చేయాలనే లక్ష్యం ఉంది. హైదరాబాద్‌ను ఏఐ క్యాపిటా ఆఫ్ ఇండియాగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181.**

## ఇంపాక్ట్ ప్లేయర్‌ను బరిలోకి దించడం కలిసొచ్చింది

లెఫ్టార్మ్ స్పిన్నర్ షెహ్బాజ్ అహ్మద్ను ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దించడమే తమ విజయానికి కలిసొచ్చిందని సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. షెహ్బాజ్ను ఆడించడం తమ కోచ్ డానియల్ వెటోరి నిర్ణయమన్నాడు. షెహ్బాజ్తో పాటు అభిషేక్ శర్మ సూపర్ బౌలింగ్తో సత్తా చాటారని కొనియాడాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో శుక్రవారం జరిగిన క్వాలిఫయర్-2లో సన్రైజర్స్ హైదరాబాద్ 36 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఫైనల్ చేరిన సన్రైజర్స్ హైదరాబాద్.. టైటిల్కు అడుగు దూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన ప్యాట్ కమిన్స్.. తమ స్పిన్నర్ల అసాధారణ ప్రదర్శనే గెలిచేలా చేసిందన్నాడు. 'ఈ సీజన్లో మా కుర్రాళ్లు అదరగొట్టారు. ఈ సీజన్ ప్రారంభంలో ఫైనల్ చేరాలని మేం పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకున్నాం. మా బ్యాటింగే మా బలమని మాకు తెలుసు. జట్టులో ఉన్న సీనియర్ ఆటగాళ్లను కూడా మేం తక్కువ అంచనా వేయలేదు. టైటిల్ గెలవడం భువీ, నట్టూ, ఉనాద్కత్ డ్రీమ్. దాంతో నా పని మరింత సులువు అయ్యింది. షెహ్బాజ్ను ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడించే నిర్ణయం మా కోచ్ డానియల్ వెటోరిదే. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన అతను మరో లెఫ్టార్మ్ స్పిన్నర్ కావాలనుకున్నాడు. అభిషేక్ శర్మ ప్రదర్శన మాత్రం మాకు సర్ప్రైజ్. కుడిచేతి ఆటగాళ్లను ఇబ్బంది పెట్టేందుకు అతన్ని బరిలోకి దించాం. అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ వికెట్పై 170 పరుగుల లక్ష్యం చేధించడం చాలా కష్టం. కొన్ని వికెట్లు తీస్తే మ్యాచ్పై పట్టు సాధించవచ్చని ముందే అనుకున్నాం. పిచ్ పరిస్థితుల గురించి నేను పెద్దగా పట్టించుకోను. ప్రతీ వారం పరిస్థితులు మారుతూనే ఉంటాయి. మా లక్ష్యానికి అడుగు దూరంలో ఉన్నాం. ఆ మ్యాచ్లో కూడా విజయాన్ని అందుకుంటామని ఆశిస్తున్నా 'అని కమిన్స్ చెప్పుకొచ్చాడు.




# భారత్‌కు స్వర్ణం




### మెరిసిన తెలుగమ్మాయి

ఆర్చరీ ప్రపంచకప్ రెండో స్టేజ్లో భారత్ సత్తాచాటుతోంది. శనివారం రెండు పతకాలు సాధించింది. ఉమెన్స్ కాంపౌండ్ టీమ్ విభాగంలో ఓ స్వర్ణం, మిక్సడ్ టీమ్ విభాగంలో ఓ రజతంతో హోరెత్తించింది. ఈ రెండు పతాకాల విజేత జట్టులో తెలుగు అమ్మాయి జ్యోతి సురేఖ ఉండటం విశేషం. కాంపౌండ్ మహిళల జట్టు విభాగంలో భారత త్రయం జ్యోతి సురేఖ, ప్రణీత్ కౌర్, అదితి స్వామి ఆరు పాయింట్ల తేడాతో పసిడి గెలిచారు. టర్కీకి చెందిన హజల్ బురన్, ఐసె బెరా సుజర్, బేగం యువానా టీమ్పై ప్రపంచ నంబర్ వన్ అయిన భారత జట్టు ఆది నుంచి ఆధిపత్యం చెలాయించింది. ఒక సెట్టు కూడా వదలకుండా 232-226 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ప్రపంచకప్లో భారత త్రయం జ్యోతి, ప్రణీత్, అదితికి ఇది మూడో స్వర్ణం. గత రెండు సార్లు విజయం సాధించిన జ్యోతి టీమ్ ఈసారి విజయ ఢంకా మోగించి గోల్డ్ మెడల్స్ హ్యాట్రిక్ సాధించింది. గతేడాది పారిస్లో జరిగిన నాలుగో దశ పోటీలో, గత నెలలో షాంఘై వేదికగా జరిగిన స్టేజ్-1లో జ్యోతీ జట్టు స్వర్ణాలు సాధించిన విషయం తెలిసిందే. మరోవైపు మిక్స్డ్ టీమ్ విభాగంలో భారత ద్వయం జ్యోతి సురేఖ-ప్రియాన్ష్ రెండు పాయింట్లతో స్వర్ణాన్ని కోల్పోయారు. యూఎస్ఏకు చెందిన ఒలివియా డీన్, సాయర్ జోడీ 155-153 పాయింట్ల తేడాతో గెలిచారు.

ఓపెనింగ్ రౌండ్లో ఆధిక్యం కోల్పోవడం జ్యోతి ద్వయంపై ప్రభావం చూపించింది. లేదంటే జ్యోతి సురేఖ ఖాతాలో శనివారం రెండు స్వర్ణాలు ఉండేవి. ఆర్చరీ ప్రపంచకప్-2024 నాలుగు అంచెల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. చైనాలో షాంఘై వేదికగా స్టేజ్-1 పోటీలు జరిగాయి. ప్రస్తుతం దక్షిణకొరియాలోని యెచియాన్ వేదికగా స్టేజ్-2 పోటీలు జరుగుతున్నాయి. జూన్లో టర్కీలో స్టేజ్-3 నిర్వహిస్తారు. ఈ మూడంచెల్లో క్వాలిఫై అయిన ఆర్చర్లు మెక్సికోలో జరిగే చివరి స్టేజ్ పోటీలకు అర్హత సాధిస్తారు. కాగా, ఈ ప్రపంచకప్లో భారత్ ఆరు స్వర్ణాలు, మూడు రజతాలు, ఓ కాంస్యం సాధించింది.


# అమెరికాకు టీమిండియా

### ఐపీఎల్ ఫైనల్ తర్వాత వెళ్లనున్న యశస్వీ జైస్వాల్, యుజువేంద్ర చాహల్, సంజు శాంసన్, అవేవ్ ఖాన్, రింకూ సింగ్

మరో వారం రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభంకానుంది. ఈ మహా సమరానికి అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే ప్రపంచకప్ను తృుటిలో చేజార్చుకున్న భారత్ పొట్టికప్పై కన్నేసింది. ఎట్టిపరిస్థితుల్లో కప్పు సాధించి విశ్వవిజేతగా నిలవాలని టీమిండియా కసితో ఉంది. ఈ నేపథ్యంలో అమెరికాలోని పరిస్థితులకు అలవాటు పడటానికి ఇవాళే భారత ఆటగాళ్లు పయనమవుతున్నారు. అయితే ఎంపికైన ప్లేయర్లు అందరూ ఒకేసారి యూఎస్ఏకు వెళ్లట్లేదు. రెండు బ్యాచ్లుగా అగ్రరాజ్యానికి వెళ్తున్నారు. తొలి బ్యాచ్లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ తదితరులు ఇవాళ విమానం ఎక్కనున్నారు. అయిదుగురు ఆటగాళ్లు మినహా మిగిలిన అందరూ కలిసి ముంబై విమానశ్రయం నుంచి బయలుదేరనున్నారు. రెండో బ్యాచ్లో ఉన్న యశస్వీ జైస్వాల్, యుజువేంద్ర చాహల్, సంజు శాంసన్, అవేవ్ ఖాన్, రింకూ సింగ్ ఐపీఎల్ ఫైనల్ ముగిసిన తర్వాత బయలుదేరుతారు. ఈ అయిదుగురు కూడా టీమిండియాతో కలిసి శనివారమే వెళ్లాల్సి ఉంది. కానీ క్వాలిఫయిర్-2కు అర్హత సాధించిన జట్లలో ఈ ఆటగాళ్లు ఉండటంతో కాస్త ఆలస్యంగా అమెరికాకు చేరుకుంటారు. అయితే హార్దిక్ పాండ్య ఏ బ్యాచ్తో కలిసి యునైటెడ్ స్టేట్స్కు వెళ్లట్లేదు. హార్దిక్ ఒంటరిగా అమెరికా వెళ్లనున్నాడు. ప్రస్తుతం లండన్లో ఉన్న హార్దిక్ అక్కడ నుంచి నేరుగా యూఎస్ఏకు పయనమవుతాడు.




కోచింగ్ స్టాఫ్ మొదటి బ్యాచ్తోనే వెళ్లనుంది. జూన్ 1న బంగ్లాదేశ్తో భారత్ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. కాగా, మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి పొట్టి ప్రపంచకప్లో 20 దేశాలు పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఈ మొత్తం దేశాలను అయిదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్లుగా విభజించారు. గ్రూప్-ఏ చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్తో పాటు ఐర్లాండ్, కెనడా, యూఎస్ఏ ఉన్నాయి. జూన్ 5న ఐర్లాండ్తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది. జూన్ 9న భారత్-పాక్ మ్యాచ్ జరగనుంది. కాగా, గ్రూప్ స్టేజ్లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8కు క్వాలిఫై అయిన టీమ్ను రెండు గ్రూప్లుగా విభజిస్తారు. గ్రూప్-1, గ్రూప్-2లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్స్కు చేరుకుంటాయి. భారత్ సెమీస్కు చేరుకుంటే జూన్ 27న గయానా వేదికగా మ్యాచ్ నిర్వహిస్తారు. బార్బడోస్ వేదికగా జూన్ 29న ఫైనల్ జరగనుంది. **భారత జట్టు:** రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్




### యువరాజ్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో
## నాణ్యమైన బౌలర్‌గా మారుతున్నా

ఆరేళ్ల తర్వాత సన్రైజర్స్ హైదరాబాద్ తొలిసారిగా ఫైనల్కు అర్హత సాధించింది. చెపాక్ వేదికగా జరిగిన క్వాలిఫయిర్-2లో రాజస్థాన్ రాయల్స్పై 36 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి తుది పోరుకు క్వాలిఫై అయింది. ఆదివారం జరగనున్న టైటిల్ పోరు కోసం కోల్కతా నైట్ రైడర్స్తో తలపడనుంది. అయితే ఎస్ఆర్హెచ్ సాధించిన విజయాల్లో భారత కుర్రాడు అభిషేక్ శర్మ కీలక పాత్ర పోషించాడు. క్వాలిఫయిర్-1 వరకు విధ్వంసకర బ్యాటింగ్తో జట్టుకు సాయపడిన అభిషేక్ క్వాలిఫయిర్-2లో మాత్రం స్పిన్నర్గా సత్తాచాటాడు. తనలో మంచి ఆల్రౌండర్ ఉన్నాడని, తన గురువు యువరాజ్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో నాణ్యమైన బౌలర్గా మారుతున్నాని అభిషేక్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 175 పరుగులు సాధించింది. హెన్రిచ్ క్లాసెన్ (50; 34 బంతుల్లో, 46) అర్ధశతకంతో సత్తాచాటాడు. రాజస్థాన్ బౌలర్లలో అవేశ్ ఖాన్, ట్రెంట్ బౌల్ట్ చెరో మూడు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 139 పరుగులకే పరిమితమైంది. ధ్రువ్ జురెల్ (56; 35 బంతుల్లో,) పోరాడాడు. షాబాజ్ అహ్మద్ మూడు వికెట్లు పడగొట్టాడు.

ఈ మ్యాచ్లో అభిషేక్ బ్యాటుతో విఫలమైనా బంతితో సత్తాచాటాడు. నాలుగు ఓవర్లు వేసి 24 పరుగులే ఇచ్చి కీలక ప్లేయర్లు సంజు శాంసన్, హెట్మెయిర్ను ఔట్ చేశాడు. కాగా, అభిషేక్ తన బౌలింగ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "యువరాజ్ సింగ్తో బౌలింగ్ గురించి చర్చించిన సమయంలో ఆయన ఒకే విషయం చెబుతుండేవాడు. యువీ కంటే నేనే గొప్ప బౌలర్ అవుతానని అని చెబుతుంటాడు. ఆ మాట నా మదిలో ఎప్పుడూ ఉంటుంది. బౌలింగ్తోనూ నేను సత్తాచాటితే యువీ ఎంతో సంతోషిస్తాడన్నాడు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు

### మార్‌క్రమ్‌కు బదులుగా గ్లెన్ ఫిలిప్స్‌ను బరిలోకి దించే ఆలోచనలో మేనేజ్‌మెంట్




ఐపీఎల్ 2024లో ఛాంపియన్గా నిలవడానికి సన్రైజర్స్ హైదరాబాద్ మరో అడుగు దూరంలో నిలిచింది. మరో ఒక్క విజయం సాధిస్తే ఎస్ఆర్హెచ్ విజేతగా నిలుస్తుంది. గత సీజన్లో ఎదురైన గుణపాఠాలను నేర్చుకుని, పొరపాట్లను పునరావృుతం చేయకుండా ఈ సీజన్లో సన్రైజర్స్ ఫైనల్కు దూసుకొచ్చింది. ఐపీఎల్-2024లో మన తెలుగు జట్టు పోరాటం స్టయిలే సెపరేటు. క్రికెట్ ప్రపంచం ఒక్కసారి ఉలిక్కిపడేలా పరాక్రమం చూపించింది. టీ20 ఫార్మాట్ అంటే ఊచకోత కామన్ అని సగటు అభిమానికి అనిపించేలా చేసింది. 11 ఏళ్లుగా బూజు పట్టి ఉన్న ఆర్సీబీ అత్యధిక టీమ్ రికార్డును దుమ్ముదులిపే ప్రదర్శనతో బద్దలుకొట్టింది. ఒక్కసారి కాదు ఏకంగా కొన్నిరోజుల వ్యవధిలోనే చరిత్ర తిరగరాసింది. అయితే ఎస్ఆర్హెచ్ ఫైనల్ తలపడే ప్రత్యర్థి అంత తేలికైనది కాదు. ఓటమిని ఆఖరి వరకు అంగీకరించదు. భీకర హిట్టర్లు, క్వాలిటీ బౌలర్లు కోల్కతా నైట్ రైడర్స్ జట్టులోనూ ఉన్నారు. దీంతో ఫైనల్ పోరు హైవోల్టేజ్ మ్యాచ్గా జరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే కేకేఆర్ను ఓడించడానికి హైదరాబాద్ ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. ప్రత్యర్థి బలాల కంటే తమ బలహీనతలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో భారత యువ హిట్టర్ అబ్దుల్ సమద్పై వేటు వేయాలని మేనేజ్మెంట్ భావిస్తోంది. అబ్దుల్ ఈ సీజన్లో నిరాశపరిచాడు.

క్వాలిఫయిర్-1తో పాటు క్వాలిఫయిర్-2లోనూ విఫలమయ్యాడు. ఫినిషర్గా జట్టుకు ఉపయోగపడతాడని సీజన్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు అబ్దుల్కు అవకాశం ఇచ్చింది. కానీ ఈ యువ బ్యాటర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతని స్థానంలో మరో బ్యాటర్కు అవకాశం ఇవ్వాలని యాజమాన్యం భావిస్తోంది. మరోవైపు ఫైనల్కు ఆతిథ్యం ఇచ్చే చెపాక్ పేస్ కంటే స్పిన్కు ఎక్కువగా అనుకూలిస్తోంది. దీంతో అబ్దుల్ సమద్ స్థానంలో వాషింగ్టన్ సుందర్కు ఛాన్స్ ఇవ్వాలని ఎస్ఆర్హెచ్ భావిస్తోంది. సుందర్ దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో పాటు బంతితోనూ సత్తాచాటగలడు. అయితే పిచ్ను బట్టి ప్లాన్-బి కూడా సిద్ధంగా ఉంచుకోవాలని మేనేజ్మెంట్ భావిస్తుంది. స్పెషలిస్ట్ బ్యాటర్ అబ్దుల్ సమద్ను జట్టులోనే కొనసాగించి మార్క్రమ్కు బదులుగా గ్లెన్ ఫిలిప్స్ను బరిలోకి దించే ఆలోచనతోనూ ఉంది. ఈ సీజన్లో ఫిలిప్స్ ఇప్పటివరకు ఆడలేదు. దీంతో ఫిలిప్స్ గురించి కేకేఆర్ దాదావు ఎలాంటి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయదు. ప్రత్యర్థికి ఊహలకు అందకుండా ఫిలిప్స్ను బరిలోకి దించితే మంచి ఫలితం వస్తుందని ఎస్ఆర్హెచ్ భావిస్తోంది.

సన్రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు (అంచనా) : ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్/మార్క్రమ్, నితీశ్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్/వాషింగ్టన్ సుందర్, షాబాజ్ అహ్మద్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్

### రాజస్థాన్ ఓటమికి
## పేలవ ప్రణాళికలే కారణం : సెహ్వాగ్



రాజస్థాన్ రాయల్స్కు మరోసారి హార్ట్ బ్రేక్ అయ్యింది. వరుసగా 16 సీజన్లను ట్రోఫీ సాధించకుండానే ముగించింది. ఐపీఎల్ ప్రారంభ సీజన్లో ఆర్ఆర్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మరోసారి విజేతగా నిలవలేకపోయింది. అయితే ఐపీఎల్-2024 సీజన్ను ఘనంగా ఆరంభించింది. హాఫ్ సీజన్ ముగిసేసరికి టేబుల్ టాప్లో ఉంది. కానీ లీగ్ దశను పేలవంగా ముగించింది. చివరి అయిదు మ్యాచ్లో ఒక్క విజయం కూడా సాధించలేకపోయింది. అందులో ఓ మ్యాచ్ రద్దు అయ్యింది. అయితే కీలక ఎలిమినేటర్ మ్యాచ్లో ఆర్సీబీపై గెలిచి క్వాలిఫయిర్-2కు చేరుకుంది. కానీ ఈ పోరులో సన్రైజర్స్ హైదరాబాద్ చేతిలో 36 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది. మందకొడి పిచ్పై తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 175 పరుగులు సాధించింది. రాజస్థాన్ ఓటమికి పేలవ ప్రణాళికలే కారణమని మాజీ క్రికెటర్లు వీరేంద్ర సెహ్వాగ్, టామ్ మూడీ అన్నారు. హెట్మెయిర్ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించకపోవడమే రాజస్థాన్ ఓటమికి ప్రధాన కారణమని తెలిపారు. లెఫ్ట్ఆర్మ్ స్పిన్నర్లకు హెట్మెయిర్ కౌంటర్ ఎటాక్ ఇస్తూ బ్యాటింగ్ చేసే వాడని, దీంతో మ్యాచ్ మలుపు తిరిగేదని మాజీలు అభిప్రాయపడ్డారు. "హెట్మెయిర్ను ఆలస్యం బరిలోకి దించడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అతన్ని ముందుగా బ్యాటింగ్కు పంపించాల్సింది. ఎందుకంటే ఎస్ఆర్హెచ్ దగ్గర ఇద్దరు ఎడమచేతివాటం స్పిన్నర్లు ఉన్నారు. ఆ సమయంలో దూకుడుగా ఆడే లెఫ్ట్ హ్యాండెడ్ బ్యాటర్ క్రీజులోకి వస్తే మ్యాచ్ మరోలా ఉండేది" అని సెహ్వాగ్ అన్నాడు.

## పాకిస్థాన్ జట్టులోకి హారీస్ రౌఫ్ రీఎంట్రీ

టీ20 ప్రపంచకప్ 2024 బరిలోకి దిగే పాకిస్థాన్ జట్టును ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన వివరాలను పీసీబీ శుక్రవారం వెల్లడించింది. అందరు ఊహించినట్లుగానే బాబర్ ఆజామ్ సారథ్యంలోనే పాకిస్థాన్ ఈ మెగా టోర్నీ ఆడనుంది. అయితే వైస్ కెప్టెన్ ఎవరా? అనే విషయంపై పీసీబీ క్లారిటీ ఇవ్వలేదు. జూన్ 1 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ మెగా టోర్నీలో పాల్గొనే దేశాలు.. తమ జట్లను ప్రకటించాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డే తమ జట్టును ఆలస్యంగా ప్రకటించింది. తమ ఆటగాళ్లు ఫిట్నెస్ సమస్యలతో బాధపడుతుండటంతో టైమ్ తీసుకుంది. పాకిస్థాన్ స్టార్ పేసర్ హ్యారీస్ రౌఫ్కు అవకాశం దక్కింది. భుజ గాయంతో సుదీర్ఘ కాలంగా జట్టుకు దూరంగా ఉన్న అతను టీ20 ప్రపంచకప్తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. చివరి సారిగా అతను ఫిబ్రవరిలో పాక్ తరఫున బరిలోకి దిగాడు. అయితే ఇంగ్లండ్తో టీ20 సిరీస్కు ఎంపికైన హసన్ అలీ, మహమ్మద్ ఇర్ఫాన్, సల్మాన్ అలీ అఘాలకు మాత్రం టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కలేదు.

బాబర్ ఆజామ్, అబ్రర్ అహ్మద్, ఆజమ్ ఖాన్, ఫకార్ జమాన్, హారీస్ రౌఫ్, ఇఫ్తికర్ అహ్మద్, ఇమాద్ వసీమ్, మహమ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహమ్మద్ అమీర్, మహమ్మద్ రిజ్వాన్, నసీమ్ షా, సయీామ్ ఆయుబ్, షాదాబ్ ఖాన్, షాహిన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్లు అవకాశం దక్కించుకున్నారు. రిటైర్మెంట్ను వెనక్కి తీసుకున్న మహమ్మద్ అమీర్కు కూడా చోటు దక్కింది. ఈ మెగా టోర్నీలో పాకిస్థాన్ తమ తొలి మ్యాచ్ను జూన్ 6న డల్లాస్ వేదికగా అమెరికాతో తలపడనుంది. జూన్ 9న న్యూయార్క్ వేదికగా జరిగే హైఓల్టేజ్ మ్యాచ్లో పాకిస్థాన్.. భారత్తో అమీతుమీ తేల్చుకోనుంది. జూన్ 11న కెనడాతో న్యూయార్క్ వేదికగా, జూన్ 16న ఐర్లాండ్తో ఫ్లోరిడా వేదికగా పాకిస్థాన్ తమ లీగ్ మ్యాచ్లు ఆడనుంది.

పాకిస్థాన్ టీ20 ప్రపంచకప్ జట్టు: బాబర్ ఆజామ్(కెప్టెన్), అబ్రర్ అహ్మద్, ఆజమ్ ఖాన్, ఫకార్ జమాన్, హారీస్ రౌఫ్, ఇఫ్తికర్ అహ్మద్, ఇమాద్ వసీమ్, మహమ్మద్ అబ్బాస్ అఫ్రిది, మహమ్మద్ అమీర్, మహమ్మద్ రిజ్వాన్, నసీమ్ షా, సయీామ్ ఆయుబ్, షాదాబ్ ఖాన్, షాహిన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్

# క్రికెట్ భావోద్వేగాలు

- భారతదేశంలో ఐపిఎల్‌ను వేడుక చేసుకునే
- 5 అగ్రగామి సంప్రదాయాలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) అనేది క్రికెట్ టోర్నమెంట్ కంటే చాలా ఎక్కువ; ఇది ప్రతి సంవత్సరం దేశం యొక్క భావోద్వేగాలను ఆకర్షించే ఒక సాంస్కృతిక వేడుక. దాని విజయోత్సవాల పండుగ ఉత్సాహానికి పరిమ్యాచ్ తోడ్పడుతుంది. భారతదేశం అంతటా క్రికెట్ సందడి చేస్తున్నందున, వివిధ సంప్రదాయాలు ఉద్భవించాయి, అభిమానులు ఈ క్రీడా వేడుక జరుపుకునేందుకు విభిన్న మార్గాలను అనుసరిస్తారు. ఐదవ సంప్రదాయంగా పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్పై దృుష్టి సారిస్తూ, భారతదేశం అంతటా ఎక్కువగా కనిపించే టాప్ 5 ఐపిఎల్ వేడుక సంప్రదాయాలు ఇక్కడ ఉన్నాయి,

**1. కమ్యూనిటీ స్క్రీనింగ్లు :** పెద్ద నగరాల నుంచి చిన్న గ్రామాల వరకు ఐపీఎల్ మ్యాచ్లు చూడటానికి చాలా మంది ప్రజలు సమావేశమవుతారు. పొరుగునే వున్న పార్క్లో ఏర్పాటు చేయబడిన తాత్కాలిక స్క్రీన్ అయినా లేదా స్థానిక క్లబ్లో ఏర్పాటు చేయబడిన ప్రొజెక్టర్ అయినా, ఈ సమావేశాలు కమ్యూనిటీలను ఒకచోట చేర్చి, క్రికెట్ ప్రేమికులలో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయి. కుటుంబాలు, స్నేహితులు మరియు ఇరుగు పొరుగు ఆకాశ వీధిలో ఆనందాలను సొంతం చేసుకున్నా లేదా హాయిగా ఉండే ఇండోర్ ప్రదేశాలలో కలిసినా , ఆట యొక్క ఉత్సాహాన్ని పంచుకుంటారు మరియు వారికి ఇష్టమైన వారికి చీర్స్ చెబుతుంటారు. ఈ సమావేశాలు ఇండియన్ ప్రీమియర్ లీగ్ యొక్క థ్రిల్ను పెంచడమే కాకుండా వయస్సు, లింగం మరియు సామాజిక స్థితి యొక్క అడ్డంకులను అధిగమించి అభిమానుల మధ్య శాశ్వత బంధాలను కూడా సృుష్టిస్తాయి.

**2. గృహ సమావేశాలు :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఒక రాత్ర క్రికెట్ ఆటను ఆస్వాదించడానికి సరైన అవకాశాన్ని అందిస్తాయి. తమ అభిమాన జట్లను ఉత్సాహపరిచేందుకు అభిమానులు సమావేశం కావడంతో, లివింగ్ రూమ్లు జట్టు బ్యానర్లు మరియు జెండాలతో అలంకరించబడిన మినీ-స్టేడియాలుగా రూపాంతరం చెందుతాయి. రుచికరమైన స్నాక్స్, ఇంట్లో తయారుచేసిన వంటకాలు మరియు ఉల్లాసమైన సంభాషణలు పండుగ వాతావరణాన్ని మరింతగా పెంచుతాయి, జీవితాంతం వెంటాడే జ్ఞాపకాలను సృుష్టిస్తాయి. చివరి బంతిని ముగించడం యొక్క థ్రిల్ అయినా లేదా అద్భుతమైన క్యాచ్ యొక్క ఆనందం అయినా, ఈ సన్నిహిత సమావేశాలు అభిమానులను వారి ఇళ్లలో సౌకర్యవంతంగా క్రికెట్ యొక్క మాయాజాలాన్ని అనుభవించడానికి అనుమతిస్తాయి, ఐక్యత మరియు సాంగత్యం యొక్క బలమైన బంధాలను ఏర్పరుస్తాయి.

**3. స్ట్రీట్ క్రికెట్ ప్రత్యర్థులు :** దేశంలోని ప్రతి మూలలో, ఐపీఎల్ సీజన్ క్రికెట్ స్ఫూర్తిని నింపుతుంది. ఔత్సాహిక క్రికెటర్లు తమ హీరోలను అనుకరిస్తూ తమ నైపుణ్యాలను ప్రదర్శించడం వల్ల వీధులు మరియు క్రీడా మైదానాలు స్నేహపూర్వక మ్యాచ్లకు యుద్ధభూమిగా మారతాయి. ఈ ఆకస్మిక ఆటలు క్రీడపై ప్రేమను పెంపొందించడమే కాకుండా క్రీడాకారులలో క్రీడాస్ఫూర్తి మరియు జట్టుకృుషిని పెంపొందిస్తాయి. తాత్కాలిక వికెట్ల నుండి టెన్నిస్ బాల్ బౌన్సర్ల వరకు, స్ట్రీట్ క్రికెట్ తమ చుట్టు పక్కల పరిసరాల్లో వృుద్ధి చెందే అసలైన అభిరుచి మరియు ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తుంది. ఇది భారతదేశం యొక్క ఇష్టమైన కాలక్షేపంగా క్రికెట్ యొక్క విశ్వవ్యాప్త ఆకర్షణను నొక్కి చెబుతుంది.

**4. సోషల్ మీడియా బజ్ :** ఐపీఎల్ ప్రారంభమైన వేళ, అభిమానులు తమ ఆలోచనలు, అంచనాలు మరియు మీమ్లను రియల్ టైం లో పంచుకోవడంతో సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు ఉత్సాహంతో సందడి చేస్తాయి. ప్రత్యర్థి మద్దతుదారుల మధ్య ఉల్లాసభరితమైన సంభాషణల నుండి మైదానంలో వైరల్ క్షణాల వరకు, సోషల్ మీడియా టోర్నమెంట్ యొక్క థ్రిల్ను పెంచుతుంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను కనెక్ట్ చేస్తుంది మరియు ప్రతి మ్యాచ్ను ప్రపంచ దృుశ్యంగా మారుస్తుంది. సోషల్ మీడియా ఛానెల్లు వర్చువల్ స్టేడియంలుగా పనిచేస్తాయి. ఇక్కడ అభిమానులు ఆట పట్ల తమకున్న ప్రేమను వేడుక జరుపుకోవడానికి ఏకమవుతారు,. ఐపీఎల్ సీజన్ను ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఔత్సాహికులకు మరవు రాని అనుభవంగా మారుస్తుంది.




**5. పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ :** ఐపీఎల్ వేడుకలలో మహోన్నత అంశంగా , పరిమ్యాచ్ యొక్క వార్షిక ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ క్రీడ యొక్క సరిహద్దులను అధిగమించి, క్రికెట్ యాక్షన్ను వినోదంతో మిళితం చేసేలా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది మరియు దాని ప్రేక్షకులకు పెద్ద విజయాన్ని సాధించే అవకాశాలను అందిస్తుంది. కొత్త వినియోగదారులకు సాదర స్వాగతం బోనస్ నుండి ఐపీఎల్ గేమ్ టిక్కెట్లు మరియు సంతకం చేసిన జ్ఞాపికలతో సహా లాభదాయకమైన బహుమతులతో వీక్లీ క్రీడా టోర్నమెంట్ల వరకు, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంది. దీనిలో పాల్గొనేవారు పీఎం గురుస్, విజయాలను అన్లాక్ చేయడం మరియు రివార్డ్లను సంపాదించడం వంటి గేమిఫికేషన్ ఫీచర్లలో పాల్గొనవచ్చు లేదా సోనీ ప్లే స్టేషన్ 5 లేదా ఐపీఎల్ ప్రీమియం టూర్ వంటి బహుమతులను గెలుచుకునే అవకాశం కోసం గేమింగ్ టోర్నమెంట్లలో పాల్గొనవచ్చు. మెరుగైన లాయల్టీ ప్రోగ్రామ్లు మరియు వ్యక్తిగతీకరించిన ఆఫర్లతో, పరిమ్యాచ్ అభిమానులకు మరవురాని ఐపీఎల్ అనుభవాన్ని అందిస్తుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కేవలం క్రికెట్ టోర్నమెంట్ కంటే ఎక్కువ; ఇది భారతదేశం అంతటా మిలియన్ల మంది అభిమానులను ఏకం చేసే క్రికెట్ స్ఫూర్తికి సంబంధించిన వేడుక. ప్రాథమిక స్థాయి సమావేశాల నుండి పరిమ్యాచ్ యొక్క విజయోత్సవాల పండుగ వంటి గొప్ప ఈవెంట్ల వరకు, ఐపీఎల్ భారతదేశం యొక్క ఇష్టమైన కాలక్షేపంగా క్రికెట్ని నిర్వచించే శాశ్వతమైన అభిరుచి మరియు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంది. ఐపీఎల్ 17వ ఎడిషన్ను చూస్తున్న వేళ, అది తెచ్చే ఉత్సాహాన్ని మరియు ఐక్యతను ఆలింగనం చేసుకుంటూ, దాని గొప్ప వేడుకలో భాగమవుతాం.

# "సత్యభామ" ట్రైలర్ రిలీజ్



'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. జూన్ 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. నటసింహం బాలకృష్ణ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ – ఎలక్షన్ క్యాంపెయిన్ వల్ల 45 రోజులుగా కెమెరాను చూడలేదు. ఇన్ని రోజులు మిస్ అయిన ఆ సందడి అంతా ఈరోజు సత్యభామ ఈవెంట్ లో చూస్తున్నాను. సత్యభామ ట్రైలర్ లాంఛ్ కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. చిత్ర దర్శకుడు సుమన్ చిక్కాల, నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు, సమర్పకులు శశికిరణ్ తిక్క..అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. వీళ్లకు ప్రొడక్షన్ తో పాటు డిస్ట్రిబ్యూషన్ లోనూ అనుభవం ఉంది. వీళ్లంతా కలిసి అవురమ్ ఆర్ట్స్ అనే సంస్థను స్థాపించడం. సినిమాలు నిర్మించడం సంతోషంగా ఉంది. ఉగాది పచ్చడిలా సినిమా ఇండస్ట్రీలోని అన్ని అనుభవాలు వీరికి తెలుసు. ఆ అనుభవంతోనే సత్యభామ అనే సూపర్ హిట్ సినిమా చేశారని నమ్ముతున్నాను. సత్యభామ అనే పేరులోనే ఒక వైబ్రేషన్ ఉంది. పారిజాతపహరణం సమయంలో శ్రీకృష్ణుడి వెంట ఉన్నది సత్యభామ. ఆమె వెంట ఉంటే విజయం ఖాయం. సత్యభామ అనే పేరు వుమెన్ ఎంపవర్ మెంట్ కు ప్రతీకగా చెప్పుకోవాలి. శ్రీకృష్ణుడికి ఎందరు భార్యలు ఉన్నా సత్య తన చెప్పుచేతల్లో ఆయనను పెట్టుకుంది. మహిళలు. పురుషుల కంటే అన్ని రంగాల్లో ముందడటం సంతోషకరం. భగవంత్ కేసరిలో నేను బనో బేటీకో షేర్ అని అంటే కాజల్ సత్యభామ సినిమాతో బనో కాచీకో షేర్ అంటూ ఫైట్స్ చేసింది. ఆర్టిస్టులు వైవిధ్యమైన చిత్రాలు చేయాలి. కాజల్ సత్యభామతో ఆ ప్రయత్నం చేసింది. విష్ణు కెమెరా పనితనం బాగుంది. నేనూ మొదట్లో కెమెరామెన్ అవుదామని అనుకున్నా. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ చాలా బాగుంది. తెలుగు చిత్ర పరిశ్రమ దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రీగా ఉందంటే అందుకు కారణం మనకున్న మంచి ప్రేక్షకులు. ఈ రోజు నారద జయంతి. నాన్నగారు అన్ని రకాల క్యారెక్టర్స్ చేశారు. ఒక్క నారదుడు తప్ప. నేను శ్రీనివాస కల్యాణం సినిమాలో నారదుడిగా నటించా. నాన్న గారు చేయని క్యారెక్టర్ ఒకటి నేను చేయడం సంతృప్తినిస్తుంటుంది. సత్యభామ ట్రైలర్ చాలా బాగుంది. కాజల్ ఒక ఫైర్ బ్రాండ్. భగవంత్ కేసరిలో మేము కలిసి పనిచేయడం ఒక మంచి ఎక్స్‌పిరియన్స్. భగవంత్ కేసరిలో కాజల్, ఈ సినిమాలో కాజల్ ఒక్కరేనా అనిపించేలా ఉంది. సత్యభామ సినిమాకు మంచి టీమ్ పనిచేశారు.

## "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ట్రైలర్



కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకి తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటి అంజలి కీలక పాత్రలో కనువిందు చేయనున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు నిర్మాతలు. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25 తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని దేవి 70 ఎంఎం థియేటర్‌లో జరిగింది. అభిమానుల కేరింతల నడుమ చిత్ర బృందం ట్రైలర్ ను విడుదల చేసింది. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ఘన విజయం సాధించడమే కాకుండా, తన కెరీర్ లో ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని.. సినిమా పట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్ సేన్. ఆయన మాటలను నిజం చేసేలా ట్రైలర్ అద్భుతంగా రూపొందించబడింది.

## నా ఐడియాను సాయి రాజేష్ 'బేబి'గా తీశాడు

### –దర్శకుడు శిరిన్ శ్రీరామ్



శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్‌పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ప్రేమించొద్దు'. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందింది. పాన్ ఇండియా చిత్రంగా5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్‌ని జూన్ 7న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శిరిన్ శ్రీరామ్ తనకు సాయి రాజేష్ చేసిన అన్యాయం, తన కథను కాపీ కొట్టి బేబీగా తీయడం మీద మరోసారి స్పందించాడు. సాయి రాజేష్ చేసిన మోసం, దానికి సంబంధించిన సాక్ష్యాలను బేబీ లీక్స్ అంటూ పుస్తకరూపంలో తీసుకొచ్చారు. ఈ బేబీ లీక్స్ బుక్‌ను మీడియా ముందుంచారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో..శిరిన్ శ్రీరామ్ మాట్లాడుతూ.. 'రవి కిరణ్ అనే వ్యక్తిని 2015లో కలిశాను. తరువాత రవి కిరణ్ ఫేస్ బుక్‌లో పెట్టిన పోస్ట్ చూసి ఓ పాయింట్ అనుకున్నాను. ఓ అమ్మాయిని ఇద్దరబ్బాయిలు కలిసి చంపారనే పోస్ట్ చూసి కథ అనుకున్నాం. దాన్ని ఓ బస్తీ అమ్మాయి పాత్రతో లింక్ చేసి కథ రాసుకున్నా. ఆ టైంలో నిర్మాత సాయి రాజేష్ గారితో ఏడాది ప్రయాణం చేశాను. నాకు దర్శకుడిగా అవకాశం ఇస్తూ ఆయనే సినిమాను నిర్మిస్తానని అన్నారు. అయితే ఆలస్యం అవుతూ వచ్చింది. కారణాలేమైనా ఉండొచ్చేమో అనిపించి, ఆయన సినిమా నిర్మించడం లేదని నేను బయటకు వచ్చేశాను. అప్పుడు మాకేం గొడవ జరగలేదు. తర్వాత నాకు దర్శకత్వం అవకాశం ఇస్తానన్నవాడు.. నా కథను కాపీ కొట్టి అదే బస్తీ అమ్మాయి.. ఇద్దరబ్బాయిల్ని ప్రేమించే కథతో బేబీ అనే ఓ బూతు సినిమా తీశాడు. 2023 జూలైలో సినిమా రిలీజ్ అయినప్పుడు రచ్చ చేయలేదు. నాకు రియలైజ్ అవ్వడానికి చాలా టైం పట్టింది. సాక్ష్యాలు అన్నీ సంపాదించి లాయర్ నిఖిలేష్ గారిని కలిశాను. కాపీరైట్ లీగల్ నోటీస్ పంపాం. కానీ నాకే ఆయన ఆ కథను చెప్పాడని ఆ నోటీసులో రిప్లై ఇచ్చాడు.

## వరుణ్ సందేశ్ 'నింద' 'సంకెళ్లు' పాట



టాలెంటెడ్ హీరో వరుణ్ సందేశ్ ప్రస్తుతం 'నింద' సినిమాతో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాధం దర్శకత్వంలో ఈ చిత్రం రాబోతోంది. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్ధ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసాయి. ఇక ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. గానామాస్ స్పెషల్ స్కూల్‌కి చెందిన పిల్లలు ఈ పాటను విడుదల చేశారు. కిట్టు విస్సాప్రగడ రాసిన సాహిత్యం, సంతు ఓంకార్ ఇచ్చిన బాణీ.. శ్రీరామచంద్ర పాడిన తీరు అద్భుతంగా ఉంది. పాటను వింటే ఉత్తేజభరితంగా, ఆలోచనరేకెత్తించేలా ఉంది. శ్రేయారాణి, ఆనీ, క్యూ మధు కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, భద్రమ్, సూర్యకుమార్, చత్రపతి శేఖర్, మైమ్ మధు, సిద్ధార్థ్ గొల్లపూడి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో శ్రీరామసిద్ధార్థ కృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. రమీజ్ నవీత్ సినిమాటోగ్రాఫర్‌గా, అనిల్ కుమార్ ఎడిటర్‌గా పని చేశారు. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

## "భజే వాయు వేగం"తో నా కెరీర్ లో ముందడుగు పడుతుంది



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ రోజు "భజే వాయు వేగం" ట్రైలర్ ను హైదరాబాద్ ఐమాక్స్ లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో కార్తికేయ మాట్లాడుతూ – నేను ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో కథ విన్నప్పటి నుంచి ఎప్పుడు రిలీజ్ అవుతుందా మూవీ అని ఎక్కువగా ఎదురుచూసింది భజే వాయు వేగం సినిమాకే. నేను ఎలాంటి కథ చేద్దామని అనుకున్నానో, నా సినిమాలో ఎలాంటి ఎమోషన్, ఎలాంటి డ్రామా ఉండాలని అనుకున్నానో, ఎలాంటి క్యారెక్టర్ పోషించాలని అనుకున్నానో..అవన్నీ వందశాతం కుదిరిన సినిమా ఇది. నాకు పర్ఫెక్ట్ మూవీని డైరెక్టర్ ప్రశాంత్, మిగతా టీమ్ డిజైన్ చేశారు. నా కెరీర్ మొదలై ఆరేళ్లవుతోంది. ఎనిమిది తొమ్మిది సినిమాల్లో నటించాను. వాటిలో కొన్ని హిట్ అయ్యాయి, మరికొన్ని ఫ్లాప్ అయ్యాయి. లాస్ట్ మూవీ బెదురులంక బాగా పే చేసింది. ఒక పర్ఫెక్ట్ మూవీతో నా అడుగు ముందుకు పడలేదని అనిపిస్తుంటుంది. ఆ వెలితిని భజే వాయు వేగం తీరుస్తుంది. కమర్షియల్ సినిమాలో ఇవి ఉండాలని కావాలని పెట్టిన సినిమా కాదిది. కథకు ఏం కావాలో అదే చేసుకుంటూ వెళ్లాం. కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఈ కథలో సహజంగా కుదిరాయి. సినిమా చూస్తున్న వాళ్లు కథలో లీనమవుతారు. ఆ ఎమోషనల్ డ్రైవ్ నుంచే ప్రతి ఒక్క అంశాన్ని అనుభూతి చెందుతారు. కథలోని లవ్, ఎమోషన్, యాక్షన్, డ్రామా వంటివన్నీ డైరెక్ట్ గా మీ మనసును తాకుతాయి.

## 'రాయన్' మెలోడీ పీచు మిఠాయ్



నేషనల్ అవార్డ్ విన్నర్ సూపర్ స్టార్ ధనుష్ ల్యాండ్‌మార్క్ 50వ చిత్రం' రాయన్'లో సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ మెయిన్ లీడ్‌లో ఒకరుగా కనిపించనున్నారు. ఫస్ట్ సింగిల్‌తో మాస్ ట్రీట్ అందిం చిన తర్వాత ఈ యాక్షన్ థ్రిల్లర్ మేకర్స్ సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ నటించిన ఫుట్-ట్యాపింగ్ మెలోడీని విడుదల చేశారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ %ూా=% రెహమాన్ కాంట్రాస్ట్ ట్యూన్ చేశారు. ఇది గ్రూవీ బీట్‌లతో కూడిన రొమాంటిక్ మెలోడీ. ఇది స్లో పాయిజన్ లాగా ఇంజెక్ట్ అవుతుంది. సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ స్టీమీ రొమాన్స్ తో కూడిన ఈ పాటని విజయ్ ప్రకాష్ హరిప్రియ పాడిన తీరు మరింత స్పైసీని జోడించింది. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం ఒకరికొకరు ప్రధాన జంట యొక్క రొమాన్స్ ని ఆకర్షణీయంగా వర్ణించింది. సందీప్ కిషన్ కి ఇది మరో చార్ట్ బస్టర్ సాంగ్. రాయన్ కోసం ధనుష్ రెండోసారి మెగాఫోన్ పట్టారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాళిదాస్ జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర ముఖ్య తారాగణం.

## జూన్ 14న 'మ్యూజిక్ షాప్ మూర్తి'



అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రలు పోషించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. మంచి కాన్సెప్ట్, కంటెంట్‌తో రాబోతోన్న ఈ చిత్రాన్ని ఫ్లై హై సినిమాస్‌పై హర్ష గారపాటి మరియు రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ మూవీకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన టీజర్, పాటలు ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కించిన 'మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమాను జూన్ 14న విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించారు. ఇంకో మూడు వారాల్లో ఈ చిత్రం ప్రేక్షకులకు అద్భుతమైన ఎమోషనల్ ట్రీట్‌ను ఇచ్చేందుకు రాబోతోంది. మ్యూజిక్ షాప్ మూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, బేబీ, డిజె టిల్లు వంటి బ్లాక్ బస్టర్లను విజయవంతంగా పంపిణీ చేసిన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ అవుతుండటంతో మరింతగా అంచనాలు పెంచేసినట్టు అయింది. ఈ చిత్రంలో అజయ్ ఘోష్ డీజే కావాలనుకునే మ్యూజిక్ షాప్ యజమానిగా కనిపించనున్నారు. చాందిని చౌదరి తన లక్ష్యాన్ని సాధించడానికి అతనికి సహాయం చేసే ఇన్‌స్పైరింగ్ రోల్‌లో కనిపించనున్నారు. ఆమని, అమిత్ శర్మ, భాను చందర్, దయానంద్ రెడ్డి కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## ఉషా పరిణయం టీజర్



తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె.విజయ్‌భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం బ్యూటిఫుల్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్ భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై కె.విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందు తున్న ఈ చిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చతెలుగమ్మాయి ఈ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది. శనివారం ఈ చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఉషా పరిణయం ప్రేమకు నా నిర్వచనం,ఇదొక మంచి లవ్‌స్టోరి, సినిమా లవర్స్‌కు ఫుల్‌మీల్స్ లా వుంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో వున్నాయి. ఈ సినిమా నిర్మాణంలో నా టెక్నిషియన్స్, ఆర్టిస్టులతో పాటు నా కుటుంబ సభ్యులు కూడా ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమా సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు. ఈ సినిమా కెరీర్‌లో నిలిచిపోతుంది. మల్టీ టాలెంటెడ్ పర్సన్ అతను. నేపథ్యం సంగీతం కూడా ఎంతో బాగుంటుంది. నా కూతురు శ్యామల ఈచిత్రానికి హీరో, హీరోయిన్‌కు కాస్ట్యూమ్ డిజైనర్‌గా కాకుండా నాకు ఈ ప్రొడక్షన్ విషయలో ఎంతో హెల్ప్ చేసింది. కో డైరెక్టర్ కాళేశ్వర్ సహకారం కూడా మరువలేనిది. ఈ చిత్రం హీరోయిన్ తన్వీ కూడా నా ఫ్యామిలీ మెంబర్. చాలా మంచి బిహేవియర్ హార్డ్ వర్కింగ్ పర్సన్. కమల్ నేను అనుకున్న పాత్రకు నటుడిగా హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేశాడు.

## 'శ్రద్ధ'గా చూపిస్తోంది

శ్రద్ధదాస్ తెలుగులో చాల బిజీ నటి అయిపోయింది. ఇటు బుల్లితెర మీద కనిపిస్తూ, అటు వెండితెర మీద కూడా బిజీగా వుంది. అందుకే హైదరాబాద్, ముంబై వారానికొకసారి తిరుగుతూ కనిపిస్తూ వుంది. అదీ కాకుండా మధ్య మధ్యలో టైమ్ దొరికినప్పుడు ప్రోగ్రామ్స్ కూడా ఇవ్వడానికి శ్రీలంక కూడా వెళ్ళింది. ఇలా శ్రద్ధ బిజీ అయిపోయింది. 'పారిజాత పర్వం' లో శ్రద్ధదాస్ ముఖ్య పాత్ర అంటే టైటిల్ రోల్ పోషిస్తోంది. పారిజాతంగా కనపడుతున్న శ్రద్ధ కాకుండా ఇందులో సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇంకా మరికొందరు నటులు వున్నారని అర్థం అవుతోంది. సంతోష్ కంభంపాటి దీనికి దర్శకుడు. ఇదే కాకుండా 'లేచింది మహిళా లోకం' అనే సినిమా కూడా చేస్తోంది. ఇది కూడా కామెడీ సినిమానే. ఇందులో మంచు లక్ష్మి అనన్య నాగెళ్ల కూడా శ్రద్ధ తో పాటు నటిస్తున్నారు. ఈ రెండు కాకుండా 'అర్థం' అనే సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సిని మాలో శ్రద్ధ దాస్ లీడ్ యాక్ట్రెస్ గా చేస్తోంది. ఇది హారర్ మూవీ ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న అని చెప్తోంది. దీనికి మణికాంత్ దర్శకుడు కాగా, మాస్టర్ మహేంద్ర ఇందులో లీడ్ యాక్టర్. ఓపక్క సినిమాల్లో నటిస్తూనే మరో పక్క సోషల్ మీడియాలో హాట్ ఫొటోస్‌ని షేర్ చేస్తూ కుర్రాళ్లన్ని హీట్ ఎక్కిస్తుంది.

## 31న హిట్ లిస్ట్ రిలీజ్

తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్ ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్ లిస్ట్. సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్. కె. సెల్యులాయిడ్స్ పై డైరెక్టర్ కె. ఎస్. రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమాకి సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతుల మీదగా లాంచ్ చేశారు. యాక్షన్, సస్పెన్స్, క్రైమ్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలై ఆడియన్స్ ని ఆకట్టుకుంటోంది. కాగా నేడు ఈ సినిమా సంబంధించిన ట్రైలర్ లాంచ్ మరియు ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా శ్రీ మురళీమోహన్ గారు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు విచ్చేశారు. వీరితోపాటు నిర్మాత, దర్శకుడు కె. ఎస్. రవికుమార్ గారు, హీరో విజయ్ కనిష్క, దర్శకులు సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్, తెలుగు రిలీజ్ నిర్మాతలు శ్రీనివాస్ గౌడ్ గారు మరియు బెక్కం రవీంద్ర గారు పాల్గొన్నారు.



## 'మనమే' సోల్‌ఫుల్ టైటిల్ ట్రాక్



తన చార్ట్‌బస్టర్ ఫామ్‌ను కొనసాగిస్తూ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ మరో సూపర్ హిట్ ఆల్బమ్‌ను అందించాడు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో డైనమిక్ హీరో శర్వానంద్ నటిస్తున్న 'మనమే' చిత్రం బ్యూటిఫుల్ ట్రాక్‌లతో అలరిస్తోంది. మొదటి పాట ఇప్పటికే పెద్ద హిట్ అయింది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ రెండవ సింగిల్-మనమేని విడుదల చేశారు. హేషామ్ అబ్దువల్ వహాబ్ స్కోర్ చేసిన టైటిల్ ట్రాక్ ఫుల్ లైఫ్, వైబ్రెంట్‌గా ఉంది. పాటలోని ఎమోషన్, కంపోజిషన్, లిరిక్స్, విజువల్స్ అద్భుతమైన అనుభూతి ఇస్తోంది. లీడ్ పెయిర్- శర్వానంద్, కృతి శెట్టి ఇంతకుముందు గొడవ పడే వారు ఇప్పుడు మంచి అనుబంధంకు వచ్చారు. ఇది కొత్త ప్రారంభం. ప్రతి క్షణం వారికి కొత్త అనుభవం. శర్వానంద్, కృతి శెట్టి చక్కని కెమిస్ట్రీని పంచుకున్నారు. ప్రేమ ప్రయాణంతో పాటు, ఈ పాట విక్రమ్ ఆదిత్య పోషించిన పిల్లవాడితో వారి బంధాన్ని కూడా చూపిస్తుంది. ఈ పాటకు ఆకట్టుకునే సాహిత్యం కృష్ణకాంత్ రాశారు, కార్తీక్, గీతా మాధురి గానం ఈ పాటకు అదనపు ఆకర్షణను జోడించింది. విజయ్ పోలాకి కొరియోగ్రఫీ చేశారు. శర్వానంద్ వేసిన మాప్ స్టెప్ అదిరిపోయింది. మనసుని హత్తుకునే ఈ టైటిల్ ట్రాక్ అన్ని మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ పొజిషన్ లో నిలిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044